నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మన గజ్వేల్ - మన కేసీఆర్

నియోజకవర్గం ప్రత్యేక అనుబంధం



12 పేజీలు | మంగళవారం 29 ఆగస్టు 2023 | www.navatelangana.com

గజ్వేల్ చరిత్రను తిరగ రాసిన


గులాబీ బాస్



- 9 ఏండ్లలో 60 ఏండ్ల అభివృద్ధి
- అభివృద్ధిలో దేశానికే దిక్సూచిగా గజ్వేల్..
- రాష్ట్రానికి మొదటి సీఎం నియోజకవర్గంగా గజ్వేల్‌కు ఖ్యాతి
- వరుసగా రెండుసార్లు గెలిచి.. మూడోసారి గజ్వేల్ నుంచే బరిలోకి కేసీఆర్

మూడోసారి గజ్వేల్ నుంచే బరిలోకి..

రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తెలంగాణ అసెంబ్లీకి జరిగిన మొట్ట మొదటి ఎన్నికల్లో గజ్వేల్ నుంచి కేసీఆర్ పోటీ చేసి విజయ ఢంకా మోగించారు. సీఎంగా బాధ్యతలు చేపట్టి గజ్వేల్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారు. గత 60 ఏండ్లుగా ఏనాడూ లేని విధంగా పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రచించారు. తెలంగాణలోనే మొదటగా ఇంటీగ్రేటెడ్ మార్కెట్, మహోతి ఆడిటోరియం, రింగురోడ్డు, రేడియల్ రోడ్డు, రైల్వే లైన్, ఎడ్యుకేషన్ హబ్ లాంటి ఎన్నో నూతన కార్యక్రమాలకు గజ్వేల్ నుంచే స్వీకారం చుట్టారు. ఈ క్రమంలోనే 2018లో రెండోసారి కూడా గజ్వేల్ నుంచే బరిలోకి దిగి.. విజయకేతనం ఎగుర వేశారు. ఇప్పుడు ముచ్చటగా మూడో సారి కూడా గజ్వేల్ నుంచే పోటీకి దిగి.. మరోమారు హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు.



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ నుంచి కేసీఆర్ పోటీ చేసి విజయ కేతనం ఎగురవేశారు. రాష్ట్రానికి మొదటి సీఎంను అందించిన నియోజకవర్గంగా గజ్వేల్ పేరును చరిత్రలో నిలిపారు. నాటి నుంచి నేటి వరకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను చేపట్టి.. గజ్వేల్‌ను దేశానికే ఆదర్శంగా నిలిపారు. రోడ్లు, భవనాలు, రింగురోడ్లు, పార్కులు ఏర్పాటు చేసి గజ్వేల్ రూపు రేఖలు మార్చారు. ఇక్కడ చేపట్టిన సంక్షేమ కార్యక్ర మాలను చూడడానికి నిత్యం ఇతర రాష్ట్రాల నుంచి ఐఏఎస్, ఐపీఎస్ స్థాయి అధికారులు వస్తున్నారంటే అతిశయోక్తి కాదు. ఇంతటి అభివృద్ధి జరిగింది కాబట్టే.. 2018లో రెండోసారి అత్యధిక మెజార్టీతో కేసీఆర్‌కే ఇక్కడి ప్రజలు పట్టం గట్టారు. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి కూడా గజ్వేల్ నుంచే పోటీకి దిగి.. హ్యాట్రిక్ విజయం సాధించాలని చూస్తున్నారు. ఈ నేపథ్యంలో గజ్వేల్ అభివృద్ధిపై నవతెలంగాణ ప్రత్యేక కథనం.

> 'నెలలో ఒకసారి అదీ సెలవురోజున గజ్వేల్ వెళ్లివచ్చినప్పుడల్లా ప్రతీసారి ఏదో కొంగొత్త అనుభూతి. నేను చిన్నప్పుడు చూసిన గజ్వేలేనా అని అనిపిస్తుంటుంది. విశాలమైన రోడ్లు, అత్యాధునిక ప్రభుత్వాసుపత్రి, వెజిటేబుల్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ గవర్నమెంట్ ఆఫీసులు, ఇలా ఒకటా రెండా ఎంతచెప్పినా తక్కువే. ఒకరోజు అప్పటి డిగ్రీకాలేజ్ ఇప్పటి ప్రభుత్వాసుపత్రి ముందు ఉద్యమ సమయంలో చేసిన దీక్షలు గుర్తుచేసుకుంటే.. ఆ దీక్షా ఫలితం ఎంత ఉందో కండ్ల ముందే కనిపిస్తున్నది.'
>
> -సీఎం కేసీఆర్

ఉమ్మడి రాష్ట్రంలో అంతంత మాత్రంగా ఉన్న గజ్వేల్ ప్రాంత పరిస్థితులు.. స్వరాష్ట్రంగా ఏర్పడ్డాక పూర్తిగా మారాయి. ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రి కావడంతో అభివృద్ధిలో రాష్ట్రం దూసుకుపోతున్నది. గజ్వేల్ నియోజకవర్గం నుంచి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఇక్కడి ప్రజలు సంతోషంలో ఉన్నారు. '60 ఏండ్ల తెలంగాణ కలను నిజం చేసిన మహా నాయకుడు.. మా ప్రాంత ఎమ్మెల్యే' అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ స్వరాష్ట్రంలో జరిగిన తొలి ఎన్నికల్లో అపూర్వ విజయంతో కేసీఆర్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన క్షణం యావత్ రాష్ట్రంతో పాటు గజ్వేల్ మురిసిపోయింది. ముఖ్యమంత్రే ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో.. గజ్వేల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టి అనేక కార్యక్రమాలు చేపట్టారు. తొలి దశలోనే గజ్వేల్‌లో ఊహించని అభివృద్ధి చేపట్టారు. గజ్వేల్ అభివృద్ధి నమూనానే రాష్ట్ర అభివృద్ధికి గీటురాయిగా మారింది.

ఉద్యమ పంథా అయినా, అభివద్ధి ప్రణాళిక అయినా ముఖ్యమంత్రి కేసీఆర్ అనంతమైన ఆలోచనల నుంచి పుట్టినవే. దార్శనికుడి ఆలోచనలే అనంతం. ఆయన ఆచరణ మహాద్భుతం. తన ఆలోచనలకు అనుగుణంగా ప్రతిదీ జరుగుతుండటం ఆయన సంకల్పానికి నిదర్శనం. కలలు అందరూ కంటారు కానీ వాటిని నెరవేర్చే సత్తా కొందరికే ఉంటుంది. ఆ కోవకు చెందినవారే సీఎం కేసీఆర్. ఉద్యమ సమయంలో రాష్ట్రం ఏర్పాటు కాబోతున్నదని, రాష్ట్రం ఏర్పడ్డాక అభివృద్ధి ఎలా ఉండాలనేది అప్పటికే కేసీఆర్ నిర్ణయించారు. దాని ఫలితమే నేటి అభివద్ధి కార్యక్రమాలు.

రాష్ట్ర ఏర్పాటుకు ముందే గజ్వేల్‌తో అనుబంధం..


తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎన్నో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి రాష్ట్రంలో రవా ణాశాఖ మంత్రిగా అభివద్ధి కార్యక్ర మాల్లో భాగంగా గజ్వేల్‌కు తరచూ వస్తుండేవారు. అప్పటి నుంచే కేసీఆర్‌కు గజ్వేల్‌పైనా ప్రత్యేక దృష్టి ఉండేది. గజ్వేల్ అప్పటికే కొంత వాణిజ్యపరంగా అభివద్ధి సాధించింది. దాన్ని మరింత మెరుగుపరచాలని అనుకున్నదే తడవుగా గజ్వేల్-హైదరాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రారంభిం చారు. అంటే కేసీఆర్‌కు నాటినుంచే గజ్వేల్ మీద ప్రత్యేక ప్రేమ ఉండేదని తెలు స్తున్నది. ఆ ప్రేమే తెలంగాణ ఆవిర్భావం తర్వాత గజ్వేల్ నుంచి ప్రాతినిధ్యం వహించేలా చేసింది. అదే మా గజ్వేల్ ప్రజల తలరాతను మార్చింది. మిగతా 2లో

అన్నా అంటే నేనున్నాను..

'అన్నా అంటే.. నేనున్నా' అంటూ ఎంతోమందికి చేయూ తను అందిస్తూ.. గజ్వేల్ ప్రజలకు **వంటేరు ప్రతాప్‌రెడ్డి** ఆపద్బాంధువుడిగా మారారు. నిత్యం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తూ.. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుతో కలిసి గజ్వేల్ సమగ్రాభివృద్ధికి పాటుపడు తున్నారు. తెలంగాణ ఫారెస్ట్ చైర్మెన్‌గా బాధ్య తలు చేపట్టి.. హరిత తెలంగాణ కోసం కృషి చేసున్నారు. కాగా గజ్వేల్ అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తున్న 'వంటేరు' పై నవతెలంగాణ ప్రత్యేక కథనం.







నవతెలంగాణ-గజ్వేల్

ప్రతాప్‌రెడ్డి అందరినీ చిరునవ్వుతోనే పలకరిస్తుంటారు. అభాగ్యులకు తానున్నానంటూ భరోసా ఇస్తారు. 1995 నుంచి ఆయన రాజకీయంలో అంచలంచెలుగా ఎదిగారు. గజ్వేల్ మండలం బూర్గుపల్లి గ్రామానికి చెందిన ఆయన ఏ పార్టీలో ఉన్నా.. ఏ కార్యక్రమం ఉన్నా చురుకుగా వ్యవహారిస్తారని పేరుంది. పార్టీలో ముఖ్య నేతల నుంచి కింది స్థాయి కార్యకర్తల వరకు అందరితో కలుపుగోలుగా ముందుకు సాగుతుంటారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మంత్రి హరీశ్‌రావు సూచనల మేరకు 2018 నుంచి ముందుకు సాగుతు న్నారు. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి హరీశ్‌రావు జన్మదిన వేడుకలకు ప్రత్యేక కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేశారు. దివ్యాంగులకు ప్రత్యేక వాహనాలు అందజేశారు. ఫారెస్ట్ చైర్మెన్‌గా భాధ్యతలు చేపట్టి ఉమ్మడి మెదక్ జిల్లాలో లక్షలాది మొక్కలు నాటారు. అధికారులతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకున్నారు. రెండు పర్యాయలుగా ఫారెస్ట్ చైర్మెన్‌గా కొనసాగుతున్నారు. పార్టీ అధిష్టానం వద్ద మంచి పలుకుబడి సంపాదించారు. మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్, ఎంపీ సంతోష్‌లకు అత్యంత సన్నిహితులుగా మారారు.

అపన్న హస్తం.. ఆయన నైజం

ఆపదలో ఉన్న వారికి తెలంగాణ ఫారెస్ట్ చైర్మెన్ వంటేరు ప్రతాప రెడ్డి ముందుంటారు. పేదలకు, పార్టీ కార్యకర్తకు ఎలాంటి కష్టమొచ్చిన ధైర్యంగా ఉండి వారికి చేదోడు వాదో డుగా ఉంటారు. పార్టీ కార్యకర్తలకు చెందిన వారిలో ఎవరైనా మరణి స్తే తక్షణమే అంత్యక్రియలకు ఆర్థిక సాయం అంది స్తుంటారు. పేదవారు తమ పిల్లలకు చదువులకు ఇబ్బంద ులు పడుతున్న వారిని చేరదీసి వారికి ల్యాప్టాప్లు, కంప్యూ టర్లు, ఫీజులు సైతం ఆయన అందిస్తారు. ఈ విషయం పార్టీ కార్య కర్తల ద్వారా సమాచారం తెలుసుకున్న ఆయన స్పంది ంచి రూ.లక్షకుపైగా విలువ చేసే సాయం అందిస్తారు.

రహదారుల అభివద్ధికి ప్రాధాన్యం..

గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. ఏళ్ల నాటి రహదారులు బలోపేతానికి చర్యలు తీసుకున్నారు.

పేదలకు వైద్య సేవలే లక్ష్యంగా..

కరోనా సమయంలో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ.. వారికి ధైర్యాన్ని కల్పించారు. ఇంట్లో నుంచి బయటకు రావాలంటే భయపడుతున్న ఆ రోజుల్లో.. 'నేనున్నా' అంటూ ఆయన అన్నివర్గాలకు ఆపన్న హస్తం అందించారు. లాక్‌డౌన్ సమయంలో గజ్వేల్, దుబ్బాక నియో జకవర్గంలోని, హైదరాబాద్ ఇతరత్రా ప్రాంతాలకు చెందిన ఎందరో కార్మికులు, పలువురు జిల్లా మీదుగా సొంత ప్రాంతాలకు వెళుతుండగా.. వారికి సైతం అండగా నిలిచారు. నిత్యవసర సరకులు, శానిటైజర్లు, మాస్కులు, నీటి శుద్ధి యంత్రాలు, తదితర సామాగ్రిలు ఉచితంగా పంపిణీ చేశారు. అత్యవసరంలో వినియోగించే సిలిండర్లు (ప్రాణవాయువు) కూడా అందజేశా రు . రాత్రింబవళ్లు తేడాలేకుండా కరోనా బాధితులకు సాయం అందించారు.

ఉపాధి కోసం అడుగులు..

పరిశ్రమల యాజమాన్యాలతో ఉన్న పరిచయా లతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిం చేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు ఇబ్బందులు తలెత్తితే వెంటనే స్పందిస్తూ సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుంచి వచ్చిన వారు సైతం గజ్వేల్, ప్రజ్ఞాపూర్, ములుగు తూప్రాన్ మనోహ రాబాద్, కొండపాక, మర్కుక్, జగదేవపూర్ శివారులోని పరిశ్రమల్లో ఉపాధి పొందుతున్నారు.

కులమతాలకు అతీతంగా సాయం..

సేవల విషయంలో హిందూ.. ముస్లిం.. క్రైస్తవులు ఎవరైనా తనకు సమానమే అంటారు ప్రతాప్‌రెడ్డి. అన్ని మతాలకు సంబంధించిన ఆధ్మాత్మిక కార్యక్ర మాలకు ఆయన ఆర్థికంగా చేయూతనిస్తున్నారు. నియోజకవర్గంలో హిందూ దేవాలయాలు, ముస్లిం, క్రైస్తవ ప్రార్ధన మందిరాలకు స్థలాలు ఇప్పించేందుకు సొంత నిధుల్ని వెచ్చించారు. నియోజకవర్గంలో ఏ గ్రామంలో ఉత్సవాలు, జాతరలు జరిగినా తనవంతుగా విరాళం అందజే స్తున్నారు. వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించే లా యువతకు విరాళాలు ప్రోత్స హిస్తున్నారు. విరాళం ఇవ్వడం తోనే తనపని అయిందను కోకుండా నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న ఆధ్మాత్మిక కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొం టున్నారు. ప్రజలతో మమేకమయ్యేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు.



పార్కు కనువిందు.. ప్రజలకు పసందు

నవతెలంగాణ-గజ్వేల్

'అడుగు పెట్టగానే పచ్చదనంతో కనువిందు చేసేలా ఆహ్లాదకర వాతావరణం. చిన్నారులు, పెద్దలు మంత్రముగ్ధులను చేసేలా నయా లుక్కుతో గజ్వేల్ రాజీవ్ పార్క్ రూపుదిద్దుకుంటున్నది. అతి త్వరలోనే ఈ పార్కు పట్టణ వాసులకు అందుబాటులోకి రానున్నది. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషితో రూ.1.25 కోట్లు కేటాయించి పార్కుకు కొత్త కలను తీసుకువస్తున్నారు. ఈ పార్కును అందుబాటులోకి తీసుకొస్తే చిన్నారులు ఆడుకునేందుకు వీలుగా ఉంటుంది. పెద్దలకు సేద తీర్చుకునేలా అన్ని ఏర్పాట్లు ఉన్నాయి. చిన్నారుల కోసం ఆట వస్తువులు, పచ్చని గ్రాస్‌తో మైదానం, వేడుకలు నిర్వహించుకునేందుకు స్టేజి ఆకట్టుకునేలా ఉంది. స్టేజిపై బొమ్మలు అద్భుతంగా తీర్చిదిద్దారు. తుది మెరుగులు దిద్దుకుంటున్న పార్కును త్వరలోనే పట్టణ వాసులకు అందుబాటులో తీసుకొచ్చేందుకు అధికారులు పనుల్లో వేగం పెంచారు.



పార్కు పునరుద్ధరణ..

కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో మంత్రిగా పనిచేసిన డాక్టర్ గీతారెడ్డి తన జన్మదిన సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని రాజిరెడ్డిపల్లికుంట సమీపంలో ఈ పార్కును ఏర్పాటు చేశారు. 2014లో ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుంచి గెలవడంతో గజ్వేల్ పట్టణ ప్రజలకు మంచి పార్కును మరిన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో పాత పార్కును పూర్తిస్థాయిలో తొలగించి.. రూ.1.25 కోట్లతో పార్కును పునరుద్ధరించారు. ప్రస్తుతం కొత్త కళను తీసుకొచ్చేలా అధికారులు పార్కు తయారు చేశారు. అంతే కాకుండా వాకింగ్ ట్రాకులను ఏర్పాటు చేశారు. పిల్లల కోసం జంతువుల ప్రతిమలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా గజ్వేల్ పట్టణంలో హెర్బల్ పార్కు, 175 ఎకరాల్లో అర్బన్ పార్కుతో పాటు గజ్వేల్ పాండవుల చెరువు సుందరీకరణ చేసి.. అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ పార్కులు గజ్వేల్ పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతారణాన్ని అందిస్తున్నాయి.

గజ్వేల్ చరిత్రను తిరగ రాసిన గులాబీ బాస్..

మొదటి పేజీ తరువాయి

'ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం అన్నిరంగాల్లో వెనుకకు నెట్టివేయబడింది. వనరులున్నా కుట్రపూరితంగా నిర్లక్ష్యానికి గురైంద'ని సీఎం కేసీఆర్ పదేపదే చెప్పేవారు. తెలంగాణ ఏర్పాటయ్యాక కేవలం రెండు రాష్ట్రాల మధ్య భౌగోళిక విభజన మాత్రమే జరిగింది. కానీ నాడు సాధ్యం కానీ అనేక పనులు ఇప్పుడు కార్యరూపం దాల్చుతున్నాయి. నాడు అన్నదాతల ఆత్మహత్యలకు తెలంగాణ చిరునామాగా ఉండేది. ఇప్పుడు అదే తెలంగాణ అన్నపూర్ణగా మారింది. తెలంగాణ కోటి ఎకరాల మాగాణిగా మారింది. దానికి కారణ మేంటి? కేవలం నాయకుడి సంకల్పం, చిత్తశుద్ధి. కేసీఆర్ రైతుబంధుతో తెలంగాణను రైతు రాజ్యం చేశారు. కాళేశ్వరంతో కోటి ఎకరాల మాగాణిగా మార్చారు. 24 గంటల కరెంట్‌తో తెలంగాణలో నిత్య వెలుగులు విరజిమ్ము తున్నాయి. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గ అభివద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు ఇస్తున్నారు. మరోవైపు లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఇప్పటికే లక్ష వరకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టారు.

తెలంగాణ పథకాలు ఇప్పుడు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. రైతుబంధు, మిషన్ భగీరథ, దళితబంధు ఇలా అనేక పథకాలు కేంద్రంతో సహా ఇతర రాష్ట్రాల్లో అమలవు తున్నాయి. ఇప్పుడు ఇదే తెలంగాణ అభివద్ధి నమూనా యావత్ దేశం కోరుకుంటున్నది. దేశంలో ఏ రాష్ట్రానికి వెళ్లినా తెలంగాణ సంక్షేమ పథకాల గురించే చర్చ జరుగుతున్నది. దేశంలోనే అభివద్ధిలో తెలంగాణది ప్రత్యేక స్థానమంటూ అన్ని రాష్ట్రాల వారు కితాబు ఇస్తున్నారు. సంకల్పం ఉంటే సాధ్యం కానిదేదీ లేదని సీఎం కేసీఆర్ నిరూపించారు. నాయ కుడికి చిత్తశుద్ధి ఉంటే ఉద్యమమైనా, అభివద్ధి అయినా అనుకున్నది సాధించవచ్చని కేసీఆర్ నిరూపించారు. తెలం గాణ ఉద్యమ తరహాలో మరో మహోత్తమ పోరాటానికి మన సీఎం కేసీఆర్ సంకల్పించారు. బంగారు భారతావని కోసం నడుం బిగిస్తున్నారు. కేసీఆర్ ఏదీ తలపెట్టిన దానికి తిరుగుండదు. 'సార్ మాటే మా మాట. సార్ బాటే మా బాట' అంటున్నది యావత్ తెలంగాణ అని ఎందో నాయకులు ఆయన వెంట సాగుతున్నారు. దేశం బాగు కోసం చేసే ధర్మ పోరాటానికి యావత్ తెలంగాణ అంతా సార్ వెంటే ఉంటామని చెబుతున్నారు.

సీఎం మేధస్సు నుంచి పుట్టిందే 'దళితబంధు'

- ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ మేధస్సు నుంచి పుట్టిందే దళితబంధు అని ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 20 లక్షల కుటుంబాలు దళిత బంధుతో లబ్ది పొందుతున్నాయన్నారు. దళితులను సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. ప్రతిపక్షాలు కావాలని విమర్శలకు దిగుతున్నారన్నారు. అధికారంలో ఉండగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు దళితులను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేస్తున్నదన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్‌లు అందిస్తున్నారన్నారు. అనేక ప్రాజెక్ట్‌లు చేపట్టి.. రైతులకు కోటి ఎకరాలకు సాగు నీరు అందిస్తున్నారన్నారు. అంటే కాకుండా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగు నీరు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా వేలాది చెరువులు పూడికలకు నోచుకున్నాయన్నారు. ప్రస్తుతం అన్నీ చెరువు కుంటలు నీటితో కళకళ లాడుతున్నాయన్నారు. ముఖ్యంత్రి కేసిఆర్ మంత్రి, హరీశ్‌రావు గజ్వేల్ నియోజక వర్గం పై ప్రత్యేక దష్టి పెట్టారన్నారు. దీంతో గజ్వేల్ అన్నీ రంగాల్లో అభివద్ధి చెందుతున్నదన్నారు. ముఖ్యమంత్రి ఇప్పటికే 2 సార్లు పోటీచేసి గెలిచి, 3వ సారి ఇక్కడ నుంచే లక్ష మెజారిటీతో గెలిపిస్తామన్నారు . నియోజకవర్గంలో అన్నీ మండలలో సామాజిక భవనాలు, డబుల్ బెడ్రూం లు, సమీకత భవనాలు, మార్కెట్‌లు ఏర్పాటు చేస్తున్నారన్నారు.







ప్రగతి పథంలో గజ్వేల్



నవతెలంగాణ-గజ్వేల్

బీఆర్ఎస్ అధికారం చేపట్టి అనంతరం గజ్వేల్ అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నది. రింగురోడ్డు, ఇంటిగ్రేటెడ్ భవనాలు, మహతి ఆడిటోరియం, ప్రభుత్వాసుపత్రి, చిన్నపిల్లల ఆసుపత్రి, పార్కులు, మిషన్ భగీరథ, రైల్వేలైన్, మున్సిపల్ కార్యాలయ నిర్మాణం లాంటి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి.. దేశానికే గజ్వేల్‌ను ఆదర్శంగా నిలిపారు. బీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పరిపాలన పూర్తిచేసుకుని దశాబ్దంలోకి అడుగు పెడుతున్న తరుణంలో ఉత్సవాలు జరుపుతూ.. అబివృద్ధిని నెమరు వేసుకుంటున్నారు. ఇందులో భాగంగా గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన అభివద్ధిలో కొన్ని పరిశీలిస్తే తొమ్మిదేండ్లలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహించడం వల్లే ఈ మార్పు వచ్చిందని చెప్పక తప్పదు. కేవలం శాసనసభ్యులుగా ఉంటే ఇంత అభివద్ధి జరిగేది కాదని.. గజ్వేల్ నుండి రెండు సార్లు ఎమ్మెల్యే గెలిచి ముఖ్యమంత్రి కావడం వల్లే గజ్వేల్ అభివృద్ధిలో దూసుకెళ్తున్నదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

కేజీ నుంచి పీజీ వరకు.. బాలబాలికలకు వేరువేరుగా

గజ్వేల్ పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలు నిర్మాణాన్ని ఒకసారి పరిశీలిస్తే.. 1965-70 మధ్య గజ్వేల్లో ప్రభుత్వ పాఠశాల నిర్మాణం చేపట్టగా దశలవారీగా అదే భవనంలో 1997లో డిగ్రీ కళాశాలగా మార్చారు. ఆ సమయంలో ఉన్నత విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన జీఎంసి బాలయోగి, అప్పటి రవాణా మంత్రి, ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పుడు ఎమ్మెల్యే డాక్టర్ విజయ రామారావు చేతుల మీదుగా డిగ్రీ కళాశాలను ప్రారంభించారు. శిథిలావస్థకు చేరుకున్న ఆ భవనంలోనే 2014 వరకు తరగతులు కొనసాగించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి పదవీ చేపట్టగానే.. కేజీ టు పీజీ ఒకే చోట ఉండాలని రూ.175 కోట్లతో బాలబాలికులకు వేరు వేరుగా ఎడ్యుకేషన్ హబ్ నిర్మించారు. ఎడ్యుకేషన్ హబ్‌కు గజ్వేల్ ప్రాంతంనుంచే కాకుండా తెలంగాణలోని 200 కిలోమీటర్ల దూరంలో గల విద్యార్థులు సైతం వస్తున్నారు. విద్యా వసతులు, హాస్టల్, ఉపాధ్యాయుల తదితర వసతులు బాగున్నాయని ఇక్కడ చేరుతున్నారు. అదే స్థాయిలో విద్యాభ్యాసాన్ని అందిస్తున్నారు.

పెద్దలకు... ఇక చిన్నలకు వేరుగా

ప్రభుత్వాసుపత్రిని 1960లో నిర్మించగా.. అదే ఆసుపత్రికి 1997లో అప్పటి టీడీపీ ఎమ్మెల్యే డాక్టర్ విజయ రామారావు రూ.కోటి మంజూరు చేయించి ప్రభుత్వ ఆసుపత్రిని విస్తరించేలా చేశారు. రోగుల సంఖ్య పెరుగుతుండడంతో భవనం సరిపోక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీనికి తోడు 2014 తర్వాత అదే ఆసుపత్రిలో చిన్న పిల్లల కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేయడంతో మరింత క్లిష్టమైంది. దీన్ని దష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి కేసీఆర్.. పాత డిగ్రీ కళాశాల స్థలంలో జిల్లా ఆసుపత్రి నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో రూ.20 కోట్లతో గజ్వేల్ పట్టణంలో జిల్లా ఆసుపత్రిని అన్ని సౌకర్యా లతో అధునాతనంగా నిర్మించారు. అలాగే చిన్న పిల్లలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడానికి రూ.33 కోట్లతో తెలంగాణ ప్రాంతీయ చిల్డ్రన్ ఆసుపత్రిని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఆ పనులు చివరి దశలో ఉండి.. ప్రారంభానికి సిద్ధంగా ఉన్నది.

అన్ని కార్యాలయాలు ఒకే చోట.



గజ్వేల్ పట్టణంలో బ్లాక్ఆఫీస్‌గా ప్రారంభమైన ఎంపీడీవో కార్యాలయంలో 45 శాఖలకు సంబంధించిన పనులు కొనసాగేవి. దీనికితోడు ప్రభుత్వ కార్యాలయాల్లో కొన్ని అద్దె భవనంలో కొనసాగుతేండేవి. దీంతో రాష్ట్ర ఏర్పాటు అనంతరం అన్ని కార్యాలయాలను ఒకే దగ్గరికి చేర్చి.. రూ.19 కోట్లతో సమీకృత భవన సముదాయాన్ని నిర్మించారు. అందులోనే ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పనులన్నీ జరు గుతున్నాయి. అలాగే గజ్వేల్ గ్రామపంచాయతీగా ఉన్న రోజుల్లో పాత పోలీస్ స్టేషన్ వద్ద నాలుగు గదుల్లో ఉన్న మార్కెట్‌ను.. ప్రస్తుతం గజ్వేల్ నడిబొడ్డున రూ.20 కోట్లు వెచ్చించి.. వెజ్అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను అధునాతనంగా నిర్మించారు. ఇలా అనేక కార్యక్రమాలను ఈ తొమ్మిదేండ్లలో కాలంలో చేపట్టి.. గజ్వేల్ దిశాదశను మార్చారు.

తీరిన నీటికష్టాలు..

గజ్వేల్ పట్టణంలో మంచినీటి రక్షిత ట్యాంక్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఒకటే ఉండేది. దాని ద్వారానే గజ్వేల్ పట్టణంలో ఇంటింటికి నిరందించేవారు. కానీ పెరిగిన జనాభాకు ఆ ట్యాంకు సరిపోకపోవడంతో.. నీటి కొరత ఏర్పడేది. ఒకరోజు వస్తే మూడ్రోజుల వరకు నీళ్లు రాకపోయేవి. ఎప్పుడు చూసినా రోడ్లపైపై బిందెలు, కుండ లతో నిరసన తెలిపేవారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నుంచి నీటికష్టాలు తీర్చాలని భావించారు. అందులో భాగంగానే మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి.. గజ్వేల్ మండలంలోని కోమటిబండలో మిషన్ భగీరథ ప్లాంటును ఏర్పాటు చేశారు. 2016లో ఆగస్టు7న భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా దాన్ని ప్రారంభించారు. దీంతో గజ్వేల్ వాసులకు ఎన్నో ఏండ్ల నాటి నీటి కష్టాలు తీరాయి. వివిధ రాష్ట్రాల నుంచి ఏఏఎస్, ఏపీఎస్‌లు ఇక్కడికి వచ్చి.. భగీరథ పథకం గురించి తెల్సుకుని వెళ్తుండడం గమనార్హం. ఇలా దాహార్తి నుంచి రింగురోడ్ల దాకా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి.. గజ్వేల్‌ను అభివృద్ధి పథకంలో తీసుకెళ్తున్నారు.



ఉద్యమ కెరటం మాదాసు శ్రీనివాస్



తెలంగాణ మలిదశ ఉద్యమంలో తనదైన ముద్రవేసి.. విద్యార్థి నాయకుడి నుంచి నేడు ప్రజా నాయకుడిగా ఎదిగొ చ్చిన 'ఉద్యమ కెరటం' మాదాసు శ్రీనివాస్. తెలంగాణ స్వరాష్ట్ర సాధనకై మంత్రి హరీశ్‌రావుతో కలిసి ఎన్నో ఉద్య మాల్లో చురుగ్గా పాల్గొన్నారు. బీఆర్ఎస్‌వీ విద్యార్థి నేతగా ప్రస్తానం ప్రారంభించి.. పార్టీలో ఓ కీలక నాయకుడిగా ఎదిగారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల సహకారంతో పార్టీ అభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి కృషి చేశారు. అనేక ఉప ఎన్నికల్లో ఇన్‌ఛార్జిగా వ్యవహరించి.. పార్టీ అభ్యర్థులు విజయానికి కృషి చేశారు.







నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో అతి సాధారణ హెూటల్ నడుపుకునే కుటుం బంలో జన్మించిన ఆయన.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అన్నీ తానై వ్యవహరిం చాడు. ఉద్యమ కాలంలో విద్యార్థి నాయకుడిగా వేలాది మంది విద్యార్థుల్ని సమీకరిస్తూ.. గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో ప్రతీనిత్యం ఉద్యమాన్ని సజీవంగా ఉంచేందుకు అలుపెరగకుండా శ్రమించారు. 2007లో అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగానిక (బీఆర్ఎస్వీ) అధ్యక్షుడిగా పార్టీ అధినేత కేసిఆర్, హరీశ్‌రావుల ఆశీర్వాదంతో నియమించబడి.. ఉమ్మడి మెదక్ జిల్లాలో విద్యార్థి ఉద్యమ నిర్మాణంలో అత్యంత క్రియాశీల పాత్ర పోషించారు. 2007 నుంచి పార్టీ ఇచ్చిన ప్రతీ పిలుపును అందుకొని విద్యార్థులందరినీ దాంట్లో భాగస్వామ్యం చేస్తూ అనేక ఉద్యమ కార్యక్రమాలను తనదైన శైలిలో విజయవంతం చేశారు. నిరాహార దీక్షలు, రాస్తారోకోలు, రైల్ రోకో, పాద యాత్రలు, విద్యార్థి చైతన్య యాత్రలు, ఇలా అనేక ఉద్యమ కార్యక్రమాలను నిర్వహించి వందలాదిసార్లు అరెస్టు అయ్యారు. ఉద్యమ కాలంలో వందలాది సార్లు పోలీస్ స్టేషన్లో గడిపి నా ఎక్కడా చెక్కుచెదరని ధైర్యం ఆత్మవిశ్వాసంతో కార్యక్రవాలను నడిపేవారు. ఉద్యమ కాలంలో ఉమ్మడి మెదక్ జిల్లాలోనే అత్యంత క్రియాశీల నేతగా మాదాసు శ్రీనివాస్ ఎదుగుతూ వచ్చాడు. 2014కు ముందు అంతంత మాత్రంగానే ఉన్న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని గజ్వేల్లో తన నిరంతర కార్యక్రమాల ద్వారా సజీవంగా నిలిపేందుకు ఎంతో శ్రమి ంచారు. అందరినీ కలుపుకొని కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని వర్గాలను ప్రజాసంఘాలను శ్రీనివాస్ సమ న్వయ పరిచేవారు. గజ్వేల్ వేదికగా తెలంగాణ హల్‌చల్ మొదలుకొని అనేక ఉద్యమ కార్యక్రమాలను సభల ను విజ యవంతం చేయడంలో శ్రీనివాస్ తన పాత్రను చిత్తశుద్ధితో నిర్వహించారు. అధినేత కేసిఆర్, కీలక నాయకుడు హరీశ్ రావులకు నమ్మిన బంటుగా అనేక కార్యక్రమాలు చేపట్టారు. అన్ని ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శ్రీనివాస్ ఎంతో శ్రమించారు. 2012లో జరిగిన ఆయన వివాహానికి కేసిఆర్, హరీశ్‌రావులు హాజరై శ్రీనివాస్ పై తమ ప్రేమను చాటుకున్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత జరిగిన ఎన్నికల్లో 2014లో గజ్వేల్ నియోజకవర్గం నుంచి కేసిఆర్ విజయానికి ఎంతో కష్టపడ్డారు. ఆ తర్వాత జరిగిన ప్రతి అభివద్ధి కార్యక్రమాల్లో, పార్టీ కార్యక్రమాల్లో నిరంతరం చురుకుగా పాల్గొంటూ అధిష్టానం దగ్గర నమ్మిన వ్యక్తిగా పనిచేస్తూ వస్తున్నారు. ఆయన సేవలు గుర్తించి శ్రీనివాస్ సతీమణి అన్నపూర్ణను గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలిగా 2020లో సీఎం కేసీఆర్ నియమించారు. నాటినుంచి రెండేండ్ల పాటు ఆమె చైర్‌పర్సన్‌గా నిరంతరం పార్టీ, అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొంటూ చురుకుగా పనిచేశారు. పార్టీ అప్పగించిన ప్రతి కార్యక్రమాన్ని నిబద్ధతతో నిజాయితీగా పని చేస్తాడనే పేరుండడంతో రాష్ట్రంలో జరిగిన అనేక ఉప ఎన్నికలు, సభలను విజయవంతం చేయడంలో, పార్టీ కార్యక్రమాల్లో శ్రీనివాస్ ఇంచార్జీగా వ్యవహరిస్తూ వస్తున్నారు. 2022 జూన్‌లో అన్నపూర్ణ పదవీకాలం ముగియడంతో తిరిగి గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మాదాసు శ్రీనివాస్‌ను ముఖ్య మంత్రి కేసిఆర్ నియమించారు. అటు మార్కెట్ కమిటీ కార్య కలాపాలతో పాటు నియోజకవర్గంలో అనేక అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రచారం చేయడం, పార్టీ కార్యక్ర మాలను విజయవంతం చేసేందుకు పూర్తి కాలం కార్యకర్తగా అత్యంత నిబద్ధతతో శ్రీనివాస్ పనిచేస్తున్నారు. ఇటు ప్రజా క్షేత్రంలో అందరినీ కలుపుకొని ముందుకు వెళుతూ అటు అధి ష్టానానికి నమ్మకస్తుడిగా పనిచేస్తూ పార్టీ అభ్యు న్నతికి, ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్నారు.. అన్ని పార్టీల నాయకుల చేరికతో పెద్ద కుటుంబంలా మారిన బీఆర్ఎస్‌లో అందరినీ కలుపుకొని సమన్వయం చేయడంలో కీలకంగా వ్యహరి స్తున్నారు. పదవి ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల మధ్య గడుపుతూ.. ఇటు ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ పథకా లను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఒక విద్యార్థి నేతగా ప్రస్థానం ప్రారంభించి.. నియోజకవర్గంలో నేడు బలమైన నేతగా ఎదిగారు.

అభివృద్ధిలో అగ్రగామిగా గజ్వేల్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళు న్నదని.. సంక్షేమ కార్యక్రమ్లా అమలులో అగ్రగామిగా నిలిచిందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ మదాసు శ్రీనివాస్ అన్నారు. 2014కి ముందు.. ప్రస్తుతం నియోజ కవర్గంలో అభివృద్ధిలో విషయంలో ఎన్నో మార్పులు వచ్చా యన్నారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేయడంతో ఈ మార్పు సాధ్యమైందన్నారు. ముచ్చటగా మూడోసారి కూడా 2023 ఎన్నికల్లో కేసిఆర్ ఇక్కడే పోటీ చేస్తుండడంతో.. గజ్వేల్‌కు మహర్దశ రానున్నద న్నారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఇకే దగ్గర ఉండాలని.. సమీకృత భవనాలు ఏర్పాటు చేశారన్నారు. చిరు వ్యాపారుల కోసం రూ.20 కోట్లతో వెజ్‌నాన్ వెజ్ మార్కెట్‌ను ఏర్పాటు చేసి సకల సౌకర్యాలు కల్పించార న్నారన్నారు. నియోజకవర్గంలో రైతు వేదికలు, పేదల కోసం ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు వేదికలు ఫంక్షన్ హాల్‌లోనే పెండ్లిళ్లు జరుగుతున్నాయని.. అలాగే సమస్యలపై గ్రూపుగా చర్చించుకోవడానికి రైతులకు రైతు వేధికొ దోహదపడుతున్నదన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని 177 గ్రామాల్లో స్మశానవాటికలు నిర్మించామన్నారు. చెత్త సేకరణ కోసం డంపు యార్డులు, అన్ని గ్రామ పంచాయతీలో పార్కులు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి ఏపుగా పెంచి ఆకుపచ్చ గ్రామాలుగా మార్చారన్నారు. ఈ దశాబ్ద కాలంగా నియోజకవర్గానికి నిధుల కోరుత లేకపోవడంతో.. అభివృద్ధిలో ప్రధాన ఆకర్షగా నిలిచిందన్నారు. రోడ్లు, మురికి కాలువలు, గజ్వేల్ రింగ్ రోడ్డు తదితర వాటిని ఏర్పాటు చేశార న్నారు. అంతేకాకుండా గజ్వేల్ పట్టణం వేదికగా మహతి ఆడిటోరియం ఏర్పాటు చేయడంతో.. ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రైవేట్ కార్యక్రమాలకు మంచి వేదికగా మా రిందన్నారు. గతంలో టెంట్లు వేసుకొని సమావేశాలు ఏర్పా టు చేసుకునే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. నియో జకవర్గం కేంద్రంలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి ఏర్పాటు చేయ డంతో ఎంతోమందికి ఉపయోగపడుతున్నదన్నారు. అలాగే గజ్వేల్‌లో ప్రసూతి కేంద్రం, ఇతర వ్యాధుల సంబంధి ంచిన ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేశారన్నారు. అర్బన్ పార్కు, హెర్బల్ పార్కు, పాండవుల చెరువు టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దారన్నారు. సీఎం కేసీఆర్ ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహించడంతోనే ఇంత అభివృద్ధి సాధ్యమైం దన్నారు. రెండు పర్యాయాలు ఇక్కడి నుంచి గెలుపొంది.. అభివృద్ధిలో గజ్వేల్‌ను 70 ఏండ్ల ముందుకు తీసుకెళ్లారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు అన్యాయం జరిగి ందని.. కానీ ప్రత్యేక రాష్ట్ర అవతరణ అనంతరం అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణే ముందు ఉన్నదన్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి ఎమ్మెల్యేగా ఉండి కోట్ల రూపాయలు అభివద్ధి పనులను చేపట్టారు. రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రత్యేక దృష్టితో గజ్వేల్ అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.





గజ్వేల్ గడ్డ.. కేసీఆర్ అడ్డా

మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ మాదాసు అన్నపూర్ణ శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గం నుంచి మూడోసారి సీఎం కేసీఆర్ విజయ కేతనం ఎగురవే స్తారని.. 'గజ్వేల్ గడ్డ.. కేసీఆర్ అడ్డా' అని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ మాదాసు అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. మరోమారు గజ్వేల్ నుండి పోటీ చేయడం గజ్వేల్ ప్రాంతానికే గర్వకారణమన్నారు. తెలంగాణ సాధకుడిగా 2014లో గజ్వేల్‌లో కేసీఆర్ అడుగుపెట్టిన రోజు నుంచి.. ఈ తొమ్మిదేండ్లలో గజ్వేల్ అనూహ్య రీతిలో అన్ని రంగాల్లో విశేషమైన అభివృద్ధి సాధించిందన్నారు. ఈ అభివృద్ధి పరంపర ఇదే విధంగా కొనసాగాలంటే అది కేవలం కేసిఆర్‌తో మాత్రమే సాధ్యమన్నారు. కేసిఆర్ గజ్వేల్ నుంచి ముఖ్యమంత్రిగా విజయం సాధించడం వల్లనే ఇవ్వాళ గజ్వేల్ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిందన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల ప్రజాప్రతినిధులు,అధికారులు గజ్వేల్‌లో జరిగిన అభివృద్ధిని చూసేందుకు నిరంతరం తండోప తండాలుగా వస్తున్నారన్నారు. కేసిఆర్ నాయకత్వంలో ఇవ్వాళ తెలంగాణ అభివృద్ధి కేంద్రంగా గజ్వేల్ వర్ధిల్లుతుండడం ఈ ప్రాంత ప్రజానీకానికి ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇంత గొప్ప గౌరవాన్ని అందించిన కేసిఆర్ నాయకత్వాన్ని గజ్వేల్ ప్రజలు ఎన్నటికీ వదులుకోలేరని అన్నారు. పార్టీలు, కులాలు,మతాలు, సంఘాలకు అతీతంగా కేసీఆర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. గజ్వేల్ గడ్డ.. కేసీఆర్ అడ్డా అని గులాబీ కోట అని అన్నారు. కేవలం పార్టీ ప్రయోజనాల దృష్ట్యా మాత్రమే కేసిఆర్ రెండు చోట్లా పోటీ చేస్తున్నారని రెండు చోట్లా భారీ మెజారిటీతో ప్రజలు కేసిఆర్‌ని ఆశీర్వదిస్తారన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఎవ్వరు పోటీ చేసినా ప్రతిపక్షాలకు డిపాజిట్ల కోసమే పోటీ తప్పా.. కేసిఆర్ విజయాన్ని ప్రజలెప్పుడో ఖాయం చేశార న్నారు. కేసీఆర్ ఎక్కడి నుంచి పోటీ చేసినా అప్రతిహతంగా గెలుస్తూనే ఉన్నారని.. కేసీఆర్ లాంటి గొప్ప నాయకుడు గజ్వేల్ నుంచి పోటీ చేయడం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు.



అభివృద్ధే రాజమౌళి లక్ష్యం

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ అభివృద్ధి చేయడమే గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి గుప్త లక్ష్యంగా పెట్టుకున్నారు. మున్సిపల్ చైర్మెన్‌గా భాధ్యతలు చేపట్టిన తర్వాత మున్సిపాల్టీలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసు కుంటున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలు పాటిస్తూ ముందుకు సాగుతున్నారు. కరోనా కష్ట కాలంలో సైతం ప్రజలకు అందుబాటులో ఉండి ఆహార నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. భారీ వర్షాలు కురిసినప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రభుత్వ గృహాలకు తరలించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా జంక్షన్‌లను ఏర్పాటు చేశారు. ముట్రాజ్‌పల్లి, సంగుపల్లి, గజ్వేల్, ప్రజ్ఞాపూర్ తదితర గ్రామాల్లో అభివృద్ధి జంక్షన్ల పర్యవేక్షణ చేస్తున్నారు. అదే విధంగా మున్సిపాల్ పాలక వర్గంతో సమన్వయంతో ఉంటూ అభివృద్ధి విషయంలో సూచనలు సలహాలు తీసు కుంటున్నారు. పేదలకు ఆర్థిక సాయం అందించడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. అలాగే మున్సిపల్ పరిధిలో అండర్ డ్రయినేజీ, సీసీరోడ్ల నిర్మాణం శర వేగంగా చేయిస్తున్నారు. హరితహారం మొక్కల పంపకం మున్సిపల్ పరిధిలో అందిస్తూ పలు సూచనలు సల హాలు ఇస్తున్నారు. ప్రతీ ఇంట్లో మొక్కలు నాటాలని సూచిస్తూ.. ప్రతీ ఆది వారం పది నిమిసాలు ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకోవాలని సూచిస్తున్నారు.



ప్రభుత్వ ఉద్యోగం నుంచి ప్రజా సేవకు..

- అసిస్టెంట్ ఇంజినీర్ నుంచి మున్సిపల్ చైర్మెన్ వరకు..
- సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఆశీస్సులతో ముందుకు
- సామాజిక సేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి గుప్త

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

1954లో గజ్వేల్ పట్టణానికి చెందిన వైశ్యులు నేతి చిన్న రాజయ్య గుప్త, రాజమణి దంపతులకు రాజమౌళి గుప్తా జన్మించారు. ఎస్ఎస్సి వరకు గజ్వేల్ పట్టణంలో విద్యాభ్యాసం చేయగా, డిప్లమో హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్ కాలేజీలో పూర్తి చేశారు. 1977లో నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఖమ్మం జిల్లా కొత్తగూడెం తన ఉద్యోగ జీవితాన్ని మొదలు పెట్టారు. 2012లో డిప్యూటీ ఇంజినీర్‌గా పదోన్నతి పొంది, ఆ సంవత్సరమే పదవి విరమణ చేశారు. ఉద్యోగ బాధ్యతలు మెదక్, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు, ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో బాధ్యతలు నిర్వహించారు. రాజమౌళి గుప్తా, తండ్రి ఎన్‌సి రాజయ్య గుప్తా గజ్వేల్ పట్టణానికి మూడు పర్యాయాలు సర్పంచ్‌గా సేవలందించారు. రాజయ్య గుప్తా గజ్వేల్ మండల పరిషత్ అధ్యక్షులు(ఎంపీపీ)గా పదవి బాధ్యతలు నిర్వహించారు. ఎన్.సి రాజమౌళి గుప్తా భార్య అనసూయ గృహిణి.. వారికి ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు సంతోష్ గుప్తా సాఫ్ట్వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తూ.. తండ్రికి రాజకీయాల్లో చేదోడుగా ఉన్నారు. సిద్ధిపేట ఐవీఎఫ్ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. సామాజిక సేవలో తనకంటూ ప్రత్యేకత చాటుతున్నారు. మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి.. నాచగిరి లక్ష్మి నరసింహస్వామి ఆర్యవైశ్య నిత్య అన్నదాత వృద్ధాశ్రమం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. లయన్స్ క్లబ్ సలహాదారులుగా ,తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సం ఘం ఉపాధ్యక్షులుగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం కావడం మంత్రి హరీశ్‌రావు ఆదేశాలతో సహకారంతో 2020 సంవత్సరం నుంచి నేటి వరకు మున్సిపల్ పాలక మండలి చైర్మెన్ గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి గుప్తా తన ఉద్యోగ, రాజకీయ ప్రస్థానంలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. నీటి పారుదల శాఖలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తూనే.. ప్రజా సేవ, సామాజికలో నిమగ్నమయ్యేవాడు. తదనంతరం తన తండ్రి వారసత్వంగా వచ్చిన రాజకీయాల్లోనూ అడుగుపెట్టి.. తనదైన శైలిలో సేవ చేస్తున్నారు.

మృదుస్వభావిగా పేరుందిన ఎన్‌సి. రాజమౌళి గుప్తా రాజకీయ రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుంటున్నారు. అభివద్ధిలో ఎలాంటి పొరపాటు లేకుండా పాలకవర్గంతో ముందుకు వెళుతున్నారు.



కోట్ల రూపాయలతో మున్సిపాల్టీ అభివృద్ధి





నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాల్టీ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నది. సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి,రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు నిరంతర పర్యవేక్షణలో మున్సిపల్ అభివృద్ధి శేరవేగంగా జరుగుతుంది. నిధుల కేటాయింపుతో పాటు అభివృద్ధి పనుల విషయంలో ఎప్పటికప్పుడు అధికారులు స్పందించి పనులు పూర్తి చేస్తున్నారు. మరిన్ని అభివద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2012లో ఏర్పడ్డ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 2014 తర్వాత ఈ తొమ్మిదేండ్లలో అనేక అభివృద్ధి పనులను పూర్తి చేశారు. నాణ్యత ప్రమాణాల్లో రాజీ పడకుండా పనులు సాగుతున్నాయి.

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్టీ పరిధిలో మున్సిపల్ భవనం నూతనంగా రూ.8.30 కోట్లతో నిర్మాణం పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక మోడల్ భవనాన్ని నిర్మించారు. డంపింగ్ యార్డ్ రీసైకిల్ చేసేందుకు ఐదు కోట్లతో నిర్మాణాలు చివరి దశకు వచ్చాయి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ పరిధిలోని స్వాగత ద్వారా లు రూ 45 లక్షల ఖర్చుతో ఏర్పాటుచేసి పట్టణానికి శోభితం వచ్చేలా ఏర్పాటు చేశారు. పట్టణంలో రాజు పార్క్ పునరుద్ధరణకు 1.50 కోట్లతో పనులు పూర్తి చేశారు. పట్టణానికి రాజీవ్ పార్క్ మణిహారంగా మారింది. తెలంగాణ ప్రాంతంలో అండర్ డ్రయినేజీ సిస్టమ్ పూర్తి చేసుకున్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో రూ.100 కోట్లతో అండర్ డ్రైనేజీ పనులు జరుగుతు న్నాయి. మరో 45 కోట్లు అవసరం ఉన్నట్లు ప్రతిపా దనలు పంపారు. రూ 23 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. అండర్ డ్రైనేజ్ మూలంగా అనేక రోడ్లు నష్టపోగా కొత్త కాలనీలకు సీసీరోడ్ల మోక్షం కలు గుతుంది. కేవలం రూ.23 కోట్లు సరిపోవటం లేదని మరో వందకోట్లు ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివద్ధికి 250 కోట్లు అవసరం ఉందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి మంత్రి హరీష్‌రావు వినతిపత్రం అందించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణంలో ప్రధాన సర్కిలను సుందరీకులను చేయాలని రెండు కోట్లు కేటా యించారు. ప్రతిపాదించి ఇప్పటికీ స్థానిక అంబేద్కర్ చౌరస్తా, తూప్రాన్ చౌరస్తా పూర్తి చేశారు. ముట్రాజ్ పల్లి, జాలిగామ ఎక్స్ రోడ్, ఐఓసీ భవనం, ఇంద్ర పార్క్ చౌరస్తా పూర్తి చేయవలసింది. పట్టణంలో స్ట్రీట్ లైట్లు బటర్ఫ్లై సంగాపూర్, ముట్రాజ్ పల్లి, పిడిచెడు తదితరులు ఏర్పాటు చేశారు. స్లాట్ రెండు ఎకరాల్లో రెండు కోట్ల నిధులతో ప్రతిపాదన ఏర్పాటు చేశారు. అంతే కాకుండా గజ్వేల్ పట్టణ ప్రజలకు రూ.20 కోట్లతో మహతి ఆడిటోరియం ఏర్పాటు చేశారు. ఇది ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రధాన రహదారి పై మెర్క్యూరీ లైట్లు ఏర్పాటు చేసి అంద ంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ చుట్టూ రూ 280 కోట్లతో రింగ్ రోడ్డు ఏర్పాటు చేశారు. ఈ పనులు ఒకటి రెండు చోట్ల పూర్తయితే అందు బాటులోకి రానున్నాయి. రింగ్ రోడ్డు గజ్వేల్‌కి మణిహారం గా మారుతుందని చెప్పాలి.





సీఎం కేసీఆర్ కల నిజమవుతోంది

నవతెలంగాణ-గజ్వేల్

నిరుపేద విద్యార్థులకు కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించాలనే కేసీఆర్ కల.. రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు ఏర్పాటుతో నిజమవుతోందని బీఆర్ఎస్ గజ్వేల్ పట్టణ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాడి వినయ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు, విద్యను అందించాలని లక్ష్యంతో ప్రతి విద్యార్థికి రూ.1,20,000 ఖర్చు చేస్తూ రెసిడెన్షియల్ పాఠశాలలో ఉచిత విద్యను అందిస్తున్నారన్నారు. సుమారు రూ.170 కోట్ల నిధులతో గజ్వేల్ పట్టణంలో బాలికల, బాలుర ఎడ్యుకేషన్ హబ్‌ను వేర్వేరుగా ఏర్పాటు చేశారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక అయిన కేజీ టు పీజీ ఉచిత విద్య పథకం సఫలీకృతం అవుతున్నదని.. రాష్ట్రవ్యాప్తంగా నిరుపేద విద్యార్థులు గజ్వేల్ పట్టణంలోని బాలుర బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లో చేరి ఉన్నతమైన, నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్యను పొందుతున్నారన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం తరపున సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-గజ్వేల్

వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు చేపడుతూ ఫెడరేషన్ అధ్యక్షులు నేతి చిన్న సంతోష్ కుమార్ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఉన్నత విద్య చదివినప్పటికీ.. ప్రజలకు అందుబా టులో ఉండి సేవలు అందించడమే కాకుండా తనకంటూ ఒక ప్రత్యేకత చాటుకుంటున్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి కుమారుడిగా నియోజకవర్గంలో ప్రజల్లో మంచి పేరు తెచ్చుకుంటున్నారు. ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టి మంత్రి హరీశ్‌రావు దృష్టిలో పడ్డారు. ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటిఆర్‌ను స్ఫూర్తిగా తీసుకొని సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్టు సంతోష్ కుమార్ చేప్తుంటారు. బీఆర్ఎస్‌లో యువ నాయకుడిగా తనకంటూ ప్రత్యేకత చాటుకుంటున్నారు. 2014 -2018 ఎన్నికలతో పాటు.. మున్సిపాల్ ఎన్నికల్లో యువతను పార్టీ వైపు తిప్పడంలో కీలకంగా వ్యహరించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ గజ్వేల్ నుండి పోటీ చేయడంతో నియోజకవర్గంలో వైశ్య ఫెడరే షషన్, ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో యువతను పార్టీ వైపు తీసుకొస్తున్నారు. అన్నీ సామాజిక వర్గాల యువతను ఆకట్టుకుంటున్నారు. కబడ్డీ పోటీలు, పలు ఆధ్యాత్మిక సేవలో పాల్గొంటున్నారు.

సీఎం కేసీఆర్ చొరవతో మండలంగా మర్కూక్

నవతెలంగాణ-మర్కూక్

మర్కూక్ గ్రామం మండలం కావాలని పట్టుబట్టిన ప్రజలకు సీఎం కేసీఆర్ తీపి కబురు అందించారు. ఏడేండ్ల క్రితం మర్కూక్ గ్రామం మండలం కావాలని సీఎం కేసీఆర్‌ను గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో 2016లో జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2016అక్టోబరు 11న మర్కూక్ నూతన మండలంగా మర్కూక్ ఏర్పడింది. ములుగు మండల ంలోని 3 గ్రామాలు, జగదేవ్‌పూర్ మండలంలోని 5 గ్రామాలు, వర్గల్ మండలంలోని ఒక గ్రామం మొత్తం 9 రెవెన్యూ గ్రామాలతో ఈ మండలాన్ని ఏర్పాటు చేశారు. 2011 లెక్కల ప్రకారం మండలంలో 47150 జనాభ ఉండగా.. పురుషులు 23340, మహిళలు 23810 మంది ఉన్నారు. 24120 మంది అక్షరాస్యులు ఉన్నారు.

నూతనంగా ఏర్పడ్డ మర్కూక్ మండలంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో మౌలిక సదుపాయాలు కల్పించబడుతున్నాయి. మండలానికి సంబంధించిన అన్ని ఆఫీసులు, పోలీస్ స్టేషన్ భవనాలను ఈ తొమ్మిదేండ్ల కాలంలో ఏర్పాటు చేశారు. రాష్ట్రానికే ఆదర్శంగా ఉండేవిధంగా మోడల్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మండలంలో ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్ సమీకృత భవనాలను ఏర్పాటు చేస్తున్నారు. నిత్యం సీఎం కేసీఆర్ మర్కూక్ నుంచి ఆయన వ్యవసాయ క్షేత్రానికి వెళ్తుంటారు. ఆ సమయంలో కారు దిగి మండలంలోని సమస్యలను ప్రత్యక్షంగా తెల్సుకుని.. వెంటనే వాటిని పరిష్క రిస్తున్నారు.



అలాగే ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచి స్తున్నారు. అభివృద్ధిలో మర్కూక్ గ్రామపంచాయతీ ఆద ర్శంగా ఉండేవిధంగా అధికారులు, నాయకులు పనిచే స్తున్నారు. సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి కూత వేటు దూరంలో ఉన్న మండలం కావడంతో.. అన్నింటా ఆదర్శంగా నిలిపేందుకు వారు కృషి చేస్తున్నారు.

రాష్ట్రానికే మోడల్‌గా మర్కూక్ పోలీస్ స్టేషన్..

సిద్దిపేట జిల్లా మర్కూక్ పోలీస్ స్టేషన్‌లో రూ.24 కోట్లతో పోలీస్ క్వార్టర్స్ నిర్మించారు. ఈ భవనాలలో మర్కూక్ ఎస్ఐ క్వార్టర్స్, స్టాఫ్ క్వార్టర్స్, ఆఫీసర్స్ క్వెస్ట్ హౌస్, పురుషులు, మహిళలు ఇద్దరికీ ప్రత్యేక విశ్రాంతి బ్యారక్‌లు, ఇతర సౌకర్యాలతో పాటు డాగ్ కెన్నెల్ ,మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి, కొత్త వాహనాలను కొనుగోలు చేసేందుకు ముఖ్యమంత్రి తగినన్ని నిధులు మంజూరు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పోలీసులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నాన్ని అందించారని ఘటనా స్థలికి ఐదు నుంచి 10 నిమిషాల వ్యవధిలో చేరుకోచ్చు. తెలంగాణ పోలీసులు దేశంలోనే ఫ్రెండ్లీ పోలీసి ంగ్‌గా పేరొందారన్నారు. కేసులను ఛేదించ డానికి వారు సాంకేతికతను కూడా సమర్థవంతంగా ఉపయోగించుకుంటున్నారు.



ఆదర్శ గ్రామంగా కాశిరెడ్డిపల్లి

నవతెలంగాణ-మర్కూక్



2006లో కాశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సింగం సత్తయ్య సర్పంచ్‌గా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందారు. అప్పటినుండి ఆ గ్రామ రూపురేఖలే మారిపోయాయి. గ్రామంలో ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి, పరిసరాల పరిశుభ్రత అవగాహన చేపట్టి ప్రజలను చైతనం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మెదక్ జిల్లాలో ఉన్నప్పుడు 'నిర్మల్ పురస్కార్ అవార్డు'పే సైతం కాశిరెడ్డిపల్లి కైవసం చేసుకుంది. 2008లో ఈ అవార్డును అప్పటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ చేతుల మీదుగా తీసుకున్నారు. అంతేకాకుండా అదే సంవత్సరంలో క్లీన్ అండ్ గ్రీనరీ కింద గ్రామం ఎంపికై అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో అవార్డును కూడా అందుకున్నారు. అప్పటి నుంచి ఆ గ్రామానికి అవార్డుల పంట వస్తూనే ఉన్నది. నాటి నుంచి మొదలైన సింగం సత్తయ్య రాజకీయ జీవితం మొదలైంది. ఈ నేపథ్యంలో 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి ములుగు మండల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి జెడ్పిటిసి గా గెలుపొందారు. గెలుపొందిన నుండి ములుగు మండలాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారు. గ్రామాలకు ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపారు. ప్రజాసేవకుడిగా, రాజకీయ నాయకుడిగా సేవలందిచండంతో పాటు.. ప్రస్తుతం బీఆర్ఎస్‌లో సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్నారు.

ప్రజాసేవలోనే నిజమైన సంతృప్తి..

నవతెలంగాణ-మర్కూక్



ప్రజాసేవలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని మర్కూక్ జెడ్పీటీసీ ఎంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా రామచంద్రం యాదవ్ మాట్లాడుతూ.. తాను 25 సంవత్సరాల నుండి రాజకీయంగా ప్రజాక్షేత్రంలో ఉన్నానన్నారు. ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నామన్నారు. ఉమ్మడి జగదేవ్పూర్ మండలంలోని చేబర్తి గ్రామపంచాయతీ పరిధిలో మధిర గ్రామమైన నరసన్నపేట గ్రామానికి చెందిన ఎమ్మరి మంగమ్మ రామచంద్రం యాదవ్ టీడీపీలో క్రియాశీలకంగా పని చేస్తూ బడానేతగా ఎదిగారు. మండలం 1995లో జగదేవపూర్ మండలం చేబర్తి వ్యవసాయ సొసైటీ చైర్మన్‌గా టీడీపీ నుండి నియామకులయ్యారు. అప్పటినుండి రాజకీయ ప్రవేశం చేసిన ఆయన నేటికీ రాజకీయంగా వివిధ పదవులు అనుభవిస్తున్నారు. 1995 నుండి చేబర్తి సొసైటీ చైర్మన్‌గా, టిడిపి అభ్యర్థిగా 2004 వరకు పనిచేశారు. 2006లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా వరదరాజపురం నుండి ఎంపిటిసిగా గెలుపొంది.. ఉమ్మడి జగదేవపూర్ ఎంపీపీగా ఎన్నికయ్యారు. 2006 నుంచి 2011 వరకు ఎంపీపీగా సేవలందించారు. 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీచేసి భారీ మెజారిటీతో గెలుపొందారు. అనంతరం అప్పుడు టీఆర్ఎస్ అధికారంలోకి రావడంతో టిఆర్ఎస్‌లో చేరారు. అప్పటినుండి 2019 వరకు ఉమ్మడి జగదేబాపూర్ జెడ్పిటిసిగా సేవలందించారు. మండలాల పునర్విభజనలో భాగంగా నూతనంగా మార్కుకు మండలం ఏర్పాటు చేశారు. నరసన్నపేట గ్రామం మర్కూక్ మండలంలో చేరింది. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జెడ్పిటిసిగా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందారు. నూతనంగా ఏర్పడ్డ మర్కూక్ మండలంలోని వివిధ గ్రామాలకు సుమారు రూ.60 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. దీంతోపాటు సేవా కార్యక్రమంలో ముందుంటు ఆర్థిక సహాయాలు అందజేస్తున్నారు.

కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తాం



నవతెలంగాణ-మర్కూక్

గజ్వేల్ నియోజకవర్గం నుంచి మరోమారు పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామని బీఆర్ఎస్ మర్కూక్ మండలాధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాధకుడిగా 2014లో గజ్వేల్‌లో కేసిఆర్ అడుగుపెట్టిన రోజు నుంచి.. ఈ తొమ్మిదేళ్లలో గజ్వేల్ నియోజకవర్గం అనూహ్య రీతిలో అన్ని రంగాల్లో విశేషమైన అభివృద్ధి చెందిందన్నారు. ఈ అభివృద్ధి పరంపర ఇదే విధంగా కొనసాగాలంటే అది కేవలం కేసిఆర్‌తో మాత్రమే సాధ్యమన్నారు. కేసిఆర్ గజ్వేల్ నుంచి ముఖ్యమంత్రిగా విజయం సాధించడం వల్లనే ఇవ్వాళ గజ్వే ల్ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిందన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల ప్రజాప్ర తినిధులు, అధికారులు గజ్వేల్‌లో జరి గిన అభివృద్ధిని చూసేందుకు నిరంతరం తండోప తండాలుగా వస్తున్నారన్నారు.

మండలాభివృద్ధే లక్ష్యం : ఎంపీపీ పాండుగౌడ్

నవతెలంగాణ-మర్కూక్



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం మండలాల పునర్విభజనలో మర్కూక్ కొత్త మండలంగా ఆవిర్భవించింది. ఇదే మండల పరిధిలోకి ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత గ్రామాలైన ఎర్రవల్లి, నర్సన్న పేటలు చేరడంతో సీఎం సొంత మండలంగా మర్కూక్ పిలువబడుతుంది. ఈ క్రమంలో ప్రాదేశిక ఎన్నికలు రావడం.. పాములపర్తి నుంచి జిల్లా కోఆర్డినేటర్ పనిచేస్తున్న తాండ పాండుగౌడ్‌కు ఎంపీటీసీ టికెట్ దక్కడం, విజయం సాధించడం చకాచకా జరిగిపోయాయి. ఈ క్రమంలో మర్కూక్ తొలి ఎంపీపీ పీఠం రిజర్వేషన్లలో బీసీ జనరల్‌కు కేటాయించడంతో, ఎంపీపీ పదవిని అలంకరించే అదృష్టం కూడా దక్కింది. అధిష్టాన ం సైతం ఎంపీపీగా పాండు గౌడ్‌ను ఎంపిక చేసి బీ-ఫాం అందించడం, ఎంపీటీసీల మద్దతు లభించడంతో పాండుగౌడ్ ఎంపీపీగా ఎన్నికయ్యారు. 27 ఏళ్ల వయస్సున్న ఆయన జిల్లాలోని ఎంపీపీ ల్లో అతి పిన్న వయస్కుడిగా రికార్డును నమోదు చేసుకున్నాడు. మర్కూక్ మండల పరిధిలోని పాములపర్తిలోని జెడ్పీ పాఠశాలలో పదో తరగతి, గజ్వేల్ పట్టణంలోని జీఎం ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్, హైదరాబాద్లోని ఏవీ కళాశాలలో డిగ్రీ, దూలపల్లిలోని మల్లారెడ్డి కళా శాలలో ఎంబీఏ పూర్తి చేసిన అనంతరం ప్రజలకు సేవ చేసేందుకు పాములపర్తిలోని సేవా యువజన సంఘంలో పనిచేశారు. ఈ క్రమంలోనే ఆయన టీఆంఎస్ మండల యువజన సంఘం అధ్యక్షుడిగా 2014లో నియమితులయ్యారు. అనంతరం 2016లో టీఆంఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న క్రమంలో మండల సమన్వయ సమితి సభ్యుడిగా నియమితుల య్యారు. తాజాగా ఎంపీపీ పీఠాన్ని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటానని, ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిల సూచనలతో పనిచేస్తూ, మండలాభివృద్ధికి కృషిచేస్తున్నట్టు పాండుగౌడ్ తెలిపారు.

పేద ప్రజల ఆపద్బాంధవుడిగా మ్యాకల కనకయ్య



నవతెలంగాణ-మర్కూక్

పేద ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా.. వారి సంక్షేమంగా లక్ష్యంగా పని చేస్తూ.. ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు, బీఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ ప్రజల్లో సుస్థిర స్థానం సాధించారు. పేదలకు తనవంతుగా సాయం చేస్తూ.. నాలుగైదు ఏండ్లుగా సేవా కార్యక్రమాలు చేస్తూ దాతృత్వం చాటుతున్నాడు. ఆపద వచ్చిన ప్రతీ గడపకెళ్లి.. అధైర్యపడే ప్రతి గుండెకు నేనున్నా అని ధైర్యం ఇస్తున్నాడు. అంతేకాకుండా తనకు తోచిని సాయాన్ని అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు.

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన మ్యాకల కనకయ్య ముదిరాజ్.. ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుడిగా, బీఆర్ఎస్ బీసీ సెల్ మండలా ధ్యక్షు డిగా ప్రజా సేవ చేస్తున్నాడు. పేదరికంలో పుట్టిన కనక య్యా ముదిరాజ్ చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాడు. మండలంలోని పేదలకు అండగా నిలుస్తూ.. తన వద్దకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరిస్తూ చేయూతను అందిస్తున్నారు. కనక య్యా సతీమణీ చంద్రకళ కూడా గతంలో పాములపర్తి సర్పంచ్‌గా పనిచేశారు. గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటా



పేదింటి బిడ్డగా చిన్నతనంలో కష్టాలను చవి చూశా. అమ్మానాన్నల కష్టాన్ని కళ్లారా చూసా. కష్టాలు బిడ్డలపై ప్రభావం చూపొద్దనే తత్వం అమ్మానాన్నల నుంచి నేర్చుకున్న. ఉన్నత విద్య లేకపోయిన తల్లిదండ్రులు నాకు సొంత భావాలతో ఎదిగే తత్వాన్ని నేర్పారు. ఒకరిపై ఆధారపడకుండా జీవించే భావా లను, నమ్మిన వారికి మోసం చేయకూడదని, ఉన్న దాంట్లో సంతప్తి చెందాలని చేతనైతే పరులకు సహాయం వారి నుండి నేర్చుకున్న. అందుకే జీవి తంలో ఒక్కో మెట్టు ఎదిగిన కొద్దీ.. పేద ప్రజల కోసం తాపత్రయం పడే భావాన్ని అలవర్చుకున్న. కష్టం వచ్చిందంటే ఎంతో కొంత సాయం చేసి వారికి అండగా నిలబడుతున్నా. దానం చేసినప్పుడే అసలైన ఆత్మ సంతృప్తి దొరుకుతుందని నమ్మి.. ఎదుటి వారికి సాయం చేస్తున్నా. నా ఈ ప్రయాణంలో ప్రతీ ఒక్కరి దీవెనలు ఉండాలని కోరుకుంటున్నాను.

– మ్యాకల కనకయ్య

అభివృద్ధే ధ్యేయంగా ముందుకు..

నవతెలంగాణ-మర్కూక్



ఉమ్మడి వర్గల్ మండలంలోని పాతూరు గ్రామపంచాయతీ మధిర గ్రామమైన ఇప్పల గూడెం గ్రామానికి చెందిన మంద బాల్‌రెడ్డి టీడీపీలో క్రియాశీలకంగా పనిచేస్తూ 2001లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో పాతూరు సర్పంచ్‌గా పోటీ చేసి గెలుపొందారు. అప్పటినుండి గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ పాతూర్ ఇప్పలగూడెం గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపాడు. 2013లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఆయన సతీమణి మంద మణెమ్మ బాల్ రెడ్డి సర్పంచ్‌గా మళ్ళీ పోటీ చేసి గెలుపొ ందారు. అనంతరం 2014లో బీఆర్ఎస్ పార్టీకేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వా న్ని ఏర్పాటు చేసింది. దీంతో పథకాలకు ఆకర్షితులైన ఆయన.. బీఆర్ఎస్‌లో చేరారు. గ్రామాభివృద్ధికి తోడ్పడుతూనే బీఆర్ఎస్ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు. 2019లో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో చేబర్తి ఎంపిటిసిగా బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. దీంతో చేబర్తి ఎంపిటిసి పరిధిలోని చేబర్తి ఇప్పల గూడెం పాతూర్ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగారు. దీంతోపాటు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రజ సేవలో ఉంటూ ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నారు.

దేశానికి దిక్సూచిగా గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి



'సమైక్య పాలనలో తెలంగాణ వివక్షకు గురైంది. కూడు, గూడు లేక ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బతుకు జీవుడా అంటూ వలస బాట పట్టారు. కానీ 14 ఏండ్లు పట్టు వీడని విక్రమార్కుడిలా కేసీఆర్ స్వరాష్ట్ర ఉద్యమాన్ని సాగించి.. ప్రాణాలు సైతం పణంగా పెట్టి స్వరాష్ట్రాన్ని సాధించారు. నాటి వరకు వివక్షకు గురైన తెలంగాణను.. అభివృద్ధి పథంలో నడుపుతూ నేడు దేశానికే ఆదర్శంగా నిలిపారు. అలాంటి ఉద్యమ కెరటం గజ్వేల్ నుంచి పోటీ చేసి.. ఇక్కడి ప్రజలు చిరకాల కలను సాకారం చేస్తున్నారు.' అలాంటి ఉద్యమ నాయకుడు, సీఎం కేసీఆర్ మరోమారు గజ్వేల్ నుంచి పోటీ చేస్తు న్నారు.. కాబట్టి ఈసారి లక్షకు పైగా మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని కట్టబెడతామని బీఆర్ఎస్ యువ నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్, ములుగు సింగల్ విండో చైర్మెన్, గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బట్టు అంజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలు వివరించారు.

దళపతి గజ్వేల్ నుంచి పోటీ చేయడం హర్షణీయం

రెండు పర్యాయాలు గజ్వేల్ నుంచి ఎంఎల్ఏగా పోటీ చేసిన సీఎం కేసిఆర్.. మూడోసారి కూడా గజ్వేల్ నుంచే పోటీ చేయడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అంజిరెడ్డి అన్నారు. ఇప్పటికే గజ్వేల్ నియోజకవర్గం దేశానికే దిక్సూచిగా ఉందని రానున్న ఐదేండ్లలో అత్యంత ప్రభావితమైన నియోజకవర్గంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన సారధ్యంలో తాము అహర్నిశలు కష్టపడుతామని.. దళపతిని లక్షకు పైగా మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అత్యంత సీనియర్ నాయకులు కష్టపడే కార్య కర్తలు, హక్కున చేర్చుకునే ప్రజలు ఉన్నారని.. అందరం కలిసి కేసిఆర్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తామన్నారు. నియోజకవర్గంలో ప్రతిపక్షలకు చోటులేదని.. పోటీ చేసిన అభ్యర్థులకు డిపాజిట్ కూడా రాదని ఎద్దేవా చేశారు.



నవతెలంగాణ-ములుగు

ఒకనాడు అభివృద్ధిలో అడుగున ఉన్న తెలంగాణ.. నేడు మొదటి స్థానంలో నిలిచి దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నది. కేవలం తొమ్మిదేండ్ల కాలంలోనే సీఎం కేసీఆర్ అకుంఠిత దీక్షతో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచింది. ఉద్యమ నాయకుడిగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిపై పూర్తి విజన్‌తో కేసీఆర్ చేసిన అభివృద్ధి అనిర్వచనీయం. నాడు నీళ్ల, నిధులు, నియమకాల కోసం ఉద్యమం జరగ్గా.. నేడు వాటి అన్నింటిని అధిగమించి అత్యున్నత స్థాయిలో నిలబడ్డాం. సీఎం కేసిఆర్ సారథ్యంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు పర్యవేక్షణలో రాష్ట్రం.. బంగారు తెలంగాణ దిశగా పయనిస్తున్నది. తొమ్మిదేండ్లలో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి దేశానికే దిక్సూచిగా మారింది. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ఈ ప్రాంతాన్ని వందేండ్ల ముందుకు తీసుకెళ్లింది అనడంలో అతిశయోక్తి లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి బీడుబారిన భూముల్లో నీటి ధారలు పారుతుండడం అందరం చూస్తున్నాం. 50టీఎంసీలతో మల్లన్నసాగర్, 15 టీఎంసీల సామర్థ్యంలో కొండపోచమ్మ సాగర్‌లు నిర్మించి.. ఇక్కడి ప్రాంత ప్రజలకు తాగు, సాగు నీరు అందిస్తున్నారు. ఇదే కాకుండా వేలాది కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఈ ప్రాంత రూపు రేఖలు మార్చారు. రాష్ట్రం ఏర్పాడ్డాక దేశంలో ఎక్కడ లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేశారు. నాడు పాడు బడిన భూములు.. నేడు పచ్చని పొలాలతో దర్శనం ఇస్తున్నాయి. ఈ ప్రాంత అభివద్ధి కోసం ప్రత్యేకంగా గజ్వేల్ ఏరియా డెవలప్మెంటు అథారిటీ (గడా)ని ఏర్పాటు చేయించారు. ఇలా ఒక్కటేమిటీ.. ఇక్కడి ప్రాంత అభివృద్ధి కోసం మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులు, కేజీ టూ పీజీ, సమీకత మార్కెట్లు, రోడ్లు, ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్సిట్యూట్, కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చర్ యూనివర్శిటీ ఏర్పాటు, గజ్వేల్ పట్టణంలో మహతి ఆడిటోరియం, సమీకత ప్రభుత్వ భవనాలు, దవాఖానాల నిర్మాణం ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పనులు చేపట్టారు. ఇవన్నీ కేసీఆర్ చలవ వల్లేనే అనడం అతిశయోక్తి లేదు.

ప్రతిపక్షాల వైఖరి సరైంది కాదు..

గత తొమ్మిదేండ్ల తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలు చూసి ప్రతిపక్షాలు బెంబేలెత్తుతున్నాయని అంజిరెడ్డి ఎద్దేవా చేశారు. దిక్కు తోచని స్థితిలో అవాక్కులు, చెవాక్కులు పలుకుతున్నారని.. ప్రజలు వారి తీరును గమనిస్తున్నారని విమర్శించారు. కళ్ళు ఉండి చూడలేని కబోధిలా ప్రతిపక్షాల తయారయ్యారన్నారు. ఇది సరైంది కాదని.. వాస్తవాలను ఒప్పుకోవాలన్నారు. సమైక్య పాలనలో తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా ఉండే.. ప్రజల జీవన స్థితిగతులు ఏ విధంగా ఉండేవి.. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ విధంగా ఉన్నాయో ఓసారి బేరీజు వేసుకోవాలని సూచించారు. అధికారం కోసం ప్రతిపక్షాలు అడ్డదారులు వెతుకుతున్నాయని దుయ్యబట్టారు. ప్రజలు తెలివైన వారని, చైతన్యవంతుల య్యారని సరైన సమయంలో గుణపాఠం చెబుతారన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు అండగా..

పేద కుటుంబాలకు ఆడబిడ్డల పెండ్లిళ్లు భారం కావొద్దనే ఉద్దేశంతో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సీఎం కేసీఆర్ స్వీకారం చుట్టారు. నేరుగా ఆడపిల్లల తల్లిదండ్రుల ఖాతాలో రూ.లక్షా నూట పదహార్లను జమ చేస్తూ.. పేదకుటుంబాలకు అండగా ఉంటున్నారు.

ఆసరాతో భరోసా..

పేదలందరు గౌరవప్రదంగా, సురక్షితంగా జీవించాలనే ఉద్దేశంతో 'ఆసరా' పెన్షన్‌లను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. సమాజంలోని అత్యంత బలహీన వర్గాలను, ముఖ్యంగా వృదులు మరియు వికలాంగులు, హెచ్ఐవి-ఎయిడ్స్‌తో బాధపడుతున్న వ్యక్తులు, వితంతువులు, అసమర్థులైన చేనేత కార్మికులు మరియు కల్లుగీత కార్మికులను రక్షించడానికి ఈ పథకం ఉద్దేశించబడింది. ఈ పథకం ద్వారా నెలకు రూ.3016, వికలాంగులకు రూ.4016 పింఛన్‌ను అందజేస్తున్నారు.

రైతుబంధు, రైతుబీమాతో రైతులకు చేయూత..

రైతులకు పెట్టుబడి సాయం అందించడమే లక్ష్యంగా రైతుబంధు పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకంలో భాగంగా ఏడాదిలో ఒక ఎకరాలకు రూ.10వేల చొప్పున సాయం అందిస్తున్నది. ఈ పథకం ద్వారా పొందుతున్న లబ్ధి వల్ల రైతులు అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా పోయింది. దీంతో రైతులు ఆర్థికంగా వృద్ధి సాధిస్తున్నారు. రైతులు మరణిస్తే.. వారి కుటుంబానికి రైతుబీమా ద్వారా ప్రభుత్వం చేయూతను అందిస్తున్నది. మరణించిన రైతు కుటుంబానికి రూ.5లక్షల సాయాన్ని అందిస్తూ.. భరోసాని కల్పిస్తున్నది. రైతుబీమాకు సంబంధించిన ప్రీమియాన్ని కూడా ప్రభుత్వం చెల్లించడం గమనార్హం. ఇలాంటి పథకం దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలులో లేదు.






ధరణితో భూసమస్యలకు చెక్..

ఒకప్పుడు భూ సమస్యలు పరిష్కారం కావాలంటే తహసీల్దార్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సి వచ్చేది. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోయేదు. కొన్ని రోజుల తరబడి తిరిగితే అడపాదడపా కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యేవి. కానీ తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన 'ధరణి'తో భూ సమస్యలన్నింటికి సత్వర న్యాయం జరుగుతున్నది.





ఆప్తులకు ఆపన్న హస్తం..



ముఖ్యమంత్రి కేసిఆర్, రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు, యువమంత్రి కేటీఆర్, ఎంపీ కేపీఆర్ స్ఫూర్తితో ప్రజలకు అందు బాటులో ఉంటూ పేద ప్రజలకు తనవంతు నా వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్నా అంటూ అంజిరెడ్డి తెలిపా రు. నియోజకవర్గంలో ప్రభుత్వ పరంగా అందే సంక్షేమ పథకా లకు తోడు తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నా. నియోజకవర్గంలో దేవాలయాల నిర్మాణాలకు తన వంతు సహ కరంగా ఆర్థిక సహాయం చేస్తు న్నా. పాఠశాలల అభివృద్ధికి, పేద విద్యార్థులకు ఆర్థిక సహా యం అందిస్తున్నా. గ్రామాలలో మహనీయుల విగ్రహాలు, దేవత మూర్తుల విగ్రహాలకు క్రీడలకు ఆర్థిక సహాయం చేస్తున్నా. బాధిత కుటుంబాలను పరామర్శించి నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తున్నా.

గ్రామాభివృద్ధే ధ్యేయంగా కృషి..



నవతెలంగాణ-ములుగు

గ్రామాభివద్ధి ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నట్టు ములుగు గ్రామపంచాయతీ సర్పంచ్ బట్టు మాధవి అంజిరెడ్డి చెప్పారు. గడిచిన నాలుగున్నర ఏండ్ల కాలంలో గ్రామాభివద్ధికి చేపట్టిన పనులను వివరించారు. గత సమైక్య పాలనలో అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైన గ్రామాలు నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అభివద్ధిలో పయనిస్తున్నాయన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి చేపట్టడం, రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక కృషితో గ్రామాల రూపురేఖలు మారాయి అన్నారు. నాడు కుగ్రామాలుగా ఉన్న ప్రాంతాలు నేడు పట్టణ శోభ సంతరించుకున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగు పడ్డాయన్నారు. గ్రామాభివద్ధిలో పంచాయతీ సభ్యుల సహకారం ఉందన్నారు. మండల కేంద్రమైన ములుగు గ్రామపంచాయతీ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో 12 వార్డులు ఉండగా.. నాలుగు కోట్ల నిధులతో ప్రతీ వార్డులో డ్రైనేజ్, మూడు కోట్ల రూపాయలతో సీసీరోడ్లు వేయడం జరిగిందన్నారు. ఎస్టీ కమ్యూనిటీ భవనం, రజక కమ్యూనిటీ భవనం, ముదిరాజ్ కమ్యూనిటీ భవనం, యాదవ సంఘం భవనం, నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. మున్నూరు కాపు కమ్యూనిటీ భవనం నిర్మా ణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. కోటి రూపాయల వ్యయంతో స్కూల్ భావన ప్రహరీ గోడ డైనింగ్ హాల్, టాయిలెట్స నిర్మాణం పూర్తయిందన్నారు. ప్రైమరీ స్కూల్ నూతన భవనం నిర్మాణమైందన్నారు .మూడు కోట్ల రూపాయలంతో కూడుకుంటా చెరువు సుందరీకరణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. రాజీవ్ రహదారి నుంచి ములుగు గ్రామానికి బీటీరోడ్డు వేశామన్నారు. తొమ్మిది కోట్లతో గ్రామంలో అప్రోచ్ రోడ్లు నిర్మాణం చేపట్టామన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు 186 డబుల్ బెడ్ రూమ్‌లను నిర్మించి అందజేశామన్నారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం కూడా పూర్తి అయినట్టు తెలిపారు. రాజీవ్ రహదారి నుంచి వర్గల్ రోడ్డు వరకు స్ట్రీట్ లైట్స్ వేశామన్నారు. పల్లె ప్రగతి కింద పార్కు నిర్మాణమైందన్నారు. రాజీవ్ జాతీయ రహదారి పై మీసేవ నుంచి రైస్ మిల్ వరకు.. బ్యాంకు నుంచి మసీదు వరకు డ్రైనేజ్ కాలువ నిర్మాణం పూర్తయిందన్నారు. గీతాంజలి స్కూల్ నుండి హైస్కూల్ వరకు 20 ఫీట్ల సీసీరోడ్లు ట్రీట్ లైట్స్ వేయడం జరిగిందన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నల్ల కలెక్షన్ ఇచ్చారన్నారు.. 1,50,000 లీటర్ల సామర్థ్యంతో మిషన్ భగీరథ కింద వాటర్ ట్యాంక్ నిర్మాణం, స్కూల్ వద్ద 75 వేల లీటర్ల సామర్థ్యంతో సంపు నిర్మాణం చేపట్టినట్టు చెప్పారు. హరితహారం కింద ప్రతీ వార్డులో మొక్కల నాటి.. వాటి సంరక్షణ కోసం ఆరుగురు వ్యక్తులను నియమించామన్నారు. గ్రామంలో సుమారు 600 పైగా విద్యుత్ స్తంభాలు వేసి వాటికి స్ట్రీట్ లైట్స్ బిగించామన్నారు. కోటి రూపాయల వ్యయంతో మోడల్ గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, భూమి సేకరణ జరుగుతుందన్నారు.





బీసీబంధు కింద 20 మంది లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. దళితబంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. కంటి వెలుగు ప్రాజెక్టును పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని పూర్తిస్థాయిలో విజయవంతం చేశామన్నారు. 50 లక్షల నిధుల వ్యయంతో మెయిన్ రోడ్ నుండి నర్సంపల్లి వరకు డ్రైనేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం మంజూర అయిందన్నారు. నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు, ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళుతున్నట్టు ఆమె చెప్పారు. రానున్న కాలంలో ములుగు గ్రామ పంచాయతీని మోడల్ గ్రామపంచాయతీలో తీర్చిదిద్దుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

పారిశ్రామిక ప్రాంతంగా ములుగు

నవతెలంగాణ-ములుగు

సమైక్య పాలనలో తెలంగాణ ప్రాంతం అడగడుగునా నిర్లక్ష్యనానికి గురైంది. ఎలాంటి అభివృద్ధి లేక గ్రామాలన్నీ వెలవెలబోయేవి. హైదరాబాద్ రాజధాని సమీపంలో ఉన్న ఊర్లు కూడా నాడు అభివృద్ధికి నోచుకోలేదు. దీంతో ప్రజలు వలస బాటను పట్టారు. సాగునీరు లేక పంట భూములు బీడులుగా మారాయి. పండిన పంటలకు గిట్టుబాటు లేక రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. భూముల ధరలు కూడా అరకొరగా ఉండేవి. అప్పుల బాధలతో భూములు అమ్ముకుందామనుకున్నా.. కొనే నాథుడే ఉండేవాడు కాదు. గ్రామపంచాయతీలకు సైతం నిధులు లేక అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితి ఉండేది. కనీస ప్రజల అవసరాలు తీర్చడానికి గ్రామ పంచాయతీలలో నిధులు సైతం ఉండేవి కావు. ప్రాథమిక సౌకర్యాలు కల్పించలేని స్థితిలో నాడు గ్రామపంచాయతీలు కొనసాగాయి. డ్రైనేజీ వ్యవస్థ, స్వచ్ఛమైన తాగునీరు, విద్యుత్, రవాణా సౌకర్యాలు, లేక గ్రామీణ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదురుకొన్నారు. కానీ తొమ్మిదేండ్ల క్రితం స్వరాష్ట్రంలో మొదటగా అధికారం చేపట్టిన బీఆర్ఎస్.. కనివినీ ఎరగని రీతిలో అభివృద్ధిని చేపట్టి.. నేడు దేశానికే తెలంగాణను రోల్ మోడల్‌గా నిలిపింది. గజ్వేల్ నియోజ వకర్గం నుంచి గెలుపొందిన సీఎం కేసీఆర్.. ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో ఇక్కడ ఉన్న ములుగు ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా చేసి.. అనేక పెట్టు బడులను తెప్పిస్తున్నారు. ఒకప్పుడు ఉపాధి కోసం వలస బాట పట్టిన ఈ ప్రాంతం.. ఇప్పుడు 'ఉపాధి కేంద్రం' గా మారింది.

గజ్వేల్ నియోజకవర్గం నుంచి వరుసుగా రెండుసార్లు గెలుపొంది ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలన సాగిస్తున్నారు. దీంతో ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. మండల కేంద్రాలు నేడు పట్టణాలుగా అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల సైతం సరికొత్త శోభను సంతరించుకున్నాయి. ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది. వ్యవసాయం, వాణిజ్య, పారిశ్రామిక, రియల్ రంగాల్లో వృద్ధి పెరిగింది. దీంతో ఇక్కడి భూములకు అమాంతం ధరలు పెరిగిపోయాయి. ములుగు మండల పరిసర ప్రాంతాల్లో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. గతంలో ఒక ఎకరాకు లక్షల్లో ఉన్న ధర.. నేడు కోట్లు పలుకుతున్నది.

ములుగు రాజీవ్ రహదారి ఇరువైపుల భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. పదుల సంఖ్యలో రియల్ వెంచర్లు వెలిశాయి. ములుగు మండలం వంటిమామిడి వద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ పూర్తిస్థాయిలో విస్తరించడంతో.. రైతులు కూరగాయలను రైతు బజార్లకు తీసుకువస్తున్నారు. దీంతో రైతులకు పూర్తిస్థాయిలో గిట్టుబాటు ధర అందుతున్నది. రైతుబీమా, రైతుబంధు, తాగు నీరు, విద్యుత్, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, సకాలంలో అందుతుండడంతో సాగు గణనీయంగా పెరిగింది. దీంతో రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగు పడింది. అంతేకాకుండా పారిశ్రామికంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందడంతో అనేక పెద్దపెద్ద కంపెనీలు రావడంతో ములుగు మండల రూపురేఖలు మారాయి.



నాలుగున్నారేల్లల్లో గణనీయ అభివృద్ధి..

-సర్పంచ్ బట్టు మాధవి అంజిరెడ్డి

నాలుగున్నర ఏండ్లల్లో ములుగు గ్రామపంచాయతీ అన్ని రంగాల్లో అభివృద్ధి పరచామని.. ఇందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారం మరువ లేనిది. గతంలో అరకొరా నిధులతో గ్రామ పంచాయతీలు పాలన సాగేది. కానీ సీఎం కేసీఆర్ నేడు గ్రామపంచాయతీలకు కోట్లలో నిధులు కేటాయిస్తున్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో జరిగే భూముల క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్, వెలివేషన్ పర్సంటేజ్ కూడా గ్రామ పంచాయతీకి బదిలీ కావడంతో.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులకు ఇవి తోడయి పంచాయతీల్లో అభివృద్ధి దూసుకెళ్తున్నది.



పారిశ్రామికంగా అభివృద్ధి..



హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్న తన సొంత నియోజకవర్గం గజ్వేల్‌ను ఇండస్ట్రియల్ హబ్‌గా తీర్చిదిద్దడానికి సీఎం కేసీఆర్ సంకల్పించారు. సీఎం ఆదేశాలతో ఇప్పటికే ములుగు మండలంలోని తున్కి బొల్లారంలో 443ఎకరాల భూసేకరణ జరిగింది. ఇందులో ఇప్పటికే టీఎస్ఐఐసీ ద్వారా 65కు పైగా పరిశ్రమలకు భూములు కేటాయించారు. రెండున్నరేళ్ల క్రితం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి 2 నుంచి 10ఎకరాలు.. ఆపైనా ఎకరాకు రూ.1.20కోట్లకు అప్పగించారు. ఇందులో ముఖ్యంగా సీడ్ ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, ఫ్యాబ్రికేషన్, జనరల్ ఇంజినీరింగ్, ఏరోస్పేస్ కాంపోనెంట్ తదితర పరిశ్రమల పనులు చురుకుగా సాగుతుండగా, కొన్ని పరిశ్రమల్లో ఉత్పత్తి ప్రారంభ మైంది. ఇక పోతే వర్గల్-ములుగు గ్రామాల మధ్య మరో 1140 ఎకరాల భూమిని ఆధ్వర్యంలో సేకరించిన విషయం విధితమే. ఇందులో ఇప్పటికే 30వరకు యూనిట్లకు భూములు కేటాయించారు. దక్షిణాదిలోని అతిపెద్దదిగా చెప్పుకుంటున్న అమూల్ ప్లాంటుకు 50ఎకరాలు కేటాయించగా పనులు జరుగనున్నాయి. ఈ భూము లను పూర్తిగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ఇవ్వాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే గతేడాది దరఖాస్తు చేసుకున్న వీరికి ఎకరాకు రూ.75లక్షల చొప్పున 2 నుంచి 50 ఎకరాల వరకు కేటాయిస్తు న్నారు. మరో 100కు పైగా ఇక్కడ పరిశ్రమలు రానున్నాయి. దీంతో నిరుద్యోగ యువత ఉపాధికి మార్గం సుగమం కానుంది. ఇప్పటికే నియోజకవర్గంలోని ములుగు మండలం దామ రకుంట, కర్కపట్ల, తూప్రాన్ మండలం కాళ్లకల్, ముప్పిరె డ్డిపల్లి, కూచారం తదితర గ్రామాల్లో పెద్ద ఎత్తున పరిశ్ర మలు ఏర్పాటైన సంగతి విధితమే. ములుగు మండలం బండమై లారంలో టీఎస్ ఐఐసీ ద్వారా రూ.1200కోట్లతో కోకాకోలా కంపెనీ ఏర్పాటు చేయనున్నారు.



లాభాల బాటలో డీసీసీబీ

- రూ.400 కోట్ల టర్నోవర్‌తో అభివృద్ధి
- రాష్ట్రంలో మొదటి స్థానానికి చేరుకుంటాం
- రైతుల సేవలను గుర్తించి జాతీయస్థాయి అవార్డు
- డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-కొండపాక

ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీ బ్యాంకు లాభాల బాటలో నడుస్తున్నదని.. మార్చి నాటికి రూ.400 కోట్ల టర్నోవర్‌ను అధిగమించి రాష్ట్రంలో మొదటి స్థానానికి చేరుకుంటున్నదని డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి తెలిపారు. నవతెలంగాణ కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో డీసీసీబీకి సంబంధించిన పలు విషయాలను పంచుకున్నారు.

జిల్లా రైతులకు సేవలందించినందుకు జాతీయస్థాయి అవార్డు సైతం దక్కించుకున్నది. ఉమ్మడి మెదక్ జిల్లాలో గతంలో 23 బ్యాంకు శాఖలు ఉండగా.. కొత్తగా 45 శాఖలు ప్రారంభించాం. మరో నెల రోజుల్లో 5 కొత్త బ్రాంచీలు ప్రారంభించనున్నాం. గతంలో ఉమ్మడి జిల్లాలో 70 సంఘాలు ఉండేవని.. కానీ నేడు అవి 84 సంఘాలు అయ్యాయి. 60 ఏండ్ల బ్యాంకు చరిత్రలో జరిగిన ఆర్థిక లావాదేవీలకు నాలుగు రెట్ల అభివృద్ధి సాధించి.. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాం. రైతుల సంక్షేమమే ధ్యేయంగా బ్యాంకు సేవలు అందిస్తున్నాం. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సహకారంతో రైతుల సంక్షేమమే ధ్యేయంగా డీసీసీబీ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోంది. మూడు కాలాల్లోనూ ధాన్యం కొనుగోళ్లు చేపడుతుండడంతో.. ప్రభుత్వం నుంచి కమిషన్ కూడా వస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం రైతులను దృష్టిలో పెట్టుకొని రుణాలు అందిస్తున్నది. గతంలో ఏ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పట్టించుకోలేదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత సబ్బండ వర్గాలకు చేయూతనిచ్చి.. ఆదుకుంటున్నది.



ప్రజా సేవే లక్ష్యం..

నవాతెలంగాణ-కొండపాక

తన భర్త చిట్టి దేవేందర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ.. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్నానని కొండపాక సర్పంచ్ చిట్టి మాధురి దేవేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భర్త చేస్తున్న సేవ పట్ల ఆకర్షితురాలై గతంలో కొండపాక మండల జెడ్పీటీసీగా పనిచేశానని.. ప్రస్తుతం కొండపాక గ్రామ సర్పంచ్‌గా సేవ చేస్తున్నాన్నారు. తెలిపారు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల సహకారంతో గ్రామానికి మంజూరైన రూ.10 కోట్లతో.. గ్రామ ప్రధాన వీధిల్లో 50 ఫీట్ల వెడల్పుతో సీసీరోడ్డుతో పాటు సెంట్రల్ లైటింగ్ సిస్టంతో నిర్మాణం చేపట్టమన్నారు. అదేవిధంగా గ్రామంలో వీధుల్లో సీసీరోడ్లు, కుల సంఘ భవనాలు కూడా నిర్మించామన్నారు.

పదవికి వన్నె తెస్తా..

- జిల్లా సహకార బ్యాంక్ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి
- రూ.1000 కోట్ల టర్నోవర్ సాధించడమే లక్ష్యం
- డీసీసీబీ బ్యాంకు అభివృద్ధిపై సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల ప్రత్యేక దృష్టి..






నవతెలంగాణ-కొండపాక

ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు భవిష్యత్తులో ఏ పదవి అప్పగించిన ఆ పదవికి వన్నె తెస్తానని ఉమ్మడి జిల్లా సహకార బ్యాంకు చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1988 నుంచి రాజకీయంలో ఉన్నానని.. మధ్యలో కొంత రాజకీయంగా సామాజిక ˊంగా ఇబ్బందులు రావడంతో హైదరాబాద్ వెళ్లాలనన్నారు. 1988లోనే తాను డీసీసీబీ డైరెక్టర్గా పనిచేసినట్లు గుర్తు చేశారు. 2009 నుండి ప్రత్యక్ష రాజకీయాలకు వచ్చి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్న తెలిపారు. తన సతీమణి జెడ్పిటిసి గా, సర్పంచ్‌గా సేవలందిస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సహకారంతో తాను జిల్లా సహకార బ్యాంకు చైర్మెన్‌గా నేడు విధులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. వారి ప్రోత్సాహాన్ని తాను ఎన్నడూ మరువలేనన్నారు. ఉమ్మడి జిల్లాలో సహకార బ్యాంకు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని.. రైతులకు అన్ని విధాల సేవలు అందిస్తున్నామన్నారు. 2014కి ముందు జిల్లా సహకార బ్యాంకు పెద్దగా అభివృద్ధి చెందలేదని.. ప్రస్తుతం 400 కోట్ల టర్నోవర్‌లో కొనసాగుతున్నదన్నారు. 70 ప్రాథమిక పరపతి సహకార సంఘాల్లో కేవలం ఐదు మాత్రమే ముందు వరుసలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం 23 బ్రాంచీలు నుండి 45 బ్రాంచీలకు పెరిగినట్టు చెప్పారు. రూ.1000 కోట్ల టర్న్ ఓవర్ చేయడమే లక్ష్యంగా పెట్టుక ఎన్నామని.. ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్ రావులు కూడా కృషి చేస్తున్నారన్నారు. ఇక దళారులకు ఎక్కడా చోటు లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముందు చూపుతో వ్యవసాయ సీజన్ దృష్టిలో పెట్టుకొని యూరియా ఎరువులు ఫర్టిలైజర్ అందుబాటులో ఉంచుతున్నదన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నదన్నారు. గోల్డ్ లోన్లు, విద్యార్థులకు విదేశాల్లో చదువులకు సైతం లోన్లు అందిస్తున్నామన్నారు. గృహ నిర్మాణలకు కూడా నిధులు ఇస్తున్నామని.. ఎస్‌జి రుణాలు కూడా ఇస్తున్నామన్నారు. జిల్లా సహకార బ్యాంకు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు ఎరువులు ఫర్టిలైజర్ కావాలంటే రోజుల తరబడి సింగిల్ విండో కార్యాల వద్ద నిలుచున్న ఘటనలూ ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని రైతులకు కావాల్సిన ఎరువులు యూరియా 10 శాతం ఎక్కువ తెప్పిస్తున్నారన్నారు. కొండపాకలో ఆంధ్ర బ్యాంకు, డీసీసీ బ్యాంకు ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. రైతులకు పశువుల పంపిణీ కూడా చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో యాదవులకు గొర్రెల పంపిణీ కార్యక్రమాలు కూడా చేపట్టినట్లు పేర్కొన్నారు. మొదటగా కొండపాక మండల కేంద్రంలోని గొర్రెలను పంపిణీ చేసే కార్యక్రమానికి వచ్చిన ముఖ్యమంత్రి కొండపాక అభివృద్ధి కోసం పది కోట్ల రూపాయలు మంజూరు చేయగా.. ఆ నిధుల ద్వారా 15 ఫీట్ల ఉన్న రోడ్డును 50 ఫీట్లకు తయారు చేశామని కొండపాక మండల కేంద్రాన్ని సుందరీకరణ చేసేందుకు కృషి చేస్తున్నమన్నారు. స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రోడ్డు విస్తరణలో కోల్పోయిన వారికి మంత్రి సహకారంతో డబుల్ బెడ్ రూములు అందించామన్నారు. అంతేకాకుండా రోడ్డు వెడల్పులో కొన్ని దేవాలయాలు పోగా వాటిని పునర్నిర్మాణం చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో వెంకటేశ్వర దేవాలయాన్ని పునర్‌నిర్మాణం చేస్తున్నామన్నారు. ఆ దేవాలయ నిర్మాణానికి రూ.కోటి మంజూరు చేశారన్నారు. తెలంగాణ ప్రభుత్వం కొండపాకను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నదన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నామని.. తన సతీమణి కూడా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నదన్నారు.

ఆదర్శ పంచాయతీగా కొండపాకను తీర్చిదిద్దుతా



ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గంలో పరిధిలో ఉన్న కొండపాక గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ చిట్టిమాధురి దేవేందర్‌రెడ్డి అన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై నవతెలంగాణతో ఆమె ప్రత్యేకంగా ముచ్చటించారు.



నవతెలంగాణ-కొండపాక

గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులు గ్రామాభివృద్ధికి అనేక నిధులు మంజూరు చేస్తున్నారు. 2014లో రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలుపొంది.. కేసీఆర్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టగానే.. కొండపాక మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి నిధులు కావాలని మంత్రి హరీశ్‌రావు దృష్టికి నా భర్త డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్‌రెడ్డి తీసుకెళ్లారు. దీంతో గ్రామాభివృద్ధికి రూ.10 కోట్ల నిధులను ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి పల్లె అబివృద్ధి చెందుతున్నది. గతంలో ఏ ప్రభుత్వం కూడా పల్లెల అభివృద్ధిని పట్టించుకోలేదు. కనీసం నిధులు కూడా కేటాయించాలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇక్కడ ప్రాతినిధ్యం వహించడంతో కొండపాక ప్రజలు ఊహించని విధంగా అభివృద్ధి జరుగుతున్నది. మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక దృష్టి సారించి.. కొండపాకను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్లు, దళిత బంధు, బీసీబంధు, మైనార్టీ సహకార రుణాల్లాంటి సంక్షేమ పథకాలతో వచ్చే ఎన్నికల్లోనూ గజ్వేల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ లక్ష మెజార్టీతో విజయఢంకా మోగిస్తుంది. మహిళల పేరిట సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ మాత్రమే. అదేవిధంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారు. బతుకమ్మ పండుగ, రంజాన్ పండుగలకు మహిళలకు చీరలు పంపే కార్యక్రమం చేపడుతున్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టలేదు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ సంస్కృతిని నిర్వీర్యం చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ సంస్కృతికి పెద్దపీట వేస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గంతో పాటు కొండపాక కూడా అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నది.





అన్ని రంగాల్లో బూర్గుపల్లి అభివృద్ధి



- సర్పంచ్ విజయవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదర్శంగా గ్రామం
- తండ్రికి తగ్గ తనయుడిగా గుర్తింపు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండంలోని బూర్గుపల్లి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకెళ్తున్నది. యువ నేత, బీఆర్ఎస్ నాయకులు వంటేరు విజయవర్దన్ రెడ్డి సర్పంచ్‌గా భాద్యతలు చేపట్టిన తరువాత గ్రామం రూపు రేఖలు మారాయి. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషితో బూర్గుపల్లి అన్నీ రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నది. గ్రామంలో ఇప్పటికే 45 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేయగా.. మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయి. దాదాపు 3 దశాబ్దాల తరువాత బూర్గుపల్లి-రిమ్మనగూడ మధ్యలో బ్రిడ్జి నిర్మాణం జరిగి.. చివరి దశలో ఉన్నది.

ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి కృషితో పనులు చివరి దశలో ఉన్నాయి. గ్రామంలో సీసీరోడ్డులు, మురికి కాలువలు, రైతులకు ప్రత్యేకంగా డ్రయ్యర్ ఏర్పాటు చేసిన ఘనత సర్పంచ్ విజయవర్ధన్‌కే దక్కింది. అలాగే గ్రామ సమీపంలో చెక్ డ్యామ్‌ను సైతం ఏర్పాటు చేశారు. తిప్పారం-కొడకండ్ల మధ్యలో రోడ్డు నిర్మాణం పూర్తి అయింది. మరిన్ని అభివృద్ధి పనులు ప్రతిపాదనలో ఉన్నాయి. ఇలా ప్రతీనిత్యం ప్రజా సేవకు, గ్రామాభివృద్ధికి కృషి చేస్తూ.. తండ్రి ప్రతాపరెడ్డికి తగ్గ తనయుడిగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుంటున్నారు. దినదినం రాజకీయంగా ఎదుగుతూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటున్నారు. గజ్వేల్ మండలంతో పాటు నియోజకవర్గంలోని 8 మండలాల్లో కార్యకర్తలతో, నాయకులతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావును స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతున్నారు. కరోనా కాలంలో సైతం గ్రామంలో ఉండి.. అందరికీ అడిగిన సాయం, సహాయకారాలు అందించారు. పేదలకు నిత్యావసరాలైన బియ్యం, బట్టలు పంపిణీ చేశారు. గ్రామస్తులతో కలిసి మెలిసి ఉండి.. అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నారు.





పోలీస్ నిఘా నీడలో గజ్వేల్ డివిజన్



- ఏసీపీ ఎం.రమేష్ నిత్యం పర్యవేక్షణ
- డివిజన్ గ్రామాలు సీసీ నిఘా ఏర్పాటు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో పోలీస్ నిఘా పటిష్టంగా ఉంది. శాంతి భద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. క్రైమ్ రేట్ తగ్గించేందుకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఆదేశాలతో ఏసీపీ ఎం.రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. నిత్యం సీఎం, మంత్రులు, జడ్పీ చైర్‌పర్సన్, ప్రజా ప్రతినిధులు, పరిరక్షిస్తున్నారు. అదే సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. గజ్వేల్ డివిజన్ పరిధిలో మొత్తం పోలీస్ స్టేషన్ లు-10, సర్కిల్ స్టేషన్లు- 3, సిఐలు -4, ట్రాఫిక్ సీఐ-1 ఎస్సైలు- 11 మంది, పోలీస్ సిబ్బంది మొత్తం 300 పైగా ఉన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి ఒక్కరితో స్నేహభావంగా ఉంటూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. పోలీస్ అంటే కాకుండా సమస్యలు తీర్చే విధంగా ఏసిపి ఎం. రమేష్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ స్వయంగా సందర్శించి సమస్యలు, సలహాలు ఇస్తూ పోలీస్ పై గౌరవాన్ని పెంచే విధంగా ముందుకు సాగుతున్నారు. పోలీస్ అంటే నీతికి, న్యాయానికి, ధర్మానికి, ప్రతిరూపాలుగా పని చేయాలని పోలీస్ సిబ్బందితో పదేపదే చెప్తుంటారు. అంతేకాకుండా సామాజిక సేవలు పోలీసులు సైతం బాధ్యతగా పనిచేయాలని సూచిస్తున్నారు. వృత్తిరీత్యా బాధ్యతలు మరవకుండా మరో పక్క సామాజిక సేవలో పాత్రులు కావాలన్నా ఆశయం గొప్పదన్నారు.

అందరి మన్నలు పొందుతున్న ఏసీపీ ఎం.రమేష్

వృత్తి నిర్వహణలో బాధ్యతయుతంగా నడుస్తూ స్నేహ భావంగా ఉంటూ అందరి మండల పొందుతు న్నారు. పెండ్లి పోలీస్ ఉండాలన్నదే ఆయన ఆశయం. పై అధికారుల ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తాడు. అందుకని అధికారులు, ప్రజాప్రతి నిధులకు ఆయన అంటే చెప్పలేని గౌరవం. ఎక్కడ సమస్య ఉన్న అక్కడ ముందుండే వ్యక్తి ఏసిపి ఎం. రమేష్. సామాన్య వ్యక్తులతో సామాన్యుడిలా ఉన్నత అధికారులతో బాధ్యతగా ఉంటూ గజ్వేల్ డివిజన్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలతో విధులు నిర్వహి స్తున్నారు. ఇటీవల ఆర్అండ్ఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయాల్లో ముంపు బాధితులు రోడ్డుపై బైఠాయించిన సంఘటన అందరికి తెలిసిందే. ఆ విషయంలో సమస్య పరిష్కరిస్తానని సుమారు 400 మందికి ఆయనొక్కడే హామీ ఇచ్చి.. వారిని శాంతింపచేశారు. వారిపై కోపం తెచ్చుకో కుండా వారిలో ఒకరిగా రోడ్డుపై కూర్చొని.. సమస్య లు పరిష్కరించుకోవాలి.. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆందోళనలు చేయొద్దని నచ్చజెప్పారు. ఇలాంటి ఓ పోలీస్ అధికారిని గతంలో ఎన్నడూ చూడలేదని ప్రతీ ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఆయన రోడ్డుపై బైఠాయించి ప్రజలకు నచ్చజెప్పిన తీరు అందరినీ ఆకట్టుకోవడంతో పాటు.. అందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి.





పోలీస్ అధికారులు ఫోన్ నెంబర్లు..

పేరు	హోదా	నెంబర్
రమేష్	ఏసీపీఎం	8712667330
జాన్‌రెడ్డి	గజ్వేల్ సీఐ	8712667331
రంగకృష్ణ	గజ్వేల్ అడిషనల్‌సీఐ	8712667329
జానకిరామ్‌రెడ్డి	గజ్వేల్‌రూరల్ సీఐ	8712667342
కమలాకర్	తొగుట సీఐ	8712667342
తిరుపతి	గజ్వేల్ ట్రాఫిక్ సీఐ	8712667412
పి.శంకర్	గజ్వేల్ ఎస్సై	7780614566
బి.పర్శారాములు	గజ్వేల్‌ఎస్సై	8712580425
బి.చంద్రమోహన్	జగదేవపూర్‌ఎస్సై	8712667339
విజయ్ కుమార్	ములుగుఎస్సై	8712667338
పి.అరుణ్	బేగంపేట ఎస్సై	8712667337
చైతన్యకుమార్‌రెడ్డి	దౌల్తాబాద్ ఎస్సై	8712667344
ఎం.పుష్పరాజ్	కునూరుపల్లి ఎస్సై	8712667345
విజయ్‌భాస్కర్	గౌరారం ఎస్సై	8712667340
డి.శంకర్	మర్కుక్ ఎస్సై	8712667341
------	తొగుట ఎస్సై	8712667343
------	రాయపోల్ ఎస్సై	8712667346



మారిన తూప్రాన్ ముఖచిత్రం



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గత నాలుగు సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రి ప్రోత్సాహంతో తూప్రాన్‌ను మున్సిపల్‌గా ఏర్పాటు చేశారు. మున్సిపల్‌లో రావెల్లి, పడాలపల్లి, బ్రాహ్మణపల్లి, అల్లాపూర్ గ్రామపంచాయతీలను కలిపి ఏర్పాటు చేశారు. మున్సిపల్‌లో మొత్తం 21 వేలకు పైగా జనాబా ఉంది. కాగా మున్సిపల్ పరిధిలో 16 వార్డులు ఉన్నాయి. వార్డుల వారిగా జనాబా ఒకటవ వార్డులో 469, రెండవ వార్డులో 562, మూడవ వార్డులో 615 నాలుగవ వార్డులో 524, ఐదవ వార్డులో 986, ఆరవ వార్డులో 2675, ఏడవ వార్డులో 1408, ఎనమిదవ వార్డులో 704, తొమ్మిదవ వార్డులో 2508, పదవ వార్డులో 1457, పదకొండవ వార్డులో 1374, పన్నెండవ వార్డులో 1289, పదమూడవ వార్డులో 4620, పద్నాలుగవ వార్డులో 596, పదిహేనవ వార్డులో 469, పదహరవ వార్డులో 892లుగా ఉన్నారు. అలాగే మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్‌లో 122, బ్రాహ్మణపల్లిలో 370, రావెల్లిలో 274, తూప్రాన్‌లో 1481 పెన్షన్లు ఉన్నాయి. తూప్రాన్ గ్రామపంచాయతీగా ఉన్న కాలంలో అభివృద్ధిలో పూర్తిగా వెనకబడి పోయింది. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో తూప్రాన్‌ను మున్సిపల్‌గా ఏర్పాటు చేశారు. అనంతరం తూప్రాన్ మన్సిప ల్‌కు జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన బొంది రాఘవేందర్‌గౌడ్ చైర్మెన్‌గా ఎన్నికయ్యారు. తరువాత ఆయన పాలనలో మున్సిపల్ పూర్తిగా అభివృద్ధి చెందింది. కాగా తూప్రాన్‌లో ఎన్నో ఏండ్లుగా రోడ్డు వెడల్పు సమస్యగా ఉండేది కాగా మున్సిపల్ చైర్మెన్ రాఘవెం దర్‌గౌడ్ ప్రజలకు సౌకర్యంగా ఉండే విదంగా రోడ్డు విస్తరణనను చేపట్టడం ఆయన వల్లే సాద్యమైందనే చెప్పాలి. అలాగే తూప్రాన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న రాఘవెందర్‌గౌడ్‌ను ప్రజలు అభినందిస్తున్నారు. నర్సాపూర్ చౌరస్తాలో వాటర్ షౌంటయిన్ ఏర్పాటు, పెద్ద చెరువు కట్టపై చిల్‌డ్రన్స్ పార్క నిర్మాణం, ఓపెన్ జిమ్ ఏర్పాటు, క్రీడా ప్రాగణాల ఏర్పాటు లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలతో తూప్రాన్‌ను సుందరంగా తీర్చిదిద్దారు. ఏది ఏమైన చైర్మన్‌గా బొంది రాఘవేందర్‌గౌడ్ ఉండడం మూలంగానే తూప్రాన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందనే చెప్పకతప్పదు.

సీఎం రావడంతోనే..



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వెల్ శాసన సభ్యుడిగా 2014, 2018 ఎన్నికల్లో గజ్వెల్ అసెంబ్లీ స్థానం నుండి గెలుపొందడంతోనే తూప్రాన్ మున్సిపాలిటీతో పాటు తూప్రాన్ అభివృద్ధికి నోచుకుంది. ఒకప్పుడు రోడ్ల నీటి కష్టాలు వర్ణాణాతీతంగా ఉండేవి. వేలాది కోట్ల రూపాయలు కేటాయించి ప్రతి గ్రామానికి డబుల్ రోడ్లు వేయడంతో ప్రయాణం సుఖాంతమవుతుంది. ముఖ్యంగా తాగు నీరు కోసం 24 గంటలు మహిళలు తల్లడిల్లేవారని కిలో మీటర్ల కొద్ది ఖాళీ బిందెలతో వెల్లి నీటిని మోసుకొచ్చే వారనిదీంతో బుజాలు కాయలు కాచేవి. ఈ పరిస్థితిని అంచనా వేసిన ముఖ్య మంత్రి కేసీఆర్ గజ్వెల్ అభివృద్దిలో భాగంగా ఇంటింటికి నీరందించి మహిళల కష్టాలను తీర్చడానికి మిషన్ భగీరథను గజ్వెల్ మండలం కోమటి బండలో ఏర్పాటు చేసి తాగునీరు అందిస్తున్నారు. దీంతో మహిళల తాగునీటి కష్టాలు తీరిందనే చెప్పాలి. ప్రతి నీటి బిందెలో కేసీఆర్ ముఖం కనిపిస్తుందని మహిళలు నల్లాల వద్ద చర్చిం చుకోవడం కనిపిస్తుంది. అంతతే కాకుండా తూప్రాన్ పట్టణ ంలో యాభై పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేసి సకల సౌకర్యాలను కల్పించారు. ఆసుపత్రిలో చిన్నపిల్లల కోసం ఐరిష్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు పక్కాభవనాలు లేకపోవడంతో 2014 వరకు ప్రభుత్వ కార్యా లయలు చిన్న చిన్న గదులతో అద్దెభవనాల్లో కార్యకలాపాలు జరిగేవి. దాంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి మండల కేంద్రంలో సమీకృత ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నారు. తూప్రాన్ పట్టణంలో 8 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కార్యలయం పనులు కొనుసాగుతన్నాయి. చిరు వ్యాపారులు తూప్రాన్ పరిసర ప్రాంతాల కూరగాయల వ్యాపారులు తాము పండించిన కూరగాయల పంటలను విక్రయించుకునేందుకు తూప్రాన్ పట్టణంలో రోడ్డుపైనే విక్రయించుకునే వారు. ఇప్పుడు పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సుమారు 10 కోట్లతో మార్కెట్‌ను నిర్మించి ప్రారం భించారు. అందులోనే వ్యాపారులు క్రయ విక్రయాలను చేపడుతన్నారు. తూప్రాన్ పట్టణంలోని టోల్ ప్లాజా వద్ద వేసైడ్ మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. తూప్రాన్ వ్యవసాయ మార్కెట్ యార్డు భవనాన్ని నిర్మించి మంత్రి హరీష్‌రావ్ చేతుల మీదుగా ప్రారంభించారు. అధికార కార్యక్రమాలు అందులోనే కొనసాగుతున్నాయి. జాతీయ రహదారి కావడంతో అన్నత అధికారులు రాజకీయ ప్రముఖులు ప్రయాణించే మార్గం కావడంతో అథిధి గృహాన్ని నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చారు. గతంలో గతుకుల రోడ్లతో ఉన్న తూప్రాన్ పట్టణం 2014 తరువాత రోడ్డు విస్తరణలో బాగంగా కరీంగూడ చౌరాస్త నుండి అయ్యప్ప దేవాలయం వరకు ఏర్పాటు చేశారు. రోడ్డు మద్యలో డివైడర్‌ను ఏర్పాటు చేసి అందులో అందమైన పూల మొక్కలను నాటారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక అయిన హరిత హారంలో బాగంగా పూల మొక్కలు నాటి సుందరీకరణ చేశారు. పట్టణంలో నర్సాపూర్ చౌరస్తాలో ప్రజలను ఆకట్టుకునే విదంగా వాటర్ షౌంటేన్‌ను ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో ఇరుకుగదులో ఉన్న మున్సిపల్ కార్యాలయం 5 కోట్లతో నూతన భవనాన్ని నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ భవనం తూప్రాన్ పట్టణానికి ఆకర్శణగా మారింది. పేదలకు గూడు కల్పించే లక్ష్యంతో తీసుకున్న సంక్షేమ పథకాల్లో డబుల్ బెడ్‌రూంలను నిర్మించి పేదలకు అందజేశారు. దీని ద్వార అనేక మంది నిరుపేదలకు గూను కల్పించారనే చెప్పాలి. గజ్వెల్ నియోజక వర్గ అభివీద్దిలో ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలు సలహాలు పాటిస్తూ అభివృజుబూద్దిలో మఖ్య పాత్రను మంత్రి హరీష్‌రావ్ పోషిస్తున్నారు.

ఆదర్శ మున్సిపల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

- సుమారు రూ.44.23 కోట్లతో అభివృద్ధి పనులు
- మరో రూ.25 కోట్లు మంజూరు చేసిన సీఎం
- రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు ప్రోత్సాహంతో ముందుకు సాగుతున్న మున్సిపల్
- బీఆర్ఎస్‌తోనే మున్సిపల్ అభివృద్ధి
- తూప్రాన్ మున్సిపల్ చైర్మెన్ బొంది రాఘవేందర్‌గౌడ్



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తూప్రాన్ మున్సిపల్‌ను పారిశుధ్యంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్దిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అహర్నిషలు కృషి చేస్తున్నట్టు తూప్రాన్ మున్సిపల్ చైర్మెన్ బొంది రాఘవెందర్‌గౌడ్ పేర్కొన్నారు. నియోజక స్పెషల్ సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ అభివృద్ధిపై చైర్మన్ బొంది రాఘవేందర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తూప్రాన్ మున్సిపల్‌ను పారిశుధ్యంతో పాటు అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. తూప్రాన్ మున్సిపల్‌గా ఏర్పడిన అనతికాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రులు కేటీఆర్, మంత్రి హరీష్‌రావ్‌లు మున్సిపల్ అభివృద్ధి కోసం అనేక నిధులను మంజూరు చేసినట్టు తెలిపారు. గతంలో తూప్రాన్ గ్రామపంచాయితీగా ఉన్న సమయంలో తూప్రాన్ పూర్తిగా వెనకబడిపోయిందన్నారు. మున్సిపల్‌గా ఏర్పడిన అనతికాలంలోనే తూప్రానకు కోట్లలో నిధులు రావడంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెం దిందన్నారు. తూప్రాన్ మున్సిపల్‌గా ఏర్పడిన తరువాత సుమారు 44 కోట్ల 23 లక్షల 94 వేల రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్టు తెలిపారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మెదక్ సభలో మరో 25 కోట్ల నిధులను మంజూరు చేశారని అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు చైర్మన్ రాఘవేందర్‌గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వెల్ నియోజక వర్గం నుండి పోటీ చేయడం ఇక్కడి ప్రజల అదృష్టమని గజ్వెల్ నియోజక వర్గంలో తూప్రాన్ పట్టణం ఉండడం తూప్రాన్ ప్రజల అదృష్టమన్నారు. ఇక్కడి నుండి కేసీఆర్ ఎమ్మెల్యేగా ఉండడంతోనే తూప్రాన్ మున్సి పల్‌కు అత్యది కంగా అభివృద్ధికి అనేక నిధులు మంజూరవుతున్నట్టు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు దేశా నికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. గజ్వెల్ నియో జక వర్గం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీలో ఉండ డంతోనే నియోజక వర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి జరుగుత ుందని తెలిపారు.

మున్సిపల్‌గా ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ





కార్యక్రమాలను చేపట్టడం జరిగిం దని తూప్రాన్‌లో వీధివీధికి సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను చేపట్టినట్టు తెలిపారు. మున్సిపల్‌లో సత్వర సేవలను అందించడంతో పాటు ఎలాంటి అవినీతితావు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన టీఎస్‌బీపాస్ ద్వార ఎవరైనా ఇల్లు నిర్మించుకోవాలంటే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే వెంటనే పర్మిషన్ ఇస్తున్నట్టు తెలిపారు. మున్సిపల్‌లో ఎలాంటి అవినీతికి ఆస్కారంలేకుండా పారదర్శకంగా పాలన కొనసాగిస్తున్నట్టు తెలిపారు. దాంతో పాటు మున్సిపల్‌లో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తు వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. అలాగే తూప్రాన్ మున్సిపల్‌లో తూప్రాన్ పెద్ద చెరువు కట్టను సుందరీకరణ చేయడంతో పాటు కట్టపై ఓపెన్ జిమ్, చిల్‌డ్రన్స్ పార్క్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే తూప్రాన్ మున్సిపల్ అభివృద్దిలో బాగంగా ప్రజలకు ఇబ్బందులులేకుండా ఒకే దగ్గర వెజ్ అండ్ నాన్‌వెజ్ రూ.10.35 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మించినట్టు తెలిపారు. 5 కోట్లతో నూతనంగా మున్సిపల్ భవనాన్ని నిర్మాంచినట్టు తెలిపారు. 2 కోట్లతో శ్మశానవాటిక నిర్మాణం, వైకుంట రథం, తూప్రాన్‌లో కరీంగూడ చౌరస్తా నుండి అయ్యప్ప టెంపుల్ వరకు 6 కిలోమీటర్ల మేర రోడ్డు మద్యలో డివైడర్ ఏర్పాటుతో పాటు డివైడర్ మద్యలో బట ర్‌ఫ్లై లైట్లు, 80 లక్షలతో 4 క్రీడా ప్రాంగణాలు, పడాలపల్లిలో డివైడర్ ఏర్పాటు, బతుకమ్మ ఘాట్ నిర్మాణం, టోల్ ప్లాజా వద్ద వేసైడ్ మార్కెట్ నిర్మాణం, ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌజ్ నిర్మా ణం, వ్యవసాయ మార్కెట్ కమిటీ నిర్మాణం, మున్సిపల్‌లో 80 లక్షలతో నాలుగు హెల్త్ సబ్‌సెంటర్ల నిర్మాణం, 1.15 లక్షలతో డంప్‌యార్డ్ నిర్మాణం, నిరుపేదల కోసం పట్టణంలో ఐదు వందల డబుల్ బెడ్‌రూంల నిర్మాణం చేపట్టి ప్రజలకు అందించడం లాంటి అనేక అభివృద్ధి పనులను చేపట్టినట్టు తెలిపారు. అభివృద్ధి పూర్తిగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మనకు ఎమ్మెల్యేగా ఉండడంతో పాటు ముఖ్యమంత్రి కావడం తోనే నిధులు వచ్చి అభివృద్ధి జరిగిందని అది కేసీఆర్ ఉండ డంతోనే సాధ్యమైందన్నారు. తూప్రాన్ మున్సిపల్ అభివృ ద్దిలో ప్రజల సహకారం కూడా ఉందని పేర్కొన్నారు. మున్సి పల్‌లో ప్రతీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తీరుస్తున్నట్టు పూర్తిగా పారదర్శకంగా పాలన కొనసాగిస్తున్నట్టు తెలిపారు.

గడ నిధులతో గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి

- నియోజకవర్గం పరిధిలో రూ. 595 కోట్ల నిధులు మంజూరు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ డెవలప్మెంట్ కోసం తొమ్మిదేండ్ల క్రితం గడ(గజ్వేల్ డెవలప్మెంట్ అథారిటీ అధికారి) పేరుతో ప్రత్యేక అధికారిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. సీఎం కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలుపొంది సీఎం కావడంతో ఇక్కడ స్పెషల్ అధికారి అవసరం ఏర్పడింది. గజ్వేల్ నియోజకవర్గానికి అప్పటినుండి గ్రామాల అభివృద్ధిలో ప్రత్యేక చోటును దక్కించుకుంది. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు సరిపోకపోతే గడ నిద్ర నుంచి నిధులు మంజూరు చేసే సదుపాయం కేవలం గజ్వేల్ లో మాత్రమే ఉంది. 9 ఏండ్ల గడ నిధులు గ్రామ అభివృద్ధికి దోహదపడుతున్నాయి. ప్రస్తుతం గడధికారిగా ముత్యం రెడ్డి కొనసాగుతున్నారు. గజ్వేల్,మార్కుక్, కొండపాక, జగదేవ పూర్, ములుగు, తూప్రాన్, వర్గల్, మనోహరాబాద్, మండలాలకు గడనిధులు మంజూరు చేశారు. ఈ తొమ్మిదేళ్ల కాలంలో సుమారు రూ.595 కోట్ల నిధుల మంజూరుతో సంపూర్ణంగా గ్రామాల అభివృద్ధి జరిగింది. అభివద్ధిలో రాజీ పడకుండా సీఎం కేసీఆర్ కోట్ల నిధులు మంజూరు చేస్తానని చెప్పడం అభివృద్ధికి తోడ్పడిందన్నారు రాష్ట్రంలో అత్యంత అభివృద్ధి సాధించిన నియోజకవర్గం సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ అని చెప్పవచ్చు.

9 ఏండ్లలో మండలాల వారీగా గడ నిధులు..

1. గజ్వేల్ మున్సిపాల్టీలో 2014నుంచి 2023 వరకు 587 పనులకు రూ.147 కోట్ల97 లక్షలు మంజూరు
2. గజ్వేల్ మండలంలో 2014 నుంచి 2023 వరకుకు 664 పనులకు రూ.58.98 కోట్లు మంజూరు
3. మర్కుక్ మండలంలో 2014 నుంచి 2023 వరకు 370 పనులకు రూ.88.77కోట్లు..
4. కొండపాక మండలంలో 2014 నుంచి 2023 వరకు 602 పనులకు రూ.74.15 కోట్లు..
5. జగదేవపూర్ మండలంలో 2014 నుంచి 2023 వరకు 463 పనులకు రూ.49,43కోట్లు..
6. ములుగు మండలంలో 2014 నుంచి 2023 వరకు 426 పనులకు రూ.47.73
7. తూప్రాన్ మున్సిపాల్టీలో 2014 నుంచి 2023 వరకు 349 పనులకు రూ.58.57 కోట్లు..
8. వర్గల్ మండలంలో 2014 నుంచి 2023 వరకు 374 పనులకు రూ.29.35 కోట్లు..
9. మనోహరాబాద్ 2014 నుంచి 2023 వరకు 234 పనులకు రూ.21.03 కోట్లు..
10. తూప్రాన్ మండలంలో 2014-2023 వరకు 255 పనులకు రూ.19.81కోట్లు..

ప్రతిజ్ఞపురమే ప్రజ్ఞాపూర్

- పాండవుల పాదం తాకిన నేల
- పెగ్గేపురం నుండి ప్రజ్ఞాపురం వరకు
- పాండవుల అజ్ఞాత స్థలం
- ప్రతిష్టాత్మకమైన పార్థి వేశ్వర ఆలయం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

మహాభారతంలో పాండవ వనవాసంలో భాగంగా పాండవులు ప్రజ్ఞాపూర్‌లో సంచరించినట్టు చరిత్రకారుల సమాచారం. పాండవులు అజ్ఞాతవాసంలో ద్రౌపతి కుంతీ పంచ పాండవులు కుటుంబ సభ్యులతో కలిసి అరణ్యావాసం చేస్తూ ఈ ప్రాంతంలోని ఊర చెరువు వద్దకు చేరుకున్నట్లు చరిత్రకారులు చెబుతుంటారు. గ్రామంలోని ఊర చెరువు కింద పార్థివేశ్వర దేవాలయం ఉంది. ఈ దేవాలయంలో అర్జునుడు మట్టితో శివ లింగాన్ని సృష్టించి పూజలు నిర్వహించి పార్థీవేశ్వర దేవాలయంగా నామ కరణం చేసినట్టు తెలుస్తుంది. గ్రామానికి ఆనుకొని ఉన్న పాండవుల మర్రి కింద వీరు సేదదీరినట్టు తెలుస్తుంది. దీంతో పాండవుల మర్రిగా ప్రత్యేకత సంతరించుకుంది. అప్పట్లో వర్షాలు సకాలంలో కురువని సమయంలో ప్రజలు పాండవుల మర్రిచెట్టు కింద పూజలు చేసి వండుకొని వనభోజనాలు నిర్వహించే వారిని తెలుసుంది. దాంతో వర్షాలు సమద్ధిగా కురుస్తాయని నేటికీ నానుడిగా ఉంది.



తదనంతరం ప్రతిజ్ఞ పురం పెగ్గేపురంగా మారి ప్రజ్ఞాపూర్ స్థిరపడింది. ప్రజ్ఞాపురం అనేది యూనిక్ పేరుగా నిలిచింది. దేశంలో ఇలాంటి పేరు ఏ గ్రామానికి లేదని తెలుస్తుంది..

గజ్వేల్ అభివృద్ధిపై మంత్రి చెరగని ముద్ర

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు నిలపడానికి రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్య వహిస్తున్న గజ్వేల్ నియోజవర్గానికి కావాల్సిన అభివృద్ధి ఫలాలను అందించడంలో మంత్రి హరీశ్‌రావు చెరగని ముద్ర వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన కోట్లాది రూపాయల అభివృద్ధి మంత్రి చేతుల మీదుగానే ప్రారంభం అయ్యాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ సూచ నలు సలహాలు పాటిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

నియోజకవర్గంలోని ఏడు ఉమ్మడి మండలాల్లో అభివృద్ధి శరవేగంగా జరుగుతుంది. నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు పలు సూచనలు సలహాలు అభివృద్ధి ప్రతిపాదనల విషయంలో మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు, ముఖ్యమంత్రి సహాయనిధి, రైతుబీమా, రైతువేదికలు, గ్రామ పంచాయతీలకు నిధుల కేటాయింపు మంత్రి చేతుల మీదుగా జరుగుతున్నది. అంతేగాకుండా అభివృద్ధి పనులపై జిల్లా ఉన్నత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ.. గజ్వేల్ అభివృద్ధిని ముందుకు తీసుకుపోతున్నారు. నిధులు, అభివృద్ధి పనులు కావాల్సిన వాటిని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకుపోయి వాటిని గజ్వేల్‌కి అమలు చేస్తున్నారు. ప్రతి అభివృద్ధి పనులు మంత్రి హరీశ్‌రావు పరిశీలిస్తూ నాణ్యతగా జరగాలని అధికారులకు సంబంధిత కాంట్రాక్టు కాంట్రాక్టర్లకు సూచిస్తారు. నియోజకవర్గ సామాన్య ప్రజలు కూడా మంత్రి కలుస్తూ వారి కష్ట సుఖాలను తెలుసుకొని ఆర్థిక సాయం అందిస్తున్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే రాష్ట్ర ముఖ్యమంత్రి కావడంతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండడం.. పాలనాపరంగా ఇబ్బందులు వచ్చే అవకాశం ఉన్నదని తెల్సుకుని.. గజ్వేల్ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి ద్వారా నియోజకవర్గంలో పనుల ప్రతిపాదనలకు కావాల్సిన నిధులు తెప్పించుకుంటున్నారు. మంత్రి పరిశీలన తర్వాత ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోయి.. వాటి పరిష్కారానికి





కృషి చేస్తున్నారు. క్షేత్రస్థాయి ప్రజాప్రతినిధి నుంచి జిల్లా స్థాయి ప్రజా ప్రతినిధివరకు స్థానికంగా కావలసిన అభివృద్ధి పని విషయంలో అభిప్రాయాలు తీసుకుంటూ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో కమ్యూనిటీహాలు, సామాజిక భవనాలు నిర్మాణాలకు కృషి చేస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు, పార్టీ కార్యకర్తలను నాయకులను మరోవైపు సమానంగా నియోజకవర్గంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా మంత్రి చూస్తున్నారు. అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు మంత్రి చేతుల మీదుగా ప్రారంభం అయ్యాయి. మంత్రి ద్వారా గజ్వేల్ అభి వృద్ధి విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చర్చించుకుంటారు. ఏది ఏమైనా గజ్వేల్ అభివృద్ధి విషయంలో మంత్రి చెరుగని ముద్ర వేసుకున్నారని చెప్పాలి.

ప్రజా ఉద్యమాలను బలోపేతం చేస్తాం

- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ -గజ్వేల్

సిద్దిపేట జిల్లాలో ప్రజా ఉద్యమాలను మరింతగా బలోపేతం చేస్తామని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్మికులు, కర్షకులను ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. సిద్దిపేట జిల్లాలో రోడ్లు, భవనాలు నిర్మించంగానే అభివృద్ధి కాదని.. ప్రజలకు మౌలి క సదుపాయాలు కల్పించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాల న్నారు. నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగిపోతున్నా.. ప్రభుత్వ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. సిద్దిపేట జిల్లాలో యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలు లేకపో వడంతో.. ఇతర ప్రాంతాలకు వెళ్లి జీవనోపాధి పొందుతున్నారన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు సాగిస్తామన్నారు.

గజవెల్లువే గజ్వేల్

- గతంలో గజములతో మోటా
- కల్పక వనంలో మల్కా బావి
- గజ్వేల్‌కు సుమారు 400 ఏండ్ల ఘన చరిత్ర



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గతంలో గజవెల్లిగా పేరుగాంచిన ప్రస్తుత గజ్వేల్ ఎన్నో వందల ఏండ్ల చరిత్రను కలిగి ఉంది. కులీకుతుబ్ షా పాలనలో మంత్రిగా పనిచేసిన మల్కి బరాముడు అనే వ్యక్తి గజ్వేల్‌తో ఉన్న సంబంధాలతో పూర్వమే ప్రాంతాభివద్ధికి అనేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గజ్వేల్, వర్గల్ మండలం మక్త గ్రామాల మధ్య ఉన్న బావిని తవ్వించారు. ఈ మల్కా బావిని కూలీలతో తవ్వించి వాడుకలోకి తీసుకువచ్చారు. ఈ బావిలో గజముల(ఏనుగు)లతో మోట కొట్టించి నీటిని బయటకు తీసినట్లు సమాచారం ఉంది. అంతేకాకుండా మల్కబావిని ఆనుకొని ఉన్న మక్త గ్రామాన్ని అక్కడ భూములను కులీకుతుబ్ షా దానం చేసినట్లు తెలిసింది. ఏనుగులతో మోట కొట్టించడం సాగు, తాగు నీటిని గజ్వేల్‌తో పాటు పరిసర ప్రాంతాలకు అందించేవారు. కాలక్రమేణ జరిగిన పరిణామాల్లో గజవెల్లువ నుండి గజ్వేల్‌గా అవతరించింది. ప్రస్తుతం ఈ ప్రాంతం అభివృద్ధిలో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచే స్థాయిలోకి వెళ్ళింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించడంతో సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేగా నిలబడి సీఎం అయ్యారు. దీంతో గజ్వేల్ అత్యంత విలువైన పట్టణంగా మారింది. బాగా ప్రస్తుతం ఉన్న అర్బన్ పార్కు 146 ఎకరాల్లో విస్తరించి ఉంది. నేడు అర్బన్ పార్కుగా రూపాంతరం చెందింది. గతంలో ఎలాంటి సౌకర్యాలకు నోచుకోని గజ్వేల్ వేల కోట్ల రూపాయలతో అత్యంత అభివృద్ధిని సాధించింది. గజ్వేల్ అంటే రాష్ట్రానికి తలమానికంగా నిలిచింది. ఇతర రాష్ట్రాల అధికారులు నాయకులు గజ్వేల్ అభివృద్ధిని చూసే విధంగా తయారయింది. అభివృద్ధిలో గజ్వేల్ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచింది.

అభివృద్ధే ధ్యేయంగా పనులు

నవతెలంగాణ-తూప్రాన్‌రూరల్(మనోహరాబాద్)



తూప్రాన్ మున్సిపల్‌లో అభివృద్దే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్టు తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. మున్సిపల్ అభివృద్ధిపై పలు విషయాలను కమిషనర్ వివరించారు.

తూప్రాన్ మున్సిపల్ నూతనంగా ఏర్పడింది. కాగా మున్సిపల్‌లో అభివృద్ధి పనుల ను వేగవంతంగా పూర్తి నాణ్యతతో చేపడుతున్నట్టు తెలిపారు. మున్సివ ల్‌కు పలు అభివృద్ధి పనుల కోసం రూ.44 కోట్ల 23 లక్షల 94 వేల రూపాయల నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులతో తూప్రాన్ పట్టణంలో 95 రకాల పనులను చేపట్టి పట్టణాన్ని అత్యంత సుందరంగా తీర్చిది ద్దుతున్నట్టు తెలిపారు. మున్సిపల్‌కు ఎస్‌సిఎస్‌పి కింద రూ.76 లక్షలు మంజూరు కాగా అందులో 14 పనులు సాంక్షన్ అయ్యాయని.. పనులు పూర్తిగా కొనసాగుతున్నాయన్నారు. అలాగే 14వ ఆర్థిక సంఘం నిధుల ద్వా రా రూ.137.01 లక్షలు మంజూరు కాగా దానిలో 13 పనులు మంజూరయ్యాన్నారు. అందులో రూ.35.71 లక్షల ఎస్టిమేట్ కాగా అందులో 11 పనులు పూర్తి అయ్యాయని ఇంకా రెండు పనులు కొనసాగుతున్నట్టు తెలిపారు. 15 ఆర్థిక సంఘం పట్టణ ప్రగతి ద్వారా రూ.280.46 లక్షలు మంజూరు కాగా దాంట్లో 30 రకాల పనులు మంజూరయ్యాయని రూ.216.25 కోట్ల పనులకు ఎస్టిమేషన్ చేయడం జరిగిందని అందులో 24 రకాల పనులు పూర్తికాగా 1 పని కొనసాగుత్ఉండగా మరో 5 రకాల పనులు పెండింగ్‌లో ఉన్నట్టు తెలిపారు. గడ ప్రత్యేక అధికారి నిధుల నుండి 3905.47 లక్షల నిధులు మంజూరు కాగా దాంట్లో 38 రకాల పనులు మంజూరయ్యాయని వాటిలో నుండి 1909.65 లక్షల పనులకు ఎస్టిమేషన్ కాగా 16 రకాల పనులు పూర్తికాగా 22 రకాల పనులు కొనసాగ ుతున్నట్టు తెలిపారు. అలాగే స్వచ్ఛ సర్వేక్షన్ ద్వార 25 లోలు మంజూరయ్యాయని కమీషనర్ మోహన్ తెలిపారు. వచ్చిన నిధులతో తూప్రాన్ మున్సిపల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. తూప్రాన్ మున్సిపల్‌కు 2014 నుండి ప్రభుత్వం నుండి విడు దలైన నిధులతో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు హరితహారం బృహత్ కార్యక్రమం ద్వారా పట్టణంలో రూ.15.18 లక్షలు వెచ్చించి 4 నర్సరీలు, 8 పట్టణ ప్రకృతి వనాలు, 1 పార్క్, 8 కిలో మీటర్ల మేర రోడ్డుకు ఇరు వైపులా అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టి పట్టణాన్ని హరిత పట్టణంగా సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.

యువతకు ఆదర్శంగా జుబేర్ పాషా

- గూగుల్ టు పాలిటిక్స్
- తండ్రి మార్గంలో పయనిస్తూ.. నిత్యం సమాజ సేవలో



'గూగుల్ సంస్థలో లక్షలో ఉన్న ఉద్యోగం వదిలి.. సమాజ సేవకు బయల్దేరాడు. అతి తక్కువ కాలంలోనే బీఆర్ఎస్ యువత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమి తులై.. ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపడు తున్నాడు. ప్రజా సేవలోనే నిజమైన సంతృప్తి ఉన్నదని ముందుకు సాగు తున్నాడు. తండ్రి నుంచి వచ్చిన రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుని.. ప్రజా సేవలో తండ్రిని మించి కష్టపడుతు న్నాడు.' ఆయనే బీఆర్ఎస్ యువత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జుబేర్ పాషా.



నవతెలంగాణ-ములుగు

గజ్వేల్ నియోజకవర్గంలోని ములుగు మండలానికి చెందిన బీఆర్ఎస్ యువనేత, ఏజెడ్ ఫౌండేషన్ చైర్మెన్ జూబేర్ పాషా.. వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మెన్ మహమ్మద్ జహంగీర్ తనయుడు. అయితే జహంగీర్ సీఎం కేసీఆర్‌కు మిత్రువడంతో.. జూబేర్ పాషాకి చిన్ననాటి నుంచే రాజకీయ ఆసక్తి ఉండేది. కానీ 2010లో ఆయన బీటెక్ పూర్తి చేసి.. 2010 నుంచి 2014 వరకు గూగుల్ కంపనీలో ఉద్యోగం చేశాడు. అక్కడ రూ.2 లక్షల వరకు వేతనం తీసుకున్నారు. అటు ఉద్యోగం చేస్తూనే.. ఇటు స్వరాష్ట్రం కోసం జరుగుతున్న ఉద్యమంలోనూ పాల్గొన్నాడు. 2011లో జరిగిన మిలియన్ మార్చ్‌లో పాల్గొని స్ఫూర్తి పొందాడు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక ముఖ్య మంత్రిగా సీఎం కేసీఆర్ పదవీ బాధ్యతులు చేపట్టగా.. తెలంగాణ ఉద్యమాన్ని, సీఎం కేసీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకొని.. రాజకీయాలలోకి రావాలని జుబేర్ పాషా నిర్ణ యించు కున్నారు. అప్పటినుండి రాజకీయాలను అర్థం చేసుకొని ప్రజలకు తనవంతు సేవ చేస్తూ వస్తున్నారు. 2014 నుంచి పూర్తిస్థాయి రాజకీయాల్లో అడుగు పెట్టారు. మంత్రి తన్నీరు హరీశ్‌రావును ఆదర్శంగా తీసుకొని.. ఆయనతో కలిసి అనేక కార్యక్రమాలలో పాలు పంచుకున్నారు. అప్పటి నుండి నేటివరకు దినదినాభివృద్ధి చెందుతూ రాజకీయంగా, సామాజికంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ములుగు మండలంతో పాటు నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో పలు కమిటీ హాల్స్ భవనాలతో పాటు.. సంక్షేమ పథకాలను లబ్దిదారులకు మంత్రి హరీశ్ రావు చేతుల మీదుగా ఇప్పించారు. ప్రస్తుత పరిస్థి తులలో యువత ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉన్నదని తరచూ చెబుతుంటారు. రాజకీయంగా సామాజికంగా యువత చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో దూసుకెల్తున్నదని ఇందులో యువత భాగస్వామ్యం కావాలన్నారు. క్రీడా రంగాల్లో యువత చొరవ అవసరవన్నారు. అందులో భాగంగానే సీఎం కేసిఆర్, మంత్రి హరీశ్‌రావు చొరవతో ములుగు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో క్రీడా మైదానం కోసం స్థలం ఎంపిక చేసినట్టు తెలిపారు. ఇది పూర్తయితే రాష్ట్ర స్థాయిలో ఇక్కడ క్రీడా హబ్ ఏర్పడనుందన్నారు.



ఆర్థిక సాయంతో ఆపన్నహస్తం..

నియోజకవర్గంలోని నిరుపేద ఆడపిల్లలకు, అనాథలకు, బాధిత కుటుంబాలకు ఏజెడ్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ఆడపిల్లల పెండ్లిళ్లకు అన్నయ్యగా తనవంతు చేయూతను అందిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా చాలా మందికి లబ్ది పొందుతుండడంతో పాటు.. అనేక మంది బాధితులు ఫౌండేషన్‌ను ఆశ్రయిస్తున్నారు .

కరోనా కష్ట కాలంలోనూ అభయ హస్తం

కరోన కష్ట సమయంలో ప్రజలను ఆదుకోవాలన్న సంకల్పంతో నియోజక వర్గం య వానిటీగా ప్రజలకు నిత్యవసర సరుకులను విరివిగా అందజేశారు. ఈ కార్యక్రమం ఏజెడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరంతరం కొనసాగింది. మండలాల వారీగా గ్రామ గ్రామాన ప్రజలకు కావాల్సిన నిత్యవసర సరు కులు, మందులు, మాస్కులు సానిటైజర్‌లు అందజేశారు. ఈ కార్యక్రమం ప్రజల్లో మనోధైర్యాన్ని నింపగలిగింది.

మానవత్వం చాటుకున్న జూబేర్ పాషా..

మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామంలో ఏడాది క్రితం ఓ మహిళ బిడ్డకు జన్మనిచ్చి.. అనారోగ్యంతో ఆమె మృతి చెందింది. బాధ్యత మరిచిన ఆమె భర్త.. ఆ పసికందును వదిలేసి వెళ్లిపోయాడు. అనాథైన ఆ చిన్నారికి ఏజెడ్ ఫౌండే షన్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ నాయకులు మహమ్మద్ జూబేర్ పాషా అండగా నిలిచారు. నేనున్నాను అంటూ అక్కున చేర్చుకున్నారు. ఆ పసికందును వారి బంధువుల వద్ద ఉంచి అన్నీ తానై ఆర్థికంగా ఆదుకుంటున్నారు. ఆ చిన్నారి మొదటి సంవత్సర వేడుకలను ఇటీవలే ఘనంగా నిర్వహించారు. ఈ సంఘటనతో జూబేర్ పాషా అందరి మన్ననలను పొందారు.

సీఎం కేసీఆర్‌తో చెరగని అనుబంధం..



సిద్దిపేట కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుతో మహమ్మద్ జహంగీర్‌కు స్నేహం ఏర్పడింది. కేసీఆర్ సీఎం అయిన తరువాత కూడా ఈ స్నేహం కొనసాగింది. పలు సందర్భాల్లో జహాంగీర్‌తో తన విద్యార్థి జ్ఞాపకాలను సీఎం కేసీఆర్ నేటికీ గుర్తు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ తన వ్యవసాయ క్షేత్ర భాధ్యతలను జహాంగీర్‌కు అప్పగించారు. కాగా వ్యవసాయంలో తనకున్న అనుభవంతో పలు రకాల పంటలు వేసి సీఎంతో మన్ననలు పొందారు. ఈ క్రమంలోనే రాజకీయంగా కూడా తన మిత్రుడు జహాంగీర్‌కు పదవి ఇవ్వాలన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక మొట్ట మొదటి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా జహాంగీర్‌ను నియంచారు. దీంతో పాటు సీఎం హెూదాలో కేసిఆర్ వంటిమామిడి మార్కెట్‌ను సందర్శించారు. మార్కెట్ కమిటీ ఆధునీకరణ కోసం సీఎం నిధులు కేటాయించారు. సీఎం తనకందించిన భాధ్యతలను నిర్వర్తిస్తూ మార్కెట్ యార్డ్‌ను తీర్చి దిద్దారు. దీంతో మూడు ధపాలుగా మార్కెట్ కమిటీ చైర్మెన్ భాద్యతలను చేపట్టారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వివిధస్థాయి నాయకులతో సత్సంబందాలున్నాయి. ఒకవైపు వ్యవసాయ క్షేత్రం అభివృద్ధి పనులను చూస్తూనే చైర్మెన్ స్థాయిలో ఇక్కడి పనులను సమీక్షించారు. నియోజక వర్గ అభివృద్ధిలో, సమీక్షలో జహాంగీర్ పాత్ర ఉంది. అందరినీ కల్పుకునిపోవడంలో జహాంగీర్ ప్రత్యేకత కనబరుస్తారు.



హరీశన్నతో.. ఆత్మీయ పలకరింపు

ఏజెడ్ ఫౌండేషన్ ద్వారా టోర్నమెంట్స్

నియోజకవర్గంలో సొంత ఖర్చులతో ఏజెడ్ ఫౌండేషన్ ద్వారా యువతకు టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. ఇందుకు టోర్నమెంట్‌కు కావాల్సిన సామగ్రి, నిర్వహణా ఖర్చులు ఫౌండేషన్ ద్వారా అందజేస్తున్నారు. గెలుపొందిన జట్లకు చైర్మెన్ జూబేర్ పాషా ట్రోఫీ అందజేశారు. ఇటీవలనే జిల్లా స్తాయి మహిళా, పురుషుల కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జూబేర్ పాషా మాట్లాడుతూ.. మహిళలు, పురుషులు ఆటల పోటీలలో విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. క్రీడలు మానసికొల్లసానికి ,ఆరోగ్యవంతానికి దోహదపడుతాయని, శరీర దారుడ్యాం పెంపొందుతుందన్నారు.



మొక్కలు నాటి.. పచ్చదనం పెంచి








జిమ్ పరిసరాల క్లీన్

నవతెలంగాణ- దుబ్బాక

ఈనెల 28 న నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన 'ఓపెన్ జిమ్ ఇలా... వ్యాయామం చేసేదెలా ?' అన్న కథనానికి మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,4 వ వార్డ్ కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్ స్పందించారు. సోమవారం ఉదయం కమిషనర్ గణేష్ రెడ్డి కౌన్సిలర్ శ్రీనివాస్ దగ్గరుండి 4 వ వార్డులోని ఓపెన్ జిమ్ చుట్టుపక్కల పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు ,గడ్డిని తొలగించారు.సమస్యను వెలుగులోకి తెచ్చిన నవ తెలంగాణ దినపత్రికను చదివి వెంటనే స్పందించి పరిష్కరించిన కౌన్సిలర్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి లను దుంపలపల్లి ప్రజలు, స్థానికులు భినందించారు.

పోటీకి మేం సిద్ధం

- అభ్యర్థులను మార్చాలి • ప్రకటించిన అభ్యర్థికి హాకరించం • ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటం
- బుజ్జగింపులకు లొంగని ఆశావహులు • బీఆర్ఎస్‌లో తిరుగుబాట్లు తప్పదా?
- నీలం మధు, పట్నం మాణిక్యం, పులిమామిడి రాజు, ఢిల్లీ వసంత్, రమేష్, మైనంపల్లి రోహిత్‌లకు ప్రజల్లో పట్టుండటంతో అభ్యర్థులకు టెన్షన్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'ప్రకటించిన అభ్యర్థుల్ని మార్చాల్సిందే. మాకు టికెట్ ఇవ్వాల్సిందే. లేదంటే పోటీ చేయక తప్పదు. మా శక్తేంటో ప్రజాక్షేత్రంలో చూపిస్తం. ప్రజలకు సేవల చేసేటోళ్లం. బుజ్జగింపులకు తలూపేదిలేదు. నిరంతరం ప్రజల్ని అంటిపెట్టుకుని సేవచేస్తున్నం. మమ్ముల్ని విస్మరిస్తే ఎలా..? ఏకపక్షంగా అభ్యర్థుల్ని ప్రకటించడం సరైందికాదు' ఇవీ బీఆర్ఎస్‌లో టికెట్ ఆశించి భంగపడ్డ ఆశావాహుల రోజువారి ప్రకటనలు, వ్యాఖ్యలు. బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా వెలువడిన రోజు నుంచే అవకాశం రాని ఆశావాహుల అనుచరులు అసమ్మతిని వెల్లగక్కారు. ఆ తర్వాత టికెట్ మాకెందుకియ్యలేదంటూ ఏకంగా లీడర్లే నోరువిప్పడం ఆరంభమైంది. ప్రస్తుం ఏకంగా రోడ్లెక్కి ప్రత్యేక సమావేశాలు, సమాలోచనలకు సిద్ధమయ్యారు. ఎన్నికల్లో పోటీ చేయడం అనివార్యమంటూ హెచ్చరిస్తున్నారు. టికెట్ వచ్చిన ఉమ్మడి మెదక్ జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థుల్ని ప్రకటించారు. వీటిల్లో సగం సీట్ల వరకు ఆశావాహుల సంఖ్య అధికంగా ఉండడంతో అసమ్మతి సెగలు రగులుతున్నాయి. టికెట్ వస్తుందన్న గట్టి నమ్మకంతో ఉన్న పలువురు నాయకులు తిరుగుబాటు జెండా ఎగరేసేందుకు సిద్ధమవుతున్నారు. గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్, నారాయణఖేడ్‌లో తప్ప ఆరు నియోజకవర్గాల్లో అసమ్మతీయులు లొల్లీలు నడుస్తున్నాయి. పటాన్‌చెరు, సంగారెడ్డిలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు ముఖ్యమైన నాయకులు టికెట్ ఆశించినా ఫలితం దక్కలేదు. దీంతో ఆ సామాజిక వర్గమంతా బీఆర్ఎస్ పట్ల అసమ్మతిని వెలిబుచ్చుతున్నారు. ఎస్సీ రిజర్వుడు స్థానాలైన జహీరాబాద్, అందోల్‌లోనూ టికెట్ రాకపోయే సరికి ప్రకటించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారు. మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో మైనంపల్లి రోహిత్ టికెట్ ఆశించి పనిచేసినా గుర్తించలేదని ఏకంగా మంత్రి హరీశ్‌రావుపై తీవ్రమైన విమర్శలు చేశారు.

పోటీ ఖాయం... పార్టీ ఏదనే అస్పష్టం

బీఆర్ఎస్ నుంచి టికెట్ ఆశించిన పలువురు నాయకులు వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయమని ప్రకటిస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి టికెట్ ఇస్తే సరిలేదంటే స్వతంత్ర లేదంటే మరో పార్టీ తరపున పోటీ చేయడం మాత్రం జరుగుతందని స్పష్టం చేస్తున్నారు. పటాన్‌చెరు నియోకవర్గంలో చిట్కూల్ ఏకగ్రీవ సర్పంచ్‌గా ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులుగా బీఆర్ఎస్ నాయకుడుగా ఉన్న నీలం మధు మద్దతుదారులు రోజుకో రూపంలో అసమ్మతిని వెలిబుచ్చుతున్నారు. నీలం మధుకే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకోలు, ధర్నాలు చేశారు. ప్రత్యేక సమావేశాలు జరిపి నీలం మధన్నకు అండగా ఉంటామని ప్రకటించారు. కొందరు పెద్దలు తమ ఆశిస్సులుంటాయని, అవస రమైన ఆర్థికంగా తోడుంటామని బహిరంగంగా ప్రకటించారు. ఓ మహిళ తన వంతుగా మధన్న గెలుపు కోసం లక్ష విరాళం ఇస్తు న్నానంటూ అంజేసింది. నీలం మధు ఎన్నికల్లో ప్రజల అండతో పోటీ చేయడం ఖాయమని చెబుతూ వస్తున్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో పట్నం మాణిక్యం, పులిమామిడి రాజులు కూడా టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించారు. పట్నం మాణిక్యం పౌండేషన్ పేరిట ఒకరు, పీఎంఆర్ పౌండేషన్ పేరిట ఇంకొకరు సేవా కార్యక్రమాలు చేస్తూ వచ్చారు. ఊరూరా తిరుగుతూ ఆర్థిక సహాయసహకారాలందించారు. తీరా టికెట్ రాలేదు. అయినా వెనక్కు తగ్గేది లేదన్నట్లుగా పోటీ చేస్తామంటూ ప్రకటిస్తున్నారు. చింత ప్రభాకర్‌కు ఆరోగ్యం బాగలేనందున అభ్యర్థిత్వాన్ని మార్చాలని పట్నం మాణిక్యం మీడియాతో మాట్లాడుతూ తాను పోటీ చేయడం అనివార్యమని ప్రకటించారు.

ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాల్లోనూ తిరుగుబాట్లు

ఎస్సీ రిజర్వుడు స్థానాలైన జహీరాబాద్, అందోల్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేలనే అభ్యర్థులుగా ప్రకటించారు. దీంతో టికెట్ వస్తుందని ఆశపడిన పలువురు నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జహీరాబాద్‌లో ఢిల్లీ వసంత్ ఇటీవలే బీఆర్ఎస్‌లో చేరారు. టికెట్ వస్తుందన్న ఆశతోనే ఆయన పార్టీలో చేరినట్లు ప్రచారం సాగింది. పార్టీలో చేరిన కొద్దిరోజులకే ప్రకటించిన తొలి జాబితాలో సిట్టింగ్‌లకే మళ్లీ అవకాశం ఇచ్చారు. దీంతో ఢిల్లీ వసంత్ నిరాశకు గురైనట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధం అవుతున్నారంటున్నారు. మరో పక్క కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నరోత్తం కూడా టికెట్ ఆశించారు. టికెట్ రానందున ఆయనకు ఎస్సీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి ఇచ్చేట్లుగా ఒప్పించినట్లు సమాచారం. మరో పక్క కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న ఎర్రోళ్ల శ్రీనివాస్ కూడా తన అనుచరులతో నియోజకవర్గంలో హల్‌చల్ చేస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే పట్ల వ్యతిరేకత ఉన్నందున అదునుగా చూసి టికెట్ రాబట్టేం దుకు ఎర్రోళ్ల పావులు కదుపుతున్నట్లు ప్రచారం సాగుతోంది.

మెదక్, నర్సాపూర్‌లో మైనంపల్లి లొల్లి

మెదక్ టికెట్ ఆశించిన మైనంపల్లి రోహిత్ అనుచరులు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఉన్నారు. మైనంపల్లి కుటుంబం ఇంకా ఏ పార్టీలోకి వెళ్లకపోయినా బీఆర్ఎస్‌కు మాత్రం దూరమైనట్లేనని చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయమని రోహిత్ గ్రూపు రోజు ప్రచారం చేస్తుంది. కొందరేమో కాంగ్రెస్ టికెట్ ఇస్తుందని చెబుతుండగా మరి కొందరేమో బీఆర్ఎస్ నుంచి నర్సాపూర్ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. మైనంపల్లి హనుమంతారావు కాస్త మెత్తబడినందున ఏమైనా జరగొచ్చంటున్నారు. నర్సాపూర్‌లో టికెట్ పెండింగ్‌లో పెట్టినా మదన్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి గ్రూపుల మధ్య రోజూ లొల్లి జరుగుతునే ఉంది. సునీతకు ఎమ్మెల్సీ ఇచ్చి ఉప ముఖ్యమంత్రిని చేసినా నాకు అభ్యంతరం లేదని, నర్సాపూర్ టికెట్ మాత్రం తనకే కావాలని మదన్‌రెడ్డి కోరుతున్నారు. అంటే ఆయన పోటీ చేయడం ఖాయమన్నట్లుగా అనుచరులు చెబుతున్నారు. బీఆర్ఎస్ టికెట్ సునీతకు వస్తే మదన్‌రెడ్డి ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారనేది చూడాలి. మదన్‌రెడ్డికి ఇస్తే సునీతారెడ్డి కూడా పోటీ చేయవచ్చంటున్నారు.





కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా..

ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వామపక్షవాదులు, లౌకికవాదులు ఐక్య ఉద్యమాలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు తెలిపారు. సోమవారం సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతన శిక్షణ తరగతులను చుక్క రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం దేశంలో మతం పేరుతో మరోసారి అధికారంలోకి రావాలని తీవ్ర ప్రయత్నం చేస్తోందన్నారు. అందులో భాగంగానే హిందూ దేశం, హిందూ మతం, హిందువాదిగా ఉండాలంటూ దేశంలో ఒకే మతం ఉండడం కోసం ఇతర మతాల పైన ఆధిపత్యం చేస్తూ ప్రజల మధ్య చీలికలు తెస్తోందన్నారు. ముస్లిం, క్రిస్టియన్ ఈ దేశస్తులు కారని, పరదేశిస్తులని ఈ దేశంలో ఉండాలంటే హిందువుగా ఉండాలని, పరమతంలో ఉన్న వారందరూ హిందూ మతంలోకి రావాలని లేదంటే ఈ దేశం నుండి వెళ్లిపోవాలని కుట్రలు పన్నుతుందని తెలిపారు. అందులో భాగంగానే మణిపూర్ రాష్ట్రంలో మైథిలకు నాగాలకు మధ్య వైరుధ్యం సృష్టించి హింసను ప్రేరేపించిందన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం రాజ్యాంగానికిలోబడి అన్ని మతాలను అన్ని కులాలను ఒకే తరహాలో చూడాల్సింది పోయి పనిగట్టుకొని మతోన్మాదాన్ని ప్రేరేపించే విధంగా చేయడం అత్యంత ఫాసిస్టు ధోరణికి నిదర్శనమన్నారు. రానున్న కాలంలో ఇలాంటి పాసిస్టు దోరణులు కలిగిన బిజెపి ప్రభుత్వాన్ని బొంద పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు పోగొట్టి అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రగల్భాలు పలికి నేటికీ 9 సంవత్సరాలు పూర్తవుతున్న ఏ ఒక్కరికి ఉద్యోగం ఇవ్వలేదని తెలిపారు. పరిశ్రమలన్నీ మూతపడి ఉన్న ఉద్యోగాలు పోయి లక్షలాదిమంది రోడ్డు మీద పడితే వారిని ఆదుకోవడానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని చెప్పారు. అందుకు ప్రత్యామ్నాయ మార్గాలు కూడా చూపలేదని అన్నారు. పెట్టుబడుదారులు దివాలా తీశారని లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేశారని తెలిపారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే ప్రభుత్వమే తప్ప పేదవాడికి ఉపాధి, ఉద్యోగం కల్పించే పరిస్థితులు లేదన్నారు. మరోవైపు పేదవాడిపై మరిన్ని భారాలు వేసేందుకు ప్రభుత్వ రంగ సంస్థలైన బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, రైల్వే, బ్యాంకింగ్ రంగం, రైల్వే రంగంను అప్పనంగా ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అప్పగించిందని తెలిపారు. పంద్రాగస్టు రోజున ఎర్రకోటపై జెండా ఎగరవేయాలన్నా రూ.పది లక్షలు చెల్లించే దీనస్థితికి తీసుకెళ్లింది ఈ ప్రభుత్వమని తెలిపారు. ఇప్పటికైనా ఈ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో వాపక్షవాదులు, ప్రజాస్వామిక, లౌకికవాదులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మొదటి రోజు క్లాసుల్లో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. 'అంతర్జాతీయ - జాతీయ పరిణామాలపై' సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ బోధించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుకాముని గోపాల స్వామి, దాసరి కళావతి,శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డుపర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, బద్దిపడగ కృష్ణారెడ్డి,ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, సనాది భాస్కర్, టీ.యాదగిరి, అమ్ముల బాల్ నర్సు, తిప్పారపు శ్రీనివాసు,దాసరి ప్రశాంత్,అత్తిని శారద, సింగిరెడ్డి నవీన, సర్పంచులుచెరుకు రమణారెడ్డి,తాడూరి రవీందర్, రుద్రారం ఎంపీటీసీ కాముని మంజులత, శాఖ కార్యదర్శిలు, మండల కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల జిల్లా నాయకులు పాల్గొన్నారు.



బీజేపీలో నేటికీ కులవివక్ష

- అమిత్‌షా నా శాలువా తిరస్కరించినందుకే పార్టీని వీడిన
- చక్కెర పరిశ్రమలు కొనుగోలు చేసిన రైతులకు న్యాయం చేస్తా
- నాపై అవినీతిని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా
- జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి ఏ.చంద్రశేఖర్

నవతెలంగాణ జహీరాబాద్

'బీజేపీ జాతీయ పార్టీ అయినప్పటికీ ఆ పార్టీలో నేటికీ కులవివక్షత కొనసాగుతోంది. వికారాబాద్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా నాతో శాలువా వేయించుకోకపోవడంతో మనస్థాపానికి గురయ్యాను. దీంతో బీజేపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరాను' అని మాజీ మంత్రి, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఏ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కోహీర్ మండలంలోని ఆయన స్వగ్రామం రాజినెల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన చంద్రశేఖర్ మాట్లాడారు. అన్ని వర్గాలను సమానంగా అభివృద్ధి చేసినందుకే ఐదుసార్లు ఎమ్మెల్యేగా వికారాబాద్ ప్రజలు తనను ఎన్నుకున్నారని తెలిపారు. ఇందులో రెండుసార్లు మంత్రిగా పని చేశానని తెలిపారు. బీజేపీలో ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటికీ తాను దళితులైనందువల్లనే అడుగడుగునా వివక్షత కొనసాగుతూ ఉండేదని, వివక్షతను భరించలేకపోయానని అన్నారు. 'వికారాబాద్‌లో ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే మైనారిటీలకు ఇస్తున్న నాలుగు శాతం రిజర్వేషన్లు ఎత్తివేస్తామని ప్రకటించారు. ఆ మాట నా కళ్లల్లో నీళ్లు తెప్పించింది' అని అన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి నీళ్లు, రోడ్లు, పాఠశాలలు నిర్మించి సమస్యలు లేని నియోజకవర్గంగా తయారు చేశానని అన్నారు. తాను 25 సంవత్సరాల్లో ఎమ్మెల్యేగా ఎన్నుకొని శాసనసభకు పంపించిన ఘనత వికారాబాద్ ప్రజలకు దక్కుతుందని తెలిపారు. తాను మంత్రిగా ఎంతో బలమైన శాఖలను నిర్వహించినప్పటికీ ఎక్కడా తనపై మచ్చ పడలేదని తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలో అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమన్నారు. ట్రైడెంట్ చక్కెర పరిశ్రమను నేడో రేపు విక్రయించేందుకు ప్రణాళిక తయారు చేశారని, తాను పరిశ్రమను కొనుగోలు చేసి స్థానిక రైతులను ఆదుకుంటానని తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. వాటన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ధరణి పేరుమీద కేసీఆర్ కుటుంబం చేసిన కబ్జాలన్నింటిపై విచారణ జపించి, వాటన్నింటినీ పేదలకు పంచుతామని అన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ భూములు అన్నింటినీ నిరుపేదలైన అర్హులకు పంచిన ఘనత తనకే దక్కుతుందని తెలిపారు. ఆ చరిత్రను జహీరాబాద్‌లో కూడా సృష్టిస్తానని అన్నారు. తన కుటుంబ సభ్యులతో భేటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తే భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. త్వరలోనే జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తన గెలుపు కోసం కృషి చేస్తారో... పార్టీని నమ్ముకుంటారో అలాంటి వారి సంక్షేమానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని వక్ఫ్ భూములను, దళితుల అసైన్మెంట్ భూములను ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. తాను పార్టీలో చేరబోయే ముందు రేవంత్ రెడ్డితో పెట్టిన ప్రథమ కండిషన్ ఒకటే అసైన్మెంట్ భూములు అన్నింటినీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం పట్టా భూములుగా గుర్తించి వాటిని సాగు చేసుకుంటున్న వారికి అన్ని విధాలా హక్కులు కల్పించాలని డిమాండ్ పెట్టాను అన్నారు. ఆ డిమాండ్‌ను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చేందుకు రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం హామీ ఇచ్చిందని తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రిగా గీతారెడ్డి చేసిన కృషి ఎనలేనిదని తెలిపారు. గీతారెడ్డికి రాజ్యసభ సీటు ఇప్పించేందుకు తాను కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో ఒప్పందం కుదిరించుకోవడం జరిగిందని తెలిపారు. కోహీర్ మండలంలోని దర్గా, బడంపేట్ రాచర్ల స్వామి మందిరం, మెథడిస్ట్ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సర్వమత గురువులతో ఆశీర్వాదం తీసుకున్నారు. రాజినెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆయన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. సమావేశంలో నియోజకవర్గంలోని ఎంపీపీలు, గిరిధర్ రెడ్డి, మాధవి, రాందాస్ ,నాగ్ శెట్టి రాథోడ్ ,కాజా మియా, శ్రీనివాస్ రెడ్డి ,రామ్ లింగారెడ్డి, మహమ్మద్ మక్సూద్, మహమ్మద్ ముబీన్, నరసింహారెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి, జడ్పిటిసిలు సర్పంచులు ఎంపీటీసీలు తోపాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల్లో పుట్టుకొచ్చిన జోష్

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జహీరాబాద్ నియోజకవర్గం లోని కోహీర్ మండలానికి మొట్టమొదటిసారి వచ్చిన డాక్టర్ ఏ చంద్రశేఖర్ ను కవేలి చౌరస్తా నుండి భారీ గజమాలతో ఊరేగింపుగా కోహీర్ పట్టణం వరకూ తరలించారు. అడుగడుగునా హారతి పలికారు. బాలసంచా పేల్చి పూలమాలలు శాలువాలతో సన్మానం చేసి పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు.





భూకబ్జాలను నిరూపిస్తే ప్రాణ త్యాగానికి సిద్ధం

నవతెలంగాణ-చేర్యాల

తాను భూ కబ్జాలకు పాల్పడినట్లు నిరూపిస్తే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. చేర్యాల మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ భూ కబ్జా లకు పాల్పడినట్లు తనపై ఆరోపణలు చేస్తున్న విపక్షాలు, ఆ ఆరోపణలు నిరూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ప్రతి పక్షాలతో పాటు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డిపై ఆసక్తి కర వ్యాఖ్యలు చేశారు.పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులను డబ్బులతో కొనుగోలు చేస్తూ పార్టీని మలినం చేస్తున్నారని ఘాటు విమర్శలు చేశారు.డబ్బు సంచులతో నియోజకవర్గంలోని క్యాడర్ ను పల్లా రాజేశ్వర్ రెడ్డి అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ బాగు కోసం సిఎం కేసీఆర్ అందరినీ ఏకం చేసి పార్టీలోకి తీసుకుంటే వారిని కుక్కలు, నక్కలు అని అవమా నపరిచారని,పల్లా మాటలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని, రాజేశ్వర్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్వయంగా జనగామ కౌన్సిలర్ దొడ్డి కొమురయ్య వారసుడికి కాలేజీలో సిట్ ఇవ్వమంటే ఇవ్వని నువ్వు జనగామ నియోజకవర్గంలో ప్రజా సేవ ఏం చేస్తావంటూ నిలదీశారు. తెలంగాణ ఉద్యమంలో నీ పాత్ర ఏమిటో చెప్పాలని,ఉద్యమంలో మా పైన ఎన్నో కేసులు ఉన్నాయని మరి నిపైన ఎన్ని కేసులు ఉన్నాయో చెప్పాలన్నారు.తాను ఎక్కడైనా భూ కబ్జాలకు పాల్పడినట్లు నిరూపిస్తే ప్రాణత్యాగానికి సిద్ధం అంటూనే సీఎం కేసీఆర్ ప్రజలకు సేవ చేయడం నేర్పారు కాని, భూ కబ్జాలు నేర్పలేదన్నారు.కేసీఆర్ సైనికుడుగా చెప్తున్న కబ్జా ఎక్కడ చేశానో నిరూపించాలని ప్రతిపక్షాలకు ఎమ్మెల్యే సవాల్ విసిరారు.లేని పక్షంలో ప్రతిపక్షాల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు.అంతకు ముందు ఇటీవల ఎమ్మెల్యే సహకారంతో డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మండల కేంద్రంలోని ఓ గార్డెన్ లో లర్నింగ్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉల్లంపల్లి కరుణాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం, వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, కొమురవెల్లి మండల అధ్యక్షులు గీసా బిక్షపతి, మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్,దూలి మిట్ట మండల అధ్యక్షుడు మంద యాదగిరి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నర్సయ్య, వీరన్న పేట సర్పంచ్ కొండపాక బిక్షపతి, మున్సిపల్ కౌన్సిలర్లు మంగోలు చంటి,ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీశ్, బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే

- ఖమ్మం సభకు మేం అడిగితే ఒక్క బస్సయినా ఇవ్వలేదు
- అమిత్ షా సభకు వెయ్యి బస్సులు ఎలా ఇచ్చారు
- టీపీసీసీ ప్రచార కమిటీ కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవ తెలంగాణ మిరుదొడ్డి



బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటేనని టీపీసీసీ ప్రచార కమిటీ కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా అక్బర్ పేట భూంపల్లి మండలంలో 100వ రోజుకు చేరుకున్న పాదయాత్ర సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో కాంగ్రెస్ సభ కోసం తాము 2 వేల బస్సులు కావాలని ప్రభుత్వాన్ని అడిగితే ఒక్క బస్సు కూడా ఇవ్వలేదని అన్నారు కానీ ఇప్పుడు ఖమ్మంలో అమిత్ షా సభకు వెయ్యి బస్సులకు అనుమతి ఇవ్వడంలో అంతర్యం ఏమిటని పొంగులేటి ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్లను బొందపెట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఎన్నికలకు రాబోతోందని, అలాంటి వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. మాజీమంత్రి చెరుకు ముత్యాల రెడ్డి ఆయంలోనే గ్రామాలన్నీ అభివృద్ధి చెందాయని అన్నారు కూడా వెళ్లి వాగు లో ప్రతి గ్రామానికి ఒక చెక్ డాం నిర్మాణాన్ని చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం కు దక్కిందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్ గౌడ్ బాణాసగౌడ్ మద్దెల రాజేశం తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర సృష్టించిన కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్

నవతెలంగాణ-మర్కుక్



కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ చరిత్ర సృష్టించిందని కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం నవతెలంగాణతో మాట్లాడుతూ దేశంలోని అణగారిన వర్గాలకు హక్కులతో పాటు సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కుతుందన్నారు.ప్రత్యేక రాష్ట్రం వస్తే ప్రజల జీవన స్థితిగతులు బాగుపడతాయని భావించామని.. కానీ బీఆర్ఎస్ సర్కారు పాలనలో ప్రజలు ఆత్మగౌరవం కోల్పోయి బతుకుతున్నారని విమర్శించారు. దళితులు గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం భూములు ఇస్తే సీఎం కేసీఆర్ కుటుంబం వాటిని లాక్కునే కార్యక్రమాన్ని మొదలు పెట్టడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గతంలో వారికి అసైన్ చేసిన భూములపై సర్వహక్కులు కల్పిస్తామని బరోసా కల్పించారు.సంక్షేమ పథకాల ఆలోచన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్కి కలిగితే దానిని అమలుచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందన్నారు. కాంగ్రెస్ ద్వారానే ఎస్సీ, ఎస్టీల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ రైతు, యువజన, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్లు చారిత్రాత్మకమైన మన్నారు. ప్రతి అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇక ఊరురా ప్రచారం చేపడతామని ప్రకటించారు.

లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ

నవతెలంగాణ జగదేవపూర్



జగదేవపూర్ మండల పరిధిలోని దౌలపూర్ గ్రామనికి చెందిన గొల్ల కురుమలకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున అందిస్తున్న గొర్రెలను సోమవారం రాష్ట్ర ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి స్థానిక సర్పంచ్ యద లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి అందించారు. గ్రామనికి చెందిన యాదవ సోదరులకు 12 యూనిట్లు ప్రభుత్వం తరపున సబ్సిడీ గొర్రెలను అందించినట్లు తెలిపారు. యాదవులు ఆర్థికంగా ఎడగడమే కేసీఆర్ ఆశయమని అన్నారు. మండల వెటర్నరీ అధికారి శ్వేతా మండల నాయకులు గోళ్ళకుర్మాలు పాల్గొన్నారు.

రెండు బైకులను ఢీ కొట్టిన కారు

- భార్యా భర్తల మృతి - ఒకరికి తీవ్ర గాయాలు

నవ తెలంగాణ నర్సాపూర్



రోడ్డు ప్రమాదంలో భార్యా భర్తలు మృతి చెందారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన సంఘటన నర్సాపూర్ పట్టణంలోని షుగర్ ఫ్యాక్టరీ వద్ద మెదక్, హైదరాబాద్ జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల్ శఖాపూర్ నిజాంపేట్ గ్రామానికి చెందిన భార్యాభర్తలు నవీన్ కుమార్(28), సుజాత(26) బైక్‌పై మెదక్ వైపు నుంచి నర్సాపూర్ వైపు వస్తున్నారు. అదే సమయంలో పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన కట్ట కరుణాకర్ బైక్‌పై వస్తున్నాడు. హైదరాబాద్ నుంచి మెదక్ వైపు వెళ్తున్న కారు మార్గమధ్యంలో షుగర్ ఫ్యాక్టరీ వద్దకు రాగానే రెండు బైకులను ఢీ కొట్టింది. దీంతో సంగారెడ్డి జిల్లా శఖాపూర్ నిజాంపేట్ గ్రామానికి చెందిన భార్యాభర్తలు నవీన్ కుమార్, సుజాతలు అక్కడికక్కడే మృతి చెందారు. పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన కరుణాకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. కేసు దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

ఎట్టకేలకు శిలాఫలకంపై సర్పంచ్‌లకు స్థానం

- 379 రోజులకు స్పందించిన అధికారులు
- సర్పంచుల పేర్లతో శిలాఫలకం

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ అవరణంలో ఏర్పాటు చేసిన జాతీయ చిహ్నాం శిలఫలకంపై సర్పంచుల పేర్లు లేకుండా శిలఫలకం ఆగస్టు15 2022న భారత దేశ 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. దీంతో మండలంలోని అయా గ్రామాల సర్పంచులు తమ పేర్లు లేకుండా ఎంపీటీసీల పేర్లతో జాతీయ చిహ్నా శిలఫలకాన్ని ప్రజాప్రతినిధులు ప్రారంభించడంపై తీవ్ర వివాదం ఏర్పడింది.దీంతో తీవ్ర అసహనంలో ఉన్న అయా గ్రామాల 16 మంది సర్పంచులు ఫిబ్రవరి 8,2023న రహస్యంగా సమావేశమై నూతన మండల సర్పంచుల ఫోరంను సైతం ప్రకటించుకున్నారు.జాతీయ చిహ్నాం శిలఫలకంపై సర్పంచుల పేర్లు లేకపోవడంతో కొంత కాలంగా అంతర్మథనంగా మనోవేదనకు అయా గ్రామాల సర్పంచులు గురయ్యారు.సుమారు 379 రోజుల అనంతరం అధికారులు స్పందించి జాతీయ చిహ్నాం ముందు భాగంలో సర్పంచుల పేర్లతో కూడిన శిలఫలకాన్ని సోమవారం ఏర్పాటు చేశారు.ఎట్టకేలకు తమ మనోవేదనను గుర్తించి తమ పేర్లతో కూడిన శిలఫలకం ఏర్పాటుచేసిన అధికారులపై మండలంలోని అయా గ్రామాల సర్పంచులు హర్షం వ్యక్తం చేశారు.

కార్గో సేవలు వినియోగించుకోవాలి

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండల కేంద్రంలో టీఎస్ఆర్టిసి కార్గో పాయింటును సోమవారం డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు, సర్పంచ్ సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హనుమకొండ,వరంగల్, సిద్దిపేట, జనగాం, కరీంనగర్ వంటి జిల్లా కేంద్రాలకు మిడిల్ పాయింట్ లో ఉన్న అక్కన్నపేట ప్రజలు కార్గో సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఏదైనా వస్తువులు, బియ్యం, కూరగాయలు, స్టడీ మెటీరియల్స్ ఏదైనా సరే మండల కేంద్రం నుంచి హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు పంపాలనుకునేవారు కార్గో సేవలను వినియోగించుకోవాలన్నారు. 250 కిలోమీటర్ల ఉండేటువంటి హైదరాబాదుకు కేవలం 48 రూపాయల్లో పార్సల్ చార్జ్ పడుతుందని, గంటల వ్యవధిలో మీరు పంపిన పార్సెల్ గమ్యస్థానానికి చేరుతుందని తెలిపారు. రాఖీ పౌర్ణమి సమీపిస్తున్న తరుణంలో నీ బంధువులకు రాఖీలు కూడా పంపవచ్చని అన్నారు. కాబట్టి కార్గో సేవలను మండల కేంద్రంలోని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఏడీఎం సదాశివం, ఆర్ఎంఈ రాజు, డీఎంఈ సురేష్, కార్గో ఏజెంట్ జయంత్ కుమార్, పిఎస్. రెడ్డి, జాగిరి రవీందర్, శ్రీనివాస్, సారయ్య పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు చెల్లించాలని వినతి

- ఆరు నెలల నుంచి జీతాలు రాక అవస్థలు

నవతెలంగాణ - న్యాల్‌కల్

మిషన్ భగీరథలో పని చేస్తున్న కార్మికులకు 6 నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జీతాలు చెల్లించాలని కోరుతూ సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో మిషన్ భగీరథ కార్మికులు సంగారెడ్డిలోని మిషన్ భగీరథ కార్యాలయంలో ఈఈ రాజ్యలక్ష్మికి సోమవారం వినతిపత్రం అందజేశారు. వేతనాలు రాకపోతే కార్మికులు పంప్ హౌస్ వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. సిఐటియు నాయకులు, మిషన్ భగీరథ కార్మికులు ఉన్నారు.



పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్లో నూతన దుకాణాల సముదాయం

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్ చెరు



పటాన్ చెరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో 20 కోట్ల 46 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 160 దుకాణాల సముదాయాన్ని త్వరలో నిర్మించబోతున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్ చెరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో రైతులకు, వ్యాపారస్తులకు ఇబ్బందులు తలెత్తకుండ అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. నూతన దుకాణాల సముదాయం శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరుకాబోతున్నట్లు తెలిపారు. అనంతరం మార్కెట్ పర్యటించి, స్వయంగా సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, వైస్ చైర్మన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ఉద్యమం

- విద్యుత్ ఉద్యమ స్ఫూర్తితో మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరు
- విద్యుత్ రంగ నిపుణులు వేణుగోపాల్
- విద్యుత్ పోరాట ఉద్యమం మహోత్తరమైనది: సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టాలని, విద్యుత్ ఉద్యమ స్ఫూర్తితో మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పోరాటం చేయాలని ప్రముఖ విద్యుత్ రంగానిపుణులు వేణుగోపాల్ అన్నారు. సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ సందర్భంగా విద్యుత్ చట్టం-ప్రజలపై ప్రభావం అనే అంశంపై కేవల్ కిషన్ భవన్లో సదస్సు నిర్వహించారు. అనంతరం అమర వీరుల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సరవరణ చట్టం అమల్లోకి వస్తే పూర్తిస్థాయిలో విద్యుత్ రంగం ప్రయివేటీకరణకు గురై ఉద్యోగులు, వినియోగదార్లు ఇబ్బందులు పడే అవకాశముందన్నారు. విద్యుత్ సవరణ బిల్లు ద్వారా దేశసంపదతో పాటు రాష్ట్రాల హక్కులను హరించేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. విద్యుత్ సరవణ చట్టాన్ని ప్రతిఘటించి విద్యుత్ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న విద్యుత్ అవసరాలు రీత్యా విద్యుత్ ఉత్పత్తిని వివిధ పద్ధతుల ద్వారా చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే విద్యుత్ రంగం మొత్తం ప్రభుత్వ కంట్రోల్ లోనే ఉండాలని అన్నారు. విద్యుత్ సవరణ చట్టం రైతులకు, వినియోగదారులకు, ప్రజలకు, నష్టం చేయడమే కాకుండా ప్రభుత్వ రంగంలో ఉద్యోగం చేయాలనుకున్న యువతీ యువకులకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందని తెలిపారు. ప్రజలకు జీవనాడిగా ఉన్న విద్యుత్ రంగాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నదన్నారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ నాటి విద్యుత్ పోరాటం మహోత్తరమైందన్నారు. నరేంద్ర మోడీ ప్రజలందరూ దేశభక్తితో ఉండాలని చెప్పి, ప్రజలు డబ్బుతో నిర్మించిన ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేయడం కోసం విద్యుత్ చట్ట సవరణ చేయడం జరుగుతుందని అన్నారు. మోడీ దేశభక్తి కంటే, ప్రవేట్ భక్తి ఎక్కువైందని దుయ్యబెట్టారు. విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య, మానిక్, సాయిలు, యాదవరెడ్డి, ప్రవీణ్, యాదగిరి, మహిపాల్, నర్సింహులు, పాండురంగ రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

సొంత నిధులతో విద్యార్థులకు బస్సు పాసులు అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్

- రామచంద్రాపురంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- భారతీ నగర్ డివిజన్లో నూతన గ్రంథాలయ భవనం ప్రారంభం

నవతెలంగాణ-రామచంద్రాపురం

ప్రభుత్వ విద్యా సంస్థలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు సొంత నిధులతో బస్సు పాసులు అందించి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. సోమవారం భెల్ టౌన్షిప్ లో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాలలో చదువుతున్న 480 మంది విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే జిఎంఆర్ బస్సు పాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, తదితర సౌకర్యాలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో అందుతున్నాయని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో ప్రతి విద్యార్థి పై రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా 1,20,000 రూపాయలు ఖర్చు చేస్తుందని తెలిపారు. భెల్ తో పాటు పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ పాఠశాలల్లోని విద్యార్థులకు సైతం ఉచితంగా బస్సు పాసులు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డి నగర్ లో 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కాలనీలో గత 10 సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న 33 కెవి లైన్ తరలింపు పనులను ప్రారంభించారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐసి సొసైటీ కార్యాలయం ఆవరణలో 18 లక్షల రూపాయలకు నిరూపించిన నూతన గ్రంథాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. భెల్ టౌన్షిప్ లో గల శ్రీ అభిలాష ఒకేషనల్ సెంటర్ ను సందర్శించారు. వివిధ అంశాల్లో శిక్షణ పొందుతున్న దివ్యాంగులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సెంటర్లో కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. విద్యా భారతి పాఠశాల 40వ వార్షికోత్సవంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పొరేటర్లు సింధు ఆదర్శ రెడ్డి, పుష్ప నగేష్, అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, విద్యుత్ శాఖ డి ఈ రమేష్ చంద్ర, బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





ప్రజల ఆశీర్వాదంతో మరింత అభివృద్ధి

నవతెలంగాణ-పటాన్ చెరు

ప్రజల ఆశీర్వాదంతో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం ఇంద్రేశం పిఎస్ఆర్, ఆర్కే వన్ కాలనీలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎమ్మెల్యేకు కార్యకర్తలు, కాలనీవాసులు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సాయి వైభవ్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్డు నిర్మాణ పనులను వచ్చే 10 రోజుల్లో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సాయి వైభవ్ కాలనీలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ నర్సింలు, సీనియర్ నాయకులు బండి శంకర్, అంతిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివారెడ్డి, మెరాజ్ ఖాన్, గ్రామ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లో భూములు కోల్పోయిన రైతులను ఆదుకోండి

- జనరల్ బాడీలో రెవెన్యూ ఆఫీసర్ వెంకటపూర్ సర్పంచ్ రాజశేఖర్

నవతెలంగాణ-మెదక్ డెస్క్

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లో సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం వెంకటపూర్‌లో భూములు కోల్పోయిన బాధిత రైతులను ఆదుకునేందుకు పరిహారం వెంటనే చెల్లించాలని సర్పంచ్ రాజశేఖర్ మండల సభలో లేవనెత్తారు. సోమవారం ఎంపీపీ మాధవి అధ్యక్షతన కోహీర్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన ఎజెండాలను చదివారు. అలాగే ఇటీవల భారీ వర్షాలకు కారణంగా పరిహారం ఎంత ఇచ్చారు .. ఎంతమందికి ఇచ్చారు.. అని ఏవో నవీన్ కుమార్ ను వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ రాజశేఖర్ నిలదీశారు. ఎందుకు ఏవో నవీన్ కుమార్ సమాధానం చెప్పలేక జిల్లా తంగా 1100 మంది రైతులకు ఇప్పటివరకు పరిహారాన్ని అందించినట్టు తెలుపగా ఎందుకు సర్పంచ్ రాజశేఖర్ స్పందిస్తూ మాకు కావలసింది జిల్లా వ్యాప్తంగా కాదు తమ గ్రామానికి సంబంధించింది మాత్రమే ఇవ్వగలరని కోరగా.. అందుకు సమాధానం చెప్పలేక ఏవో నవీన్ కుమార్ బిత్తర పోయారు. అనంతరం రెవెన్యూ శాఖ సంబంధించి తాహసిల్దార్ శాంతి కుమారి ఉండగా ఆర్ ఐ సత్యనారాయణ ఏజెండాను చదువుతుండగా వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ రాజశేఖర్ మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ సంబంధించి భూములు గుంజుకున్నారని నష్టపరిహారం ఇవ్వడంలో ఇంత నిర్లక్ష్యమా.. అంటూ రెవెన్యూ ఆఫీసర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల నుంచి భూములు తీసుకున్నప్పటికీ ఇప్పటివరకు పరిహారం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ చర్చ జరుగుతుండగానే నే తహసిల్దార్ కు ఏమి తెలియనట్టు ఫోన్ మాట్లాడడంపై సభ్యులు మండిపడ్డారు. ఫోన్ మాట్లాడిన అనంతరం ఆమె స్పందిస్తూ తాను కొత్తగా తాసిల్దారుగా ఇక్కడ బాధ్యతలు స్వీకరించడంతో ఈ విషయంపై తనకు తెలియదని సమాధానం చెప్పారు. తాగా ఇతర శాఖల జెండాలను చదివింద్రు కానీ సమస్యలు మాత్రం చర్చకు రాలేదు. ఈ జనరల్ బాడి 11:40 గంటలకు ప్రారంభమై 12: 30 నిమిషాలకు ముగిసి మొత్తం 40 నిమిషాల్లోనే మండల సర్వసభ్య సమావేశం ముగియడంతో అధికారులపై పలువురు మండిపడుతున్నారు. అంతకు ముందు ప్రజా గాయకుడు గద్దర్ మృతి పట్ల రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సుజాత నాయక్, ఎంఈఓ శంకర్, విద్యు శాఖ ఏఈ మనీష్, ఎంపీటీసీలు శ్రీనివాస్, బక్కారెడ్డి, అనిత , సర్పంచులు నర్సింలు, రాజశేఖర్, సంగారెడ్డి, రమేష్, లచ్చమ్మ, నరసప్ప, నరసింహులు, ఆయా శాఖల అధికారులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు

- సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కార్యదర్శి వి. ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ- సదాశివపేట

విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కార్యదర్శి వి. ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం సీపీఎం ఆఫీస్‌లో విద్యుత్ అమరవీరులకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, విద్యుత్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ 2000 సంవత్సరం ఆగస్టు 28న హైదరాబాద్లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తే అప్పటి ప్రభుత్వం పోలీస్‌లతో కాల్పులు జరిపి కిరాతకంగా ముగ్గురు ప్రాణాలను బలిగొన్నదని, అనేక మందికి గాయాలయ్యాయని తెలిపారు. ఆ పోరాట స్ఫూర్తి ద్వారా ఉచిత విద్యుత్ అనే నినాదం వచ్చిందన్నారు. వాళ్ళ త్యాగాల ఫలితంగా విద్యుత్ ప్రైవేటీకరణ కొన్ని సంవత్సరాలు ఆగిపోయింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టాన్ని తెచ్చి విద్యుత్ మొత్తం ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పాలని ప్రయత్నం చేస్తుందన్నారు. పెట్టుబడుదారులకు లాభాల కోసం విద్యుత్ను ప్రైవేటు వారికి అప్ప చెబుతుందన్నారు తక్షణమే దీని విరమించుకోవాలని ఆయన కోరారు. రాబోయే కాలంలో విద్యుత్ అమరవీరుల స్ఫూర్తిని తీసుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లేశం, ఖయ్యూం, ఆనంద్ రజినీకాంత్, అనిల్, శ్రీశైలం, పాల్గొన్నారు.



బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు శశినందం కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-పుల్కల్

బీఆర్ఎస్ పార్టీ పుల్కల్ మండల ఉపాధ్యక్షులు మిన్పూర్ గ్రామానికి చెందిన శశినందం సోమవారం మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ స్వగృహంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేయా అన్నారు గత తొమ్మిది ఏళ్ల బి ఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదు అన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చడంలో బి ఆర్ ఎస్ పార్టీ పూర్తిగా విఫలం చెందిందన్నారు ముఖ్యంగా ఆందోల్ నియోజకవర్గాన్ని ఏలుతున్న చంటి క్రాంతి కిరణ్ స్వార్థ ప్రయోజనాల కోసం తమ సోదరుల చేత భూకబ్జాలు చేయించడం ఎంతవరకు సమంజసం అన్నారు ప్రజల సంక్షేమం వీడి స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేస్తున్న చంటి క్రాంతి కిరణ్ కు రాబోయే ఎన్నికల్లో ఆందోల్ నియోజకవర్గం నుండి తరిమి కొట్టే సమయం వచ్చిందన్నారు కావున కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో అందోల్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు కావున రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మిన్పూర్ గ్రామ ఎంపిటిసి దుర్గయ్య మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సీపీఎస్ విధానం రద్దు చేయాలి

నవతెలంగాణ-కంది

సీపీఎస్‌ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్‌పీఐ ఆధ్వర్యంలో సోమవారం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యు యస్ పి ఐ నాయకులు ఆర్. సింహాచలం, ఎం. విజయానంద్, కే. శంకర్, జగన్ మోహన్ , ఎస్ నారాయణ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరుల పాల్గొన్నారు.

బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డికి చెందిన 100 మంది యూత్ కాంగ్రెస్ యువకులు బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం పట్టణంలోని చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చింతా ప్రభాకర్ అధ్వర్యంలో పనిచేయడానికి బీఆర్ఎస్ లో చేరడం జరిగింది అని నాయకులు తెలిపారు. రానున్న ఎన్నికల్లో చింతా ప్రభాకర్ గెలుపుకు శయ శక్తుల కృషిచేసి చింతా ప్రభాకర్ గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తాం అని అన్నారు. చేరినా వారిలో దిలీప్, మధు, రవి, ఫాయాజ్, అక్బర్, శ్రీకాంత్, రమేష్, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువకుల కీలకపాత్ర పోషించాలి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారు అని అన్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తూ.. ప్రతి కార్యకర్తను కపాడుకుంటం అని అన్నారు. వాళ్లు ఎన్నుకున్న ఎమ్మెల్యే అందుబాటులో లేకపోయినా .. అలాంటి నాయకులు మాకొద్దని నిరంతరం పార్టీ కోసం పనిచేస్తామని చెప్పడం సంతోషం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేే విధంగా చూస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, నర్సింలు, సి డి సి చైర్మెన్ కసాల బుచ్చిరెడ్డి, మాజీ సి డి సి చైర్మెన్ విజేందర్ రెడ్డి,నక్క నాగరాజ్ గౌడ్, రషీద్, సొహెల్, శ్రీకాంత్, ప్రభుగారి నాగరాజ్ ,విఠల్, మసూద్, తదితరులు పాల్గొన్నారు.

దాచారంలో బోర్ వేయించిన కేఎస్‌జీ

నవతెలంగాణ-జిన్నారం


జిన్నారం మండలం దాచారం గ్రామంలో స్థానికుల సౌకర్యార్థం పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ తన సొంత నిధులతో నీటి సరఫరా కోసం బోర్ వేయించారు. ఈ మేరకు దాచారం గ్రామాన్ని జిన్నారం ఎంపీపీ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గంగు రమేష్, జిన్నారం మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే కృష్ణ, ఉపాధ్యక్షులు రాజు గౌడ్ బృందంతో కలిసి సందర్శించి గ్రామస్తులతో సోమవారం ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సౌకర్యం కోసం బోర్ వేయించడంతోపాటు బోరు మోటర్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. సమస్యలేవైన ప్రజల ముందుకు వచ్చి వెంటనే పరిష్కరించడం తమ కర్తవ్యంగా విస్తామన్నారు. కాగా బోర్ వేయించాలని నీటి కోసం కాటా శ్రీనివాస్ గౌడ్ కు విజ్ఞప్తి చేయడంతో వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించారాంటూ ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ వెంట ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డె క్రిష్ణ, ఉపాధ్యక్షులు రాజు గౌడ్, ఉప సర్పంచులు రమేష్,రవి,దాచారం గ్రామ అధ్యక్షుడు వీరేష్,నాయకులు లక్ష్మణ్,సత్యనారాయణ,అర్జున్,కె శ్రీనివాస్, రాజు,గ్రామ కె ఎస్ జి యువసేన బృందం పాల్గొన్నారు.



ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-గుమ్మడిదల

అందరూ ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలని తహసిల్దార్ గంగాభవానీ అన్నారు. సోమవారం ప్రజలకు ఓటు హక్కు విలువపై అవగాహన కల్పించారు. ఫోన్ నెంబర్ 8 తీసుకొని వారి ఇంటి నెంబర్ల తో సహా జాబితాలో చేర్చే విధంగా బిఎల్వోలు సహకరిస్తారని తెలిపారు ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, బిఎల్వోలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు



మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

- రూ.21 వేల వేతనం చెల్లించాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు
- కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా



నవతెలంగాణ-సంగారెడ్డి

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు వేతనం రూ.21 వేలు చెల్లించాలని, రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు అన్నారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జి. సాయిలు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ఉదయం నుండి సాయంత్రం దాకా కష్టపడి పనిచేసినా కనీస వేతనం లేదన్నారు. కరోనా సమయంలో ప్రజలందరూ ఇండ్లకే పరిమితమైన వేళ కరోనా వైరస్ వల్ల మరణించిన శవాలను స్వయంగా తమ భుజాలపై మోసుకెళ్లి దహనసంస్కారం చేసినా ప్రభుత్వం వారికి గుర్తింపు ఇవ్వలేదన్నారు. సఫాయి కార్మికులు మంచివాళ్లంటూ ప్రభుత్వం పొగుడుతుందే తప్ప జీవితాలు పెంచడం లేదన్నారు. మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ కార్మికులకు పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లుగానే నూ.21 వేల వేతనాలు చెల్లించాలన్నారు. ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి ఉపాధ్యక్షులు మైపాల్ యూనియన్ అధ్యక్షులు దశరథ్ మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల ఐక్య పోరాటం మహాధర్నాను విజయవంతం చేయండి



నవతెలంగాణ- కొండాపూర్

ఉపాధ్యాయ సంఘాల ఐక్య పోరాట మహా ధర్నాను విజయవంతం చేయాలని యూఎస్‌పీసీ జిల్లా నాయకులు సాయిలు, శ్రీనివాసు, సాయి తేజ పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ రంగంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్, తొగర్ పల్లి పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయ ధర్నాకు రావాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశల వారి పోరాటంలో భాగంగా సెప్టెంబర్ 1న తలపెట్టిన చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు. కోర్టు కేసుతో సంబంధం లేకుండా ప్రమోషన్ ట్రాన్స్ఫర్స్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు భూమి శ్రీనివాస్, సాయితేజ విజయానంద్, సింహాచలం, శంకర్, పాఠశాల ఉపాధ్యాయులు రంజిత్ కుమార్, జనార్ధన్,హరిసింగ్, వెంకటేశం,రాజు, మంజుల,నీలవాని కవిత,మల్లేశం, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

పేదోడి ఇల్లు కూల్చివేత

నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం



పది సంవత్సరాల క్రితం నిర్మించుకుని, ప్రతినెలా ఇంటి పన్ను చెల్లిస్తున్న నిరుపేదనైన తన ఇంటిని మున్సిపల్ అధికారులు కూల్చి వేశారని గాంధీనగర్‌కు చెందిన బాధితుడు రషీద్ వాపోయారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా ఇంటి టాక్స్ క్రమం తప్పకుండా చెల్లిస్తున్నానని, నెల రోజుల క్రితం కురిసిన వర్షాలకు దెబ్బతినడంతో ఇంటిని మరమ్మతు చేసుకుంటుంటే మున్సిపల్ అధికారులు వచ్చి కూల్చి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైనా వేధింపులు ఆపాలని కోరారు.

పద్మశాలి గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-వట్ పల్లి



అఖిలభారత పద్మశాలి ఆధ్వర్యంలో వచ్చే నెల 3న హైదరాబాదులోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం ఎల్బీ నగర్లో నిర్వహించ తలపెట్టిన పద్మశాలి శంఖారావం భారీ బహిరంగ సభకు పద్మశాలీలంతా కదలి రావాలని సంగారెడ్డి జిల్లా పద్మశాలి అధ్యక్షుడు మఖం మాణిక్యం తెలిపారు. సోమవారం వట్ పల్లిలో పద్మశాలి మండల అధ్యక్షుడు విద్యాసాగర్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉగ్గు నరసింహులు మాట్లాడుతూ నేటి ప్రభుత్వము ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యంతో పద్మశాలిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పద్మశాలీల ఐక్యతతోనే చైతన్యం వస్తుందని అప్పుడే ప్రభుత్వానికి కనువిప్పు కలుగుతుందని పద్మశాలీలలో చైతన్యము రానంతవరకు ఓటు బ్యాంకు గానే వినియోగించు కుంటారు తప్ప పద్మశాలీల సంక్షేమానికి కృషి చేసే ప్రసక్తే ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారు గొట్యాల పాండరి. ప్రధాన కార్యదర్శి కొప్పెరి వెంకట హరిహరకిషన్. కోశాధికారి పోల పుండరీకం. ఉపాధ్యక్షులు నక్క రాఘవులు. యా గ్ని మురళి. ఉడుత ఆనంద్కుమార్. పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ-హత్నూర



చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన హత్నూర మండలం పన్యాల శివారులోని మంజీరా నది వద్ద నిర్మించిన చెక్ డాం వద్ద సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హత్నూర గ్రామాని కి చెందిన మహమ్మద్ యూసుఫ్ (59) సోమవారం చేపల వేటకు మంజీరా నది వద్దకు వెళ్లాడు. చేపల పడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో పడి గల్లంతయ్యాడు. దీంతో విషయం తెలుసుకున్న స్థానికులు మృతదేహం కోసం రెండు గంటల పాటు వెతకగా మృతదేహం లభ్యమయింది. మృతుడికి ఓ కుమా రుడు ఉండగా భార్య గత కొన్నేళ్ళక్రితం చనిపోయింది. తల్లిదండ్రులను కోల్పోవ డంతో కుమారుడు ఒంటరివడు కావడంతో కుటుంబీకులు స్థానికులు బోరున విలపించారు. కుటుంబీకుల పిర్యాదుమేరకు హత్నూర పోలీసులు శవపంచనమ నిర్వహించి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

నీలం మధుకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు

నవతెలంగాణ-జిన్నారం



బీసీ సబ్బండ వర్గాల నేత నీలం మధు ముదిరాజ్‌ను రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించుకుతీరుతామని సోమవారం ముద్రాజ్ వర్గాలు ప్రకటించాయి. జిన్నారం మండల పరిధిలోని నల్తూర్, కొర్లకుంట, బొల్లారం మున్సిపాలిటీకి చెందిన ముదిరాజ్ సంఘాలు ప్రత్యేకంగా సమావేశమై ఏకగ్రీవ తీర్మానాలు చేసి నీలం మధుకు మద్దతు పలికారు. ఎన్ఎంఆర్ యువనేత నారబోయిన శ్రీనివాస్ సోమవారం నల్తూరులో ప్రకటించారు. ఈ మేరకు ముదిరాజ్ సంఘం జెండాలను ప్రదర్శిస్తూ సామూహిక కార్యక్రమాన్ని తీర్మానాలతో చేపట్టారు. కుల సంఘాలన్ని మద్దతు ప్రకటించే దిశగా కదలి రావాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో బొల్లారం మున్సిపాలిటీకి చెందిన మాజీ సర్పంచ్ మన్నె స్వామి ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మన్నె రాములు,తలారి కృష్ణ, రవీందర్, రమేష్, చెన్నయ్య,నారబోయిన శ్రీనివాస్,నల్తూరు గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మల్లేష్,ప్రధాన కార్యదర్శి పద్మారావు,శ్రీశైలం, పర్వతాలు,బిక్షపతి,కొర్లకుంట, శ్రీనివాస్,నాగేష్,వెంకటేష్,మహేష్, శ్రీశైలం, పర్వతాలు, గోపాల్, సత్తయ్య, గడ్డపోతారం రాములు, ప్రదీప్, మణిదీప్, నాగేష్, సుధాకర్, రాజు, నర్సింలు, స్వామి, నరసింహ, శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

మెదక్
నవతెలంగాణ 15
మంగళవారం 29 ఆగస్టు 2023

మీ సేవ కేంద్రాల సమస్యలను పరిష్కరించాలి

ఎమ్మెల్సీ, తహసీల్దార్‌కు వినతి పత్రం



నవ తెలంగాణ-మెదక్ టౌన్ : మీసేవ సమస్యలపై తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు సోమవారం మెదక్ జిల్లా మీసేవ నిర్వాహకులు ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి మెదక్ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీ సేవ జేఏసీ జిల్లా నాయకులు మాట్లాడుతూ అనేక రకాల సమస్యలతో మీసేవ నిర్వాహకులు సతమవుతున్నామని గత పది సంవత్సరాల నుంచి కమిషన్లు పెంచలేదని, షాపుల కిరాయిలు, కరెంట్ బిల్లులు, ఇంటర్నెట్ బిల్లులు పెరిగినా కూడా మీసేవ కమిషన్లు పెంచకపోవడం, స్టేషనరీ ధరలు కూడా విపరీతంగా పెంచారు. అనేక రకాల సర్వీస్‌లు పహనీ నకల్, ఆర్ ఓ ఆర్-1బి లు మీసేవ నుంచి తొలగించారన్నారు. మీసేవ నిర్వాహకులకు కనీస సౌకర్యాలు అయిన హెల్త్ ఇన్స్యూరెన్స్, కరెంటు బిల్లు ఉచితంగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మీసేవ జాయింట్ యాక్షన్ కమిటీ తరఫున కోరారు. కార్యక్రమంలో మీసేవ జేఏసీ జిల్లా నాయకులు రాజు, హరికిషోర్, సాయికృష్ణ, రఘు, వినోద్ పాల్గొన్నారు.

గోశాల ఆవరణలో చండీయాగం



నవ తెలంగాణ-టేక్మాల్

పంటలు సమృద్ధిగా పండితే గోశాల ఆవరణలో చండీయాగం చేస్తానని ఆదాయపల్లి గ్రామానికి చెందిన నర్సింగ్ రావు దేశ పాండే గత సంవత్సరం చండీ దేవతకు మొక్కుకున్నారు. అనుకున్న ప్రకారమే గోశాలను నిర్మించి గోవుల సంరక్షణ కోసం తాను స్వతహాగా ఈ యాగాన్ని చేస్తున్నానని చెప్పారు. తన తండ్రి జ్ఞాపకార్థమే ఈ యాగాన్ని నిర్వర్తిస్తున్నానని గ్రామంలో ఎలాంటి అవరోధాలు ఉండకుండా ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లే విధంగా చూడాలని యాగం ప్రారంభించినట్లు చెప్పారు. ఈ యాగం మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. వేద పండితుల మధ్యన ఈ యాగం జరుపుకోవాలని గోవులను సంరక్షించుకోవాలని తన పితృదేవుల ఆకాంక్ష అన్నారు.

పలు కార్యక్రమాలలో పాల్గొన్న తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో సోమవారం వార్త రిపోర్టర్ పెద్ద పైడి నవీన్ రెడ్డి, రాజిరెడ్డిల నూతన గృహప్రవేశానికి జిల్లా అధ్యక్షులు కంటరెడ్డి తిరుపతిరెడ్డి హాజరయ్యారు. రేణుక మాత ఫంక్షన్‌లో జరిగిన కీర్తిశేషులు మెకానిక్ రవి, కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నిజాంపేట గ్రామానికి చెందిన విభూది శంకరయ్య (75) మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన చలిమేటి నాగభూషణం కూతురు మరణించగా, నరేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లింగం గౌడ్, శ్యామ్ రెడ్డి, పంజా మహేందర్, నసీరుద్దీన్, మారుతి, ముత్యాల సత్యనారాయణ రెడ్డి , వెంకటాపూర్ మధుసూదన్ రెడ్డి, కల్వకుంట పిఎసిఎస్ మాజీ చైర్మన్ తమన్నా గారి మధుసూదన్ రెడ్డి, సిద్ధి రాములు, మోహన్ రెడ్డి, వినోద్, చిన్న నారా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణం పరిరక్షణకు పాటుపడాలి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పర్యావరణం పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రాంత పర్యావరణ పరిరక్షణ గతివిధి ఎన్జీవోస్ ప్రముఖ్ సురేష్ గుప్తా అన్నారు. సోమవారం ప్రకృతి వందనం కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో దాదాపు 100 సంవత్సరాలకు పైగా ఉన్న రావి చెట్టుకు నూలు దారాలు చుట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంస్కార్ విద్యాలయంలో వృక్షాలకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. భారతీయ సనాతన ధర్మంలో వృక్షాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించుకోవాలన్నారు. ప్రకృతిని ప్రేమించాలని ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. వీలైనంతవరకు ప్రతి ఒక్కరు వరకు ఖాది వస్త్రాలు చేనేత వస్త్రాలు దరించాలని ప్లాస్టిక్ వస్తువులను నియంత్రించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా పర్యావరణ ప్రముఖ రవివర్మ ప్రధానాచార్యులు వీరప్ప ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి సీతారామారావు దేశ్ పాండే మధు . సంతోష్ కుమార్. శైలేష్ శ్రీకాంత్ శ్రీనివాస్ మహిళ బాధ్యులు కలాలి రాజేశ్వరి బి సరళ శిశు మందిర్ మాతాజీలు సంస్కార్ విద్యాలయ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



నవతెలంగాణ-నర్సాపూర్

సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరం లాంటిదని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి అన్నారు. శివంపేట మండలం పరిధిలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన పి అనూష అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఆమె అత్యవసర చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌వోసీనీ సోమవారం నర్సాపూర్ పట్టణంలోని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి నివాసంలో అనూష కుటుంబ సభ్యులకు మహిళా కమిషన్ చెర్‌పర్సన్ సునీత రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్యం గౌడ్, సూరారం నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, జీవన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వీరోజిపల్లి గ్రామానికి చెందిన అపర్ణ భర్త విక్రమ్ గౌడ్‌కు రూ.59 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. పెద్ద శంకరంపేటలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ గృహాలను ఆయన పరిశీలించారు. ప్రజలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పిటిసి విజయరామరాజు, ఎంపీటీసీలు దత్తు, మీనా సుభాష్ గౌడ్ ఆర్యన్ సంతోష్ కుమార్, పున్నయ్య ఆనంద్ పాల్గొన్నారు.

అన్నపూర్ణ హోటల్‌ను ప్రారంభించిన ఎంపీ



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్నపూర్ణ హోటల్‌ను మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, హోటల్ యజమాని బి.మంజుల ప్రకాష్‌లతో కలిసి ప్రారంభించారు. అనంతరం యజమాని బి మంజుల ప్రకాష్‌ను హోటల్ స్థలం, ఫర్నిచర్, మెయింటెనెన్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవనోపాధి కింద అన్నపూర్ణ హోటల్‌లో నడుపుతున్న బి.మంజుల ప్రకాష్‌లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను తయారుచేసి, నాణ్యత ప్రమాణాలతో కూడిన ఆహారాన్ని ప్రజలకు అందించాలని, ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా మంచి ఆహార పదార్థాలు వారికి అందజేయాలని, అన్నపూర్ణ హోటల్ బి మంజుల ప్రకాష్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీనివాస్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ ఐత వెంకటలక్ష్మి , డైరెక్టర్ రఘురాములు, మండల పార్టీ అధ్యక్షులు వెంగళరావు, ఇబ్రహీంపూర్ మాజీ పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ కోమండ్ల నారాయణరెడ్డి, నాయకులు భుజంగారెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అలీ, నాయకులు మహమ్మద్ రఫీ, సాబెర్, పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, కో ఆప్షన్ సభ్యులు రవి, తదితరులు పాల్గొన్నారు.

మినీ గురుకులంలో ఔట్ సోర్సింగ్ పోస్ట్‌లకు దరఖాస్తుల ఆహ్వానం : జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్

మెదక్ మినీ గురుకులంలో పీఈటీ, వంటమనిషి పోస్టుల భర్తీ కోసం పూర్తి తాత్కాలిక పద్ధతిన దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మెదక్ ప్రాంతంలోని డిగ్రీతో పాటు బీ పెడ్ పూర్తి చేసిన ఎస్టీ మహిళలు పీఈటీ పోస్ట్ కోసం, పదవ తరగతి పూర్తి చేసిన ఎస్టీ మహిళలు వంట మనిషిగా పూర్తి తాత్కాలిక పద్ధతిన ఔట్సోర్సింగ్‌లో పనిచేయుటకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 31వరకు చివరి గడువు ఉన్నట్లు తెలిపారు. అర్హత ఆసక్తి గల వ్యక్తులు మెదక్ మినీ గురుకులంలో హెచ్‌ఎంకు నిర్ణీత సమయం వరకు దరఖాస్తులను సమర్పించాలని కోరారు.

విద్యుత్ అమర వీరుల స్ఫూర్తితో మరో పోరాటం

- **సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం**



నవతెలంగాణ-మెదక్

ప్రజల పై విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా విద్యుత్ అమర వీరుల స్ఫూర్తితో మరో పోరాటం చేయాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం, సీఐటీయు జిల్లా కార్యదర్శి బి బస్వరాజ్, ఉపాధ్యక్షురాలు నర్సమ్మ పిలుపునిచ్చారు. సోమవారం మెదక్ సీపీఎం పార్టీ కార్యాలయంలో విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలపై భారాలు మోపేందుకు సిద్ధపడగా అందుకు వ్యతిరేకంగా వామపక్షాలు, ప్రతిపక్ష పార్టీలు, ప్రజలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పెద్దఎత్తున పోరాటం చేశారన్నారు. విద్యుత్ పోరాటంలో భాగంగా చలో అసెంబ్లీకి వెళుతుండగా తెలుగుదేశం పార్టీ కర్కశంగా ప్రవర్తించి బషీర్‌బాగ్ వద్ద జరిపిన పోలీసుల కాల్పుల్లో బాలాస్వామి, రామకష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి అమరులయ్యారన్నారు. ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు పేరుతో బలవంతంగా రాష్ట్రాలపై రుద్ది చార్జీలను పెంచి ప్రజలపై మోయలేని భారాలను వేస్తోందని చెప్పారు. దేశ, విదేశీ కార్పొరేట్లకు లాభాలు దోచిపెట్టెందుకు మోదీ సర్కార్ విద్యుత్ సంస్కరణలు వేగవంతం చేసిందన్నారు. బీజేపీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరు మీద ప్రైవేటీకరణలు చేయడం, కొత్త విద్యుత్ చట్టం తీసుకురావడం ద్వారా మోటర్లకు మీటర్లు బిగించడం, విద్యుత్ చార్జీలు పెంచడం జరుగుతుందన్నారు. కార్పొరేట్ శక్తుల్లోకి విద్యుత్ పోవడం వల్ల రైతులు నష్టపోతారన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- **ఈఎస్ఐ పిఎఫ్ హెల్త్ కార్డులు ఇవ్వాలి**
- **సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు**
- **కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత**



నవతెలంగాణ-మెదక్

మిషన్ భగీరథలో పనిచేసే కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో సమస్యలతో కూడిన వినతి పత్రన్ని కలెక్టర్ రాజర్షి షాకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్ల సరఫరా చేయడంలో మిషన్ భగీరథ కార్మికులు ప్రధాన భూమిక పోషిస్తున్నారన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచక, పెండింగ్ బిల్లులు ఇవ్వకపోవడంతో కార్మికుల కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ఎక్కడైనా పైపులు పగిలినట్లు సమాచారం వస్తే కనీసం పెట్రోల్‌కు పైసలు లేక అప్పులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ కార్మికులు పనిచేసే క్రమంలో ప్రమాదం జరిగితే వారి కుటుంబానికి రూ. 20 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, ఫోన్, పెట్రోల్ బిల్లులకు సంబంధించి ప్రతినెల అలవెన్స్ ఇవ్వాలని, డ్రెస్ కోడ్, హెల్మెట్ టార్చిలైట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాలో మిషన్ భగీరథ కార్మికులు తమ బాధలు చెప్పుకోలేక మనస్థాపానికి గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కార్మికుల పట్ల శ్రద్ధ చూపాలని, లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ కార్మికులతో ప్రగతి భవన్ ముట్టడిస్తామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు స్వామి, మల్లయ్య రాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టికెట్ విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు

- **రాజకీయ బిక్ష పెట్టింది సీఎం కేసీఆర్**
- **బీఆర్ఎస్ పార్టీని రెండు ముక్కలు కాకుండా చూడాలి**



నవ తెలంగాణ-నర్సాపూర్

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సీఎం కేసీఆర్ తనకే టికెట్ ఇస్తారన్న ఆత్మవిశ్వాసం ఉందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నర్సాపూర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పది నియోజకవర్గాలు ఉండగా బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసేందుకు అధిష్టానం 9 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించి, కేవలం నర్సాపూర్ నియోజకవర్గాన్ని పెండింగ్‌లో పెట్టడం తనకు ఎంతో బాధగా ఉందన్నారు. మాజీ మంత్రి సునీత రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎన్నో పదవులు అనుభవించి బీఆర్ఎస్ పార్టీలో చేరి ప్రస్తుతం మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా కొనసాగుతున్నారన్నారు. ఇంకా ఆమె పదవి రెండు సంవత్సరాలు ఉండగా ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశించడం సరికాదన్నారు. నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తన వెంటే ఉన్నారని వారి బలంతో టికెట్ తనకే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తనకు రాజకీయ బిక్ష పెట్టింది సీఎం కేసీఆర్ అని తనకు కచ్చితంగా న్యాయం చేస్తాడన్న నమ్మకం ఉందన్నారు. మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డికి సీఎం కేసీఆర్ ఎమ్మెల్సీ ఇచ్చి డిప్యూటీ సీఎం పదవి ఇచ్చినా తనకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. తనకు మాత్రం బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సీఎం కేసీఆర్ మరోసారి అవకాశం ఇవ్వాలన్నారు. టికెట్ విషయంలో తాను వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ రెండు ముక్కలుగా కాకుండా సీఎం కేసీఆర్ చూడాలన్నారు. అంతకుముందు గుమ్మడిదల టోల్ గేట్ నుంచి భారీ కాన్వాయ్ మధ్యన ఎమ్మెల్యే మదన్ రెడ్డి నర్సాపూర్ మీదుగా ర్యాలీగా చాకరిమెట్లకు చేరుకున్నారు . అనంతరం శ్రీ సహకార ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అక్కడ నుంచి నర్సాపూర్ లోని సాయి కృష్ణ కళ్యాణమండపానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, శివంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, హత్నూర ఎంపీపీ నర్సింలు, పిఎసిఎస్ చైర్మన్లు రాజు యాదవ్, వెంకట్ రామ్ రెడ్డి ,నాయకులు అశోక్ గౌడ్, రమణ గౌడ్, పాల్గొన్నారు.

కష్టపడే వారికే కాంగ్రెస్ టికెట్

- **స్టీరింగ్ కమిటీ హై కమాండ్ నిర్ణయమే ఫైనల్**
- **డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి**



నవతెలంగాణ-మెదక్

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కష్టపడి పనిచేసే నాయకులకే మెదక్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించడం జరుగుతుందని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అయోమయానికి గురికావద్దని మెదక్ డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇతర పార్టీల నుంచి ఎంత పెద్ద నాయకులు వచ్చినా కాంగ్రెస్ పార్టీ స్వాగతం పలుకుతుందని, కానీ మెదక్ ఎమ్మెల్యే టికెట్ విషయంలో కార్యకర్తలను అయోమయానికి గురి చేసే విధంగా బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే టికెట్ విషయంలో స్టీరింగ్ కమిటీ హై కమాండ్ నిర్ణయం మేరకే కేటాయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన సర్వే, దరఖాస్తుల స్వీకరణ పూర్తయిందని తెలిపారు. సర్వే, దరఖాస్తులు ఈ రెండింటి ఆధారంగానే ఎమ్మెల్యే టికెట్ ఆధారపడి ఉంటుందని ఈ రెండు లేని వ్యక్తులకు టికెట్ ఇచ్చే అవకాశాలు లేవన్నారు. అదేవిధంగా ఇటీవల మెదక్‌లో జరిగిన సీఎం సభను అడ్డుకుంటామని, రాత్రికి రాత్రి ఆరు వేల మంది కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. సీఎం సభకు 10 నుంచి 15 వేల మంది ప్రజలు మాత్రమే హాజరయ్యారని, బీఆర్ఎస్ నాయకులు 60 వేల మంది వచ్చారని గొప్పలు చెబుతున్నారని దుయ్యబట్టారు. 2014, 2018 లో ఇచ్చిన పాత హామీలనే మళ్ళీ ఇచ్చి సీఎం సభను ముగించారన్నారు. రామాయంపేట డివిజన్ కేంద్రం కాంగ్రెస్ పార్టీ, జేఏసీ నాయకులు, సబ్బండ వర్గాల కృషివల్లే సాధ్యమైందన్నారు. 9 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ పార్టీ చేసిందేమీ లేదన్నారు. మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిని ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయని స్పష్టం చేశారు. పీసీసీ సభ్యులు మామిళ్ళ ఆంజనేయులు, ప్రభాకర్ రెడ్డిలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలు తుంగలో తొక్కుతూ మూడు నెలల ముందే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లు ప్రకటించడం చట్ట విరుద్ధమని మండిపడ్డారు. అసెంబ్లీ రద్దు చేయకముందే అభ్యర్థుల పేర్లు ప్రకటించడం చాలా దారుణమైన విషయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని రాజ్ పల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు మండల అధ్యక్షులు శంకర్ ఆధ్వర్యంలో డీసీసీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి డీసీసీ అధ్యక్షులు తిరుపతి రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు పోతరాజు రమణ, సారా శ్యాంసుందర్, మహేందర్ రెడ్డి, పద్మారావు, ప్రభాకర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మెదక్ విద్యార్థుల ప్రతిభ

- **35 బంగారు పథకాలతో ఓవరాల్ కరాటే ఛాంపియన్స్‌గా నిలిచారు**



నవతెలంగాణ-మెదక్

జాతీయ స్థాయి కరాటే పోటీలలో మెదక్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి, 35 బంగారు పథకాలతో ఓవరాల్ కరాటే ఛాంపియన్స్‌గా నిలిచారు. సోమవారం హైదరాబాద్ బోడుప్పల్ కేశవ గార్డెన్స్ లో రెంజుకి షోటోకన్ కరాటే ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలలో మెదక్ కరాటే విద్యార్థులు పాల్గొన్నట్లు కరాటే మాస్టర్ దినకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ స్థాయి కరాటే పోటీలకు తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. మెదక్ పట్టణానికి చెందిన కరాటే విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని 35 బంగారు పథకాలతో ఓవరాల్ కరాటే ఛాంపియన్స్ గా నిలిచారని తెలిపారు. ఈ పోటీలలో గర్ల్స్ కాటాస్ విభాగంలో సాత్విక, జయశ్రీ, పృథ్వి, నిక్షిత, శ్రీజ, సోనాక్షి, రుథ్వీ, యశ్విత, విశిష్ట రాజ్, ప్రణవి, పల్లవి, హిందూ, తన్మై, విధాత్రినీ, తన్యసిరి, ఐశ్వర్య, అక్షర, శ్రీ హర్షిత, వేద వర్షిక అనే విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. అలాగే బాయ్స్ కాటాస్ విభాగంలో సాత్విక్, వీహాన్, అఖిల్, నిక్షిత్, కరన్, రిత్విక్, కార్తీక్, ప్రణీత్ రాజ్, ప్రణయ్, భాను, అఖిల్, అక్షిత్, సహస్, శాంతి కుమార్, దేవకుమార్, స్వరూప్, శ్రీ రాజ్, ప్రణయ్ రాజ్, అఖిల్, ప్రదీప్, విజ్ఞాన్ అనే విద్యార్థులు కరాటే పోటీలో ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఈ కరాటే పోటీలలో విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులను రెంజుకి షోటోకన్ కరాటే ఇండియ వ్యవస్థాపకులు, సీనియర్ కరాటే మాస్టర్ నగేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రియాజ్, విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

గ్రామ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం

- **సీఎం కేసీఆర్‌తోనే ఆర్టీసీ బలోపేతం**
- **ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి**



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని గ్రామ గ్రామానికి ఆర్టిసి బస్సు సౌకర్యాన్ని కల్పించి విద్యార్థులు ప్రజల ఇబ్బందులను తీరుస్తున్నట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో ఆర్టీసీ బస్ సర్వీసును సోమవారం తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు దుర్గామాత ఆలయంలో ప్రతాప్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నుంచి బయలుదేరిన బస్సు సుమారు 20 గ్రామాలలో ప్రయాణికులకు సేవలు అందిస్తుందని తెలిపారు. ఆయా గ్రామాలలో బస్సులో ప్రయాణించే పాఠశాల, కళాశాల విద్యార్థులకు అందించే బస్సు పాసుల కోసం తన వంతు సహాయంగా 500 మందికిగాను రూ.25 వేలను విరాళంగా ఆర్టీసీకి అందజేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఆర్టీసీ బలోపేతానికి ప్రత్యేక కృషి జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల ప్రయాణికులు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతాప్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ సురేఖ, సర్పంచ్ మన్నేమహాదేవి నవీన్, ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్ గోపి ,గ్రామ కమిటీ అధ్యక్షుడు స్వామి, వార్డు సభ్యులు, మేకస్ యువత, పంచాయతీ కార్యదర్శి అరుణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి దళిత బంధు ఇవ్వాలి

- **కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి సంగమేశ్వర్**



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పేట మండల కేంద్రంలో గల మహాత్మా గాంధీ విగ్రహం నుంచి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం ముందు చీలపల్లి దళితులు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జూనియర్ అసిస్టెంట్‌కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సంగమేశ్వర్ మాట్లాడుతూ మండలంలోని దళితులందరికీ రాజకీయాలకు కచ్చితంగా దళిత బంధు గృహలక్ష్మి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలన్నారు. కానీ ఈ మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మాత్రమే దళిత బంధు పథకం ఇస్తున్నారని విమర్శించారు. డబల్ బెడ్ రూమ్ గృహలక్ష్మి కేటాయించడంలో అధికారులు నిష్పక్షపాతంగా సర్వేలు నిర్వహించి కేటాయించాలన్నారు. లేనిచో ప్రజా సంఘాలను ఐక్యం చేసి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో చిలపల్లి గ్రామస్తులు ఎర్ర భూమయ్య లక్ష్మయ్య ప్రభాకర్ శంకర్ శ్రీ రమేష్, సుభాష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌ను విజయవంతం చేయాలి

- **జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి**



నవతెలంగాణ-మెదక్

అక్టోబర్ చివరి వారంలో నిర్వహించే జిల్లాస్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మెదక్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అన్ని పాఠశాలల జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ గైడ్ టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రధాన అంశం ఆరోగ్యం, సంక్షేమం కోసం పర్యావరణ వ్యవస్థను అర్థం చేసుకోవడమని, దీనికి అనుబంధంగా ఐదు ఉప అంశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో 1. మీ పర్యావరణ వ్యవస్థ గురించి తెలుసుకో 2. ఆరోగ్యం పోషణ, సంక్షేమం పెంపొందించడం 3. పర్యావరణ వ్యవస్థ, ఆరోగ్యం కోసం సామాజిక సాంస్కృతిక పద్ధతులు 4. స్వీయ విశ్వాసం కోసం పర్యావరణ వ్యవస్థ ఆధారిత విధానం 5. పర్యావరణ వ్యవస్థ, ఆరోగ్యం కోసం సాంకేతిక ఆవిష్కరణ అనే ఐదు ఉప అంశాలకు అనుగుణంగా విద్యార్థులు నాణ్యమైన ప్రాజెక్టులను రూపొందించేలా ప్రోత్సహించాలని సైన్స్ ఉపాధ్యాయులను కోరారు. జిల్లాస్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శనకు గ్రూప్ లీడర్‌తో పాటు గైడ్ టీచర్లు పాల్గొనాలని తెలియజేశారు. ఉత్తమమైన నాలుగు ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ అకాడమీక్ కోఆర్డినేటర్ ప్రభు, వివిధ పాఠశాలల సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరికి నిలువెత్తు నిదర్శనం నస్కల్ రోడ్డు దుస్థితి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ నస్కల్ ప్రధాన రహదారి రోడ్డును సోమవారం టీపీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ, టీపీసీసీ సభ్యులు సుప్రభాత రావు, నస్కల్ రోడ్డును సందర్శించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ నిజాంపేట నుంచి నస్కల్ గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయంతో మట్టి రోడ్డు కంటే అధ్వాన్నంగా ఉందన్నారు. కామారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు వెళ్లే ప్రధానమైన రోడ్డు ప్రభుత్వం సంవత్సర క్రితమే నిధులు మంజూరు చేసినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యంతో రోడ్డు పనులు ఆలస్యంగా జరుగుతున్నాయన్నారు. మరమత్తులకై గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ రోడ్డు పరిస్థితి గత మూడు సంవత్సరాల క్రితం ఏ విధంగా ఉన్నదో అదేవిధంగా ఉన్నదన్నారు. రోడ్డు బాగో లేక బస్సులు ఆటోలు పూర్తిగా బంద్ అయ్యాయని, గ్రామస్తులకు బస్సు ఆటో సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. గ్రామంలో ఎవరికైనా ఆపద వస్తే అంబులెన్స్ రావాలంటే రాని పరిస్థితి నెలకొందని, స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, నిర్లక్ష్యానికి ఇదొక నిదర్శనమన్నారు. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలన్నారు. అదేవిధంగా అధికారులు కూడా చిత్తశుద్ధి లేకుండా పోయిందన్నారు. ఇకనైనా నస్కల్ రాంపూర్, నంద గోకుల్, రోడ్డు పనులను త్వరత గతిన పూర్తి చేయాలన్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, హాఫీజ్ మొల్సబ్, దాకి స్వామి, అల్లాడి వెంకటేష్, మాసుల సిద్ధరాములు, ప్రవీణ్ కుమార్, అజీజ్, జాకీర్ నవీన్, చౌదరి, తలహ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

గీతా స్కూల్లో జాతీయ క్రీడా దినోత్సవం



నవ తెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని గీతా స్కూల్లో విద్యార్థులు క్రీడా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ప్రముఖ భారతీయ హాకీ క్రీడాకారుడు దివంగత ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని తూప్రాన్ గీతా పాఠశాల మైదానంలో విద్యార్థులు వినూత్నమైన పద్ధతిలో "నేషనల్ స్పోర్ట్స్ డే" ఆకారంలో దుస్తులతో చేసిన అక్షరాలను చేతబట్టుకుని ప్రదర్శించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పి.రామాంజనేయులు,చైర్ పర్సన్ పి.ఉష, ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకట కృష్ణారావు విద్యార్థులను అభినందించారు.

మగ్దుంపూర్‌లో మండల స్థాయి క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-నంగునూరు



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అండర్ -14, అండర్ -17 బాల బాలికల మండల స్థాయి క్రీడలు సోమవారం నంగునూరు మండలం మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పాఠశాల క్రీడలను మాజి ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదవుతో పాటు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. గెలుపు, ఓటములను సహజంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మయోజు పద్మ, ఉప సర్పంచ్ రంజిత్ రెడ్డి, నాయకులు ఎనగందుల యాదగిరి, అనగోని పర్శరాములు గౌడ్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ రాములు, ఫిజికల్ డైరెక్టర్ రాజమౌళి, పీఈటీలు రాజ్ కుమార్, శ్రీనివాస్, ప్రశాంతి, నరేష్, రాజు, రమేష్, ఉపాధ్యాయులు ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

భారత జాగృతి జిల్లా అధ్యక్షుడిగా శ్రీధర్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట



భారత జాగృతి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా సిద్దిపేట పట్టణానికి చెందిన పర్వతనేని శ్రీధర్ రావు నియమితులయ్యారు. భారత జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు నవీన్ ఆచారి నియామక ఉత్తర్వులు జారీ చేశారని శ్రీధర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో జాగృతిలో సేవలు అందించానని, తర్వాత రెండు పర్యాయాలు సిద్దిపేట జిల్లాకు సేవలు అందించినట్టు తెలిపారు. తాను చేసిన కృషిని గుర్తించి మూడవసారి కూడా జిల్లా అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ బాధ్యతలను సమగ్రంగా నిర్వర్తించడానికి, జాగృతిని సిద్దిపేట జిల్లాలో ఇంకా బలోపేతం చేయడానికి, కమిటీల విస్తరణకు కూడా పూర్తి కార్యాచరణతో త్వరలోనే జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తానని తెలిపారు. తనకు వరుసగా మూడోసారి కూడా అవకాశం కల్పించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సదా రుణపడి ఉంటానని, అలాగే నియామక ఉత్తర్వులు జారీ చేసిన ఆచారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

విద్యుత్ పోరాట అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి స్ఫూర్తితో విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు తెలిపారు. సోమవారం విద్యుత్ పోరాటంలో అసువులుబాసిన రామకృష్ణ విష్ణువర్ధన్ బాలస్వామిల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఆనాడు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్తుపై సర్ చార్జీల పేరుతో ప్రపంచ బ్యాంకు సూచన మేరకు ప్రతి ఏటా 15 శాతం ధరలు పెంచాలని అంగీకారాన్ని తీసుకోవడం జరిగిందని, దానికి వ్యతిరేకంగా వాపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా



బుల్లెట్ల వర్షం కురిపించారని గుర్తు చేశారు. ఆ సందర్భంగా రామకృష్ణ విష్ణువర్ధన్ బాలస్వామిలు మృతి చెందగా పలువురు గాయాలపాలయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వెనక్కి తగ్గిచార్జీలు పెంచడానికి సహకరించలేదన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో బీజేపీ ప్రభుత్వం తన మంద బలంతో విద్యుత్తు ప్రైవేటీకరించాలని 2019లోనే బిల్లును తీసుకువచ్చింది. చట్టసభల్లో ఆమోదం కోసం పెట్టిన సందర్భంలో విపక్షాలు పెద్ద ఎత్తున చేపట్టగా చట్టం రూపం దాల్చడానికి ఆలస్యం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం తప్పకుండా విద్యుత్తును ప్రైవేటీకరించాలని ప్రజలపై మరిన్ని బారాల వేయాలని చూస్తుంది. విద్యుత్తును ప్రైవేటీకరణ చేస్తే సన్న, చిన్న కారు రైతులతో పాటు మధ్యతరగతి ప్రజలపై రానున్న కాలంలో భారం పడదు. విద్యుత్ పోరాటం వ్యతిరేకంగా అమరుల స్ఫూర్తితో పోరాటం చేస్తామని అడ్డుకుంటాం' అని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, దాసరి కళావతి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డు బర్ల భాస్కర్ జిల్లా కమిటీ సభ్యులు బదిపడే కృష్ణారెడ్డి, కొంగరి వెంకట్ మావో, ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, అమ్ముల బాల నర్సయ్య, తిప్పారపు శ్రీనివాసు, సనాది భాస్కరు, యాదగిరి, దాసరి ప్రశాంత్, అత్తిని శారదా, సింగిరెడ్డి నవీన సర్పంచులు చెరుకు రమణారెడ్డి, తాడూరి రవీందర్ పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ-సిద్దిపేట



విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎంటీఎస్ సాధన కోసం, ఉద్యోగ భద్రత కోసం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బీజెఆర్ చౌరస్తా వరకు సోమవారం శాంతి ర్యాలీని నిర్వహించారు. అనంతరం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఓఎస్‌డి బాలరాజుకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రతను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ విస్డం అధ్వర్యంలో స్టీల్ ప్లేట్స్ పంపిణీ

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



విద్యార్థులకు చేయూత ఇచ్చేందుకే స్టీల్ ప్లేట్స్ పంపిణీ చేస్తున్నామని లయన్స్ క్లబ్ ఆఫ్ విస్డం పి ఎస్ టి జెడ్ సి రమేష్ అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం బెజుగామ గ్రామ ప్రభుత్వ పాఠశాల లో లయన్స్ క్లబ్ ఆఫ్ విస్డం గజ్వేల్ వారి సౌజన్యంతో విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మా వంతు చిరు సహాయంగా స్టీల్ ప్లేట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. మరిన్ని సేవ కార్యక్రమాలు మునుముందు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ చక్కటి సేవా కార్యక్రమానికి సహకరించిన లయన్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్ సత్యనారాయణ,ఉపాధ్యాయులు,లయన్స్ క్లబ్ సభ్యులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చిట్టాపూర్లో నూతన ఏపీజీవీబీ భవనం ప్రారంభం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



ఖాతాదారులు ఏపీజీవీబీ బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి అన్నారు. సోమవారం అక్బర్ పేట్ భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో ఏపీజీవీబీ నూతన భవనాన్ని సిద్దిపేట రీజినల్ మేనేజర్ ఆశలత, చిట్టాపూర్ బ్యాంక్ మేనేజర్ రంజిత్ కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న రుణమాఫీ విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని బ్యాంక్ మేనేజర్, సిబ్బందిని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ర్యాకం శ్రీరాములు, పెంటి కిషన్, నవీన్, నగేష్, సాయి కిరణ్,జంగి కిషోర్, సతీష్, బ్యాంక్ సిబ్బంది ప్రసాద్, తదితరులు ఉన్నారు.

నూతన తహశీల్దార్ కు మండల కో ఆప్షన్ సన్మానం

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండలంలో నూతన తహశీల్దార్ బాధ్యతలు చేపట్టిన శ్రవణ్ కుమార్ ను సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కో ఆప్షన్ సభ్యులు ఎక్బాల్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బింగి మల్లేశం, మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

టీపీసీసీ మెదక్ పార్లమెంట్ అధికార ప్రతినిధిగా కత్తి కార్తీక

నవతెలంగాణ-దుబ్బాక



టీపీసీసీ మెదక్ పార్లమెంట్ అధికార ప్రతినిధిగా టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, అధికార ప్రతినిధి కత్తి కార్తీక్ గౌడ్ నియామకమైనట్లు కార్తీక ఫౌండేషన్ సభ్యులు సోమవారం తెలిపారు.మెదక్ పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఆయా ప్రాంతాల నాయకులతో చర్చించి సలహాలు, సూచనలు ఇవ్వడం, ప్రెస్ మీట్‌లు నిర్వహించడం వీరి బాధ్యతగా పేర్కొంటూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ (ఆర్గనైజేషన్) బి.మహేష్ కుమార్ గౌడ్ ఈ బాధ్యతలను కేటాయించినట్లు కార్తీక ఫౌండేషన్ సభ్యులు చెప్పారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర నాయకత్వానికి కార్తీక ఫౌండేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

తహసీల్దార్‌ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కొండపాక



కొండపాక తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన చల్లా శ్రీనివాస్‌ను సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంకిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ జాలిగామ నర్సింగరావు, అంకిరెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అంజయ్య గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంజా చిరంజీవి, రేపాక రాజు, చంద్రం తదితరులున్నారు.

శ్రావణ సోమవారం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ- దుబ్బాక/దుబ్బాక రూరల్



దుబ్బాక మండల పరిధిలోని (ప్రస్తుత అక్బర్ పేట-భూంపల్లి) చౌదరి పల్లి గ్రామంలో వెలసిన స్వయంభు దుబ్బరాజేశ్వర స్వామి దేవాలయం, రామేశ్వరంపల్లి గ్రామంలో వెలసిన స్వయంభు కూడవెల్లి రామలింగేశ్వర స్వామి దేవాలయాల్లో శ్రావణ సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం వేకువ జామునే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుబ్బరాజేశ్వరుడికి, రామలింగేశ్వరుడికి విశేష అర్చనలు,అభిషేకాలు,పూజలు నిర్వహించినట్లు దుబ్బరాజేశ్వర, రామలింగేశ్వర ఆలయాల అర్చకులు భాను శర్మ, సాంకేత్ శర్మ తెలిపారు.

వీహెచ్పీఎస్ 16వ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-నంగునూరు

మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగుల పోరాట సమితి 16వ ఆవిర్భావ దినోత్సవం సోమవారం నంగునూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా నాయకులు కొలిమి మల్లేశం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు వెంటనే ఆరు వేల రూపాయలు పింఛన్ పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని యెడల మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమానికైనా సిద్ధమవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ నాయకురాలు నాయని తార, రాజవ్వ, కనకవ్వ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు కందికట్ల రాజు, కనకయ్య, దేవులపల్లి భూమయ్య, రమేష్, పోచయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్‌కు సహకరించాలి

- రెవిన్యూ డివిజన్ జేపీసీ కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై సెప్టెంబర్ 2న జరిగే విద్యాసంస్థల బంద్‌కు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు సహకరించాలని డివిజన్ జేపీసీ కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి విజ్ఞప్తి చేశారు. చేర్యాల పట్టణంలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎం,ప్రిన్సిపాల్‌లకు సోమవారం వినతిపత్రాలను అందజేశారు. అనంతరం ఆగంరెడ్డి మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ సాధన కోసం గత కొన్ని సంవత్సరాలుగా అన్ని రాజకీయ పార్టీలు, సబ్బండ వర్గాలు ఏకమై పోరాటాలు నిర్వహిస్తుంటే అధికార పాలకవర్గం డివిజన్ అంశాన్ని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కనీసం ప్రభుత్వం స్పందించకుండా చేర్యాల ప్రాంతంపై వివక్ష చూపుతుందన్నారు. ఈ ప్రాంత ప్రజల అస్తిత్వాన్ని ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చేర్యాలను వెంటనే రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. డివిజన్ ఏర్పాటు కోసం సెప్టెంబర్ 2న ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల బందుకు పిలుపునిస్తున్నామన్నారు. దీనికి అన్ని వర్గాల ప్రజలు విద్యాసంస్థల సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేపీసీ నియోజకవర్గ నాయకుడు అందె అశోక్, చేర్యాల మండల కన్వీనర్ బొమ్మగాని అంజయ్య గౌడ్, పట్టణ కన్వీనర్ తాడెం ప్రశాంత్, జేపీసీ నాయకులు పాల్గొన్నారు.

నాణ్యత భద్రత విశ్వసనీయతపై విద్యార్థినిలకు అవగాహన

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



నాణ్యత భద్రత విశ్వసనీయతపై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని భారతీయ ప్రమాణాల బ్యూరో శాస్త్రవేత్త దిలీప్ చత్తర్ అన్నారు. సోమవారం గజ్వేల్ డిగ్రీ కాలేజీ ప్రధానాచార్యులు ఆచార్య పి.వి.ఉమా శశి అధ్యక్షతన స్టాండర్డ్ క్లబ్ మెంటార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంబగా ఆయన మాట్లాడుతూ రసాయన శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ జె ఉమా రాణి ఆధ్వర్యంలో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(భారతీయ ప్రమాణాల బ్యూరో జాతీయ ప్రమాణాల సంస్థ) వారు నాణ్యత- భద్రత- విశ్వసనీయత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. ప్రామాణిక కథ, ధ్రువీకరణ, హాల్ మార్కింగ్, ఐఎస్ఐ, చిహ్నము. వినియోగదారుల రక్షణ,, శిక్షణ నమ్మకం, నాణ్యత వంటి అంశాలపై 40 మంది విద్యార్థినిలకు అవగాహన కల్పించామన్నారు. విద్యార్థినిలకు అవగాహన అనంతరం స్టాండర్డ్ రైటింగ్ పోటీలను వహించామన్నారు. ఈ పోటీల అనంతరం విజేతలైన 8 మంది విద్యార్థినీలకు బహుమతులు ఇచ్చామన్నారు. మొదటి బహుమతి ఈ.కావ్య కె. మానసకు రూ. 4 వేలు, రెండవ బహుమతి ముంతాజ్ కురూ. 3వేలు, తృతీయ బహుమతి కింద కే దివ్య, సిహెచ్ హారికకు రూ.2 వేలు అందజేశామన్నారు. కన్సోలేషన్ బహుమతి కింద , జి శ్రీ హరిత, ఎన్ నిఖిలకు నగదు బహుమతి అందజేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదాని, అంబు రాథోడ్, అధ్యాపకులు,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకను రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

నవతెలంగాణ-దుబ్బాక



రామాయంపేట, పటాన్‌చెర్వులను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించిన సీఎం కేసీఆర్ దుబ్బాకను కూడా రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ డిమాండ్ చేశారు. అన్ని అర్హతలు ఉండి, నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం ఎందుకు జాప్యం వహిస్తుందని ప్రశ్నించారు. దుబ్బాకను రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం పురపాలిక కేంద్రంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటయితే దుబ్బాక ప్రాంతం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసే ప్రక్రియ ప్రారంభమయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఇందుకు దుబ్బాక ప్రాంత ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. డిడిఎఫ్ ఫోరం కార్యవర్గ సభ్యులు చింత సంతోష్, రేపాక భాను, పద్మశాలి సమాజం అధ్యక్షుడు గాజుల తిరుపతి,రామ్ రెడ్డి,నరేష్, పలువురు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు వెంటనే నిర్వహించాలి

నవతెలంగాణ-మర్కుక్



ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని, పూర్తి స్థాయి ఖాళీలతో 13,500 పోస్ట్ లతో నూతన డీఎస్సీ నోటిఫికేషన్ వేయాలని పీఆర్టీయూ మర్కుక్ మండల అధ్యక్ష-ప్రధాన కార్యదర్శులు రామకృష్ణా రెడ్డి, కుమార్ కోరారు. సోమవారం మండలంలోని పాములపర్తి, మర్కుక్, దామరకుంట, పాతూర్, ఎర్రవల్లి, యూసుఫ్ ఖాన్ పల్లి, వరదరాజ్ పల్లి, శివర్ వెంకటాపూర్, ఇప్పగూడెం, బావానందపూర్, కేజీబీవీ మర్కుక్, చేబర్తి పాఠశాలలలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్సీ కమిటీని వెంటనే వేసి ఐఆర్ ప్రకటించాలన్నారు, 2003 డీఎస్సీకి పాత పెన్షన్ మంజూరు చేస్తూ, 2004 తర్వాత అపాయింట్ అయిన ఉపాధ్యాయులందరికి సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీలకు రెగ్యులర్ పే స్కేల్ అమలు చేయాలని, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వై. తిరుపతి రెడ్డి, నీరడి లక్ష్మీ నారాయణ, వెంకటేశ్వర రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు షాబోద్దీన్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ చారీ, నాయకులు శ్రీధర్, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దిలీప్, ముత్తయ్య శ్రీనివాస్ తదితరులున్నారు.

వృత్తి విద్యా కోర్సులో చేరేందుకు స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ వృద్ధి విద్య కోర్సులో చేరుటకు ఈ నెల 29న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ప్రియదర్శిని తెలిపారు. ఫ్యాషన్ డిజైనింగ్ సిజిటి లో 31 సీట్లు ఖాళీగా ఉన్నాయని, అలాగే ఇంటర్ బైపీసీలో తొమ్మిది సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. వృత్తి విద్యా కోర్సుతో భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. మరింత సమాచారానికి 8919432377 నంబరులో సంప్రదించాలని తెలిపారు.

అంబేద్కర్ కాలనీలో బోరు మోటర్ ప్రారంభం

నవతెలంగాణ-దుబ్బాక: చెల్లాపూర్ 2వ వార్డులో నీటి కొరత ఉందని అంబేద్కర్ కాలనీవాసులు తెలుపగా సోమవారం నూతన బోరు మోటార్‌ను ప్రారంభించినట్లు కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి తెలిపారు. జిల్లా మంత్రి హరీష్ రావు, మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డిల ప్రత్యేక సహకారంతో నూతన బోరు మోటార్‌ను బిగించడం జరిగిందన్నారు. అంబేద్కర్ కాలనీ ప్రజల కష్టాలు తీర్చినందుకు జిల్లా మంత్రి హరీష్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలకు 2వ వార్డు కౌన్సిలర్ దేవలక్ష్మి సంజీవరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు, బీఆర్ఎస్ 2వ వార్డ్ అధ్యక్షుడు దుబ్బాక రవి, 46వ బూత్ అధ్యక్షుడు చెరుకు దేవరాజ్, యూత్ అధ్యక్షుడు యాదగిరి, మహిళాధ్యక్షురాలు దుబ్బాక పద్మ, నాయకులు గుండవెల్లి పోచయ్య, బొట్ల మల్లయ్య, గుండవెల్లి కిష్టయ్య, మద్దికుంట నర్సింలు, బొట్ల దేవరాజు, మద్దికుంట రాజు, ధర్మాజీపేట రమేష్, దావ రవి, దుబ్బాక అనిల్ పలువురున్నారు.

డిగ్రీలో చేరడానికి చివరి అవకాశం

నవ తెలంగాణ-సిద్దిపేట

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సిద్దిపేటలో ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ప్రభుత్వం దోస్త్ స్పెషల్ డ్రైవ్ ద్వారా చివరి అవకాశం కల్పించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జీవన్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆసక్తి గల విద్యార్థులు వెంటనే దోస్తు ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు. బిఏలో 37 , బీకాంలో 15, బీఎస్సీ లైఫ్ సైన్స్ లో 16, బీఎస్సీ ఫిజికల్ సైన్స్‌లో 33 సీట్లు ఖాళీ ఉన్నాయని, దరఖాస్తు చేసుకోవడానికి సెప్టెంబర్ 4 చివరి రోజు అని తెలిపారు.

జిల్లాలో యూరియా కొరత లేదు

- రైతులు యూరియా మోతాదుకు మించి వాడరాదు
- జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

నవతెలంగాణ-మర్కుక్



జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ తెలిపారు. సోమవారం మండలంలో గణేష్ పల్లి అగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని ఆయన మండల వ్యవసాయాధికారి నాగేందర్ రెడ్డితో కలసి సందర్శించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులు వరి, మొక్కజొన్న, ప్రత్తి పంటలకు ఎరువులు వేయటం జరుగుతుందన్నారు. అందువల్ల కాంప్లెక్స్ , పొటాష్ ఎరువుల కన్నా తక్కువ ధరలకే యూరియా దొరకటం వలన కొరతగా కనబడుతుందన్నారు. యూరియా వేసిన వెంటనే పైరు పచ్చగా కనిపిస్తుందని, దీంతో అధిక మోతాదులో యూరియాను వాడేందుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. దీని అధిక ఖర్చు చీడపీడల తాకిడి ఎక్కువవ్వడం, మళ్లీ వాటి నిర్మూలనకు పురుగు మందులను పిచికారి చేయడం, జరుగుతుందన్నారు. చివరగా రైతు జేబుకు చిల్లు తప్ప ఎలాంటి ఉపయోగం లేదన్నారు. రైతులకు కావాల్సిన మోతాదులో యూరియా ప్రతి మండలంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎక్కువ మోతాదులో యూరియా వేయడం వల్ల గాలిలో కలిసిపోతుందన్నారు. దీనివల్ల గాలి, నీరు కలుషితమవుతున్నాయనామన్నారు. ధాన్యపు పైర్లు విపరీతంగా పెరిగి, బరువు తట్టుకోలేక మొక్క వంగిపోయి నేలకు పడిపోవడం జరిగుందన్నారు. పూత ఆలస్యంగా వచ్చి పంటకాలం పొడిగించడం, తాలు గింజలు ఏర్పడటం వంటి నష్టాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు.మొక్క ఇతర పోషకాలను తీసుకోలేదు, తద్వారా పంట దిగుబడులు తగ్గుతాయన్నారు. కావున రైతులు పై పాటుగా భాస్వరం ఎరువులు వేయరాదని యూరియా పంటను బట్టి 25 నుంచి 30 కిలోలు పొటాష్ 10 నుంచి 15 వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల వ్యవసయాధికారి టి. నాగరాజు, రైతులు తదితరులున్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, లక్ష్మణ్ డిమాండ్

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



గత 13 రోజులుగా 2వ ఏఎన్ఎంలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ అన్నారు సోమవారం సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సిద్దిపేటలో సెకండ్ ఏఎన్ఎంలతో కలిసి బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ నుంచి బ్లాక్ ఆఫీసు చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ మాట్లాడుతూ సెకండ్ ఏఎన్ఎంలు గత పదిహేను సంవత్సరాలుగా పిహెచ్‌సిలలో పనిచేస్తున్నరన్నారు. కరోనా కష్టకాలంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని పనిచేసారని, కొంత మంది ఏఎన్ఎమ్ కరోనాతో చనిపోయిన కూడ ప్రభుత్వం కనీసం స్పందించలేదన్నారు. ఇంట్లో వున్న వారికి కరోనా వస్తే ఒక రూములో వారిని వుంచి ఇంటి కుటుంబ సభ్యులు వారి దగ్గరకు వెళ్ళడానికి సంకోచించారని, కానీ రెండవ ఏఎన్ఎం లు మాత్రం కరోనా కిట్‌లు వేసుకొని వారికి ట్రీటుమెంటు చేశారన్నారు. కొన్ని పి హెచ్ సిలలో రెండవ ఏ ఎన్ ఎం లను అధికారులు బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆది రంగారెడ్డి, సహాయ కార్యదర్శి బెక్కంటి సంపత్ ఏఎన్ఎమ్ నాయకులు బాలమని, సరిత, వనజ బాబామ్మ, బలనర్సవ్వ, జన్నీలక్ష్మీ, నాగలక్ష్మి, భాగ్యలక్ష్మి హామీద, సునీత పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గజ్వేల్ వెంకట కిరణ్

నవతెలంగాణ-జగదేవపూర్



గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాల విద్యా వ్యవస్థలో నెలకొన్న విద్యారంగ సమస్యలన్నీ ఎక్కడివక్కడ ఉండడం వల్ల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి నెలకొందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకట్ కిరణ్ సోమవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నష్టపోతున్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా నెలకొని ఉంది అని ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు నిర్వహించాలన్నారు. పాఠశాలల్లో స్కావెంజర్లు నియమించాలని, విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను రిక్రూట్ చేయాలని, మోడల్ స్కూల్, కేజీబీవీ లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. ఐఆర్ ప్రకటించాలని, సీపీఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను తిరిగి ప్రవేశపెట్టాలని పండిట్, పీఈటీల సమస్యలను ప్రభుత్వ చొరవతో పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంఘము ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వివిధ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 1న జరిగే మహాధర్నాలో ఉపాధ్యాయులందరూ తప్పక పాల్గొని విజయవంతం చేసి సమస్యల సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ మండల అధ్యక్షులు ఎం శివుడు ,ప్రధాన కార్యదర్శి పి రాజనర్సింహ, మండల నాయకులు చేర్యాల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

పూటకో పార్టీ మార్చే చరిత్ర మైనంపల్లి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



పూటకో పార్టీ మార్చే మైనంపల్లి హన్మంతరావుకు మంత్రి హరీష్ రావును విమర్శించే నైతిక హక్కు లేదని దుబ్బాక మండల బీఆర్ఎస్ నాయకులు, పద్మానాభునిపల్లి గ్రామ సోషల్ మీడియా అధ్యక్షుడు మండల పరమేష్ అన్నారు. సోమవారం దుబ్బాక మండల పరిధిలోని పద్మనాభునిపల్లి గ్రామంలో వారు విలేకరులతో మాట్లాడారు. మంత్రి హరీశ్ రావుపై మైనంపల్లి చేసిన అనుచిత వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామన్నారు. బేషరతుగా మంత్రికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిచో మైనంపల్లిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ అధిష్ఠానాన్ని కోరారు. స్వరాష్ట్ర సాధనలో మంత్రి హరీష్ ఎంత కృషి చేశారో తెలియదా అని ప్రశ్నించారు. పూటకో పార్టీ మారే చరిత్ర మీది కాదా అని ఎద్దేవా చేశారు.

రేణుక ఎల్లమ్మ గుడిలో పూజలు చేసిన మంత్రి

నవతెలంగాణ-కొండపాక: రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కొండపాక మండలం దుద్దెడ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఆదివారం రాత్రి సిద్దిపేట కోమటి చెరువులో జరిగిన మహా డ్రోన్ షోలో పాల్గొన్న మంత్రి దారి మధ్యలో ఉన్న దుద్దెడ దేవాలయం వద్ద కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహాదేవ్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ సంఘం ప్రతినిధులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు బాలచందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రైతుబ ంధు సమితి కోఆర్డినేటర్



దుర్గయ్య తదితరులు ఉన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పాఠశాలలో 6,7,8,9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేస్తున్నట్లు ప్రిన్సిపల్ వెంకన్న తెలిపారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో 6, 7, 8, 9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లను సెప్టెంబర్ 2 తేదీన పరీక్ష ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించి భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు తమ స్టడీ సర్టిఫికేట్, బోనఫైడ్, ఆధార్ కార్డ్‌లతో పాఠశాలకు హాజరు కావాలని ఆయన కోరారు

ప్లాస్టిక్‌ని నివారిద్దాం.. స్వచ్ సిద్దిపేటకు అడుగులు వేద్దాం

నవ తెలంగాణ-సిద్దిపేట



ఫ్రెండ్స్ మార్నింగ్ వాకర్స్ అందరు కలిసి కోమటి చెరువు నెక్లెస్ రోడ్డులో ప్లాస్టిక్ వస్తువులను తొలగించడం జరిగిందని 37వ వార్డ్ బీఆర్ఎస్ నాయకులు సాకి ఆనంద్ తెలిపారు. ప్లాస్టిక్ చెత్తను అక్కడే ఉన్న డస్ట్ బీన్‌లో వేశామని, ప్లాస్టిక్‌పై చిన్న పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. కోమటి చెరువు నక్లెస్ రోడ్‌లో జరిగిన డ్రోన్ షో కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ ప్రజలు, చిన్ను పిల్లలు, పెద్దలు ప్రతి ఒక్కరు వచ్చి ఇట్టి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారన్నారు. కానీ ప్లాస్టిక్‌పై అవగాహన లేని చిన్న పిల్లలు బాటిల్స్, లేస్ ప్యాకెట్స్, కురుకురే ప్యాకెట్స్ నక్లెస్ రోడ్‌లో ఎక్కడపడితే అక్కడ వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నయ్య గారి చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ బాల సుందరం, కొప్పురపు నర్సింహా రెడ్డి (రిటైర్డ్ ప్రిన్సిపాల్ డిగ్రీ కాలేజీ), గుర్రం శ్రీనివాస్ రెడ్డి, దుస్స శ్రీను, కిషన్, సాకి మల్లేశం పాల్గొన్నారు.

సంగారెడ్డి అసెంబ్లీ కాంగ్రెస్ టికెట్ వీరశైవ లింగాయత్‌లకు ఇవ్వాలి


నవతెలంగాణ - సంగారెడ్డి



కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి అసెంబ్లీ టికెట్ వీరశైవ లింగాయత్‌లకు అవకాశం ఇవ్వాలని పి.సంగమేశ్వర్ కోరారు. సోమవారం సంగారెడ్డి మంజీరా హెూటల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి అసెంబ్లీ కాంగ్రెస్ టికెట్ లింగాయత్‌లకు ఇవ్వాలని కోరారు. తనకు టికెట్ ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నానని వెల్లడించారు. రాష్ట్రంలో 40 శాతం లింగాయతులు ఉన్న బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ టికెట్ కూడా ప్రకటించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో జిల్లా సీనియర్ నాయకులుగా పని చేస్తున్నానని అన్నారు. టిడిపిలో స్కోర్ చైర్మన్‌గా లీగల్ సెల్ కన్వీనర్‌గా పని చేసిన అనుభవం ఉందన్నారు. వీరశైవ లింగాయత్ జిల్లా సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా పనిచేస్తున్నానని అన్నారు. ఈసారి తప్పకుండా కాంగ్రెస్ టికెట్ లింగాయత్‌లకు ఇవ్వాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, వీరన్న, రవీందర్, మల్లికార్జున్, ప్రసాద్, బస్వరాజ్, సంగిశెట్టి, జలాల్, నాగన్న, తుమ్మలపల్లి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

ప్రతిభా బంగారు నంది అవార్డ్ అందుకున్న మంకాల నవీన్

నవ తెలంగాణ-సిద్దిపేట



హైదరాబాద్ రవీంద్రభారతిలో శ్రీ మంజునాథ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంజుల గౌడ్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ ఫౌండేషన్ ద్వారా ప్రతిభా బంగారు నంది అవార్డ్‌ను పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సిద్దిపేటకు చెందిన మంకాల నవీన్ కుమార్ ఆదివారం రాత్రి అందుకున్నారు. ఈ సందర్భముగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంజుల గౌడ్ మాట్లాడుతూ మాంకాల నవీన్ కుమార్ ప్రస్తుతం సిద్దిపేట శ్రీ సంతోషిమాత దేవాలయం సిద్దిపేట చైర్మెన్‌గా ఉన్నారన్నారు. ఇతడు పలు సేవా సంస్థలు వాసవి క్లబ్స్, ఆర్యవైశ్య మహాసభ, అలయన్స్ క్లబ్స్, అమర్నాథ్ అన్నదాన సేవా సమితి, కేదార్నాథ్ అన్నదాన సేవా సమితి ఇలా పలు సేవా సంస్థల ద్వారా, తన వ్యక్తిగత భావాలతో సేవలను అందిస్తున్నారన్నారు. మా ఫౌండేషన్ ద్వారా ప్రతిభ బంగారు నంది పురస్కారం 2023-24ను అందించి, అభినందించడం జరిగిందని తెలిపారు.

సిద్దిపేటలో మంత్రి ఒరగబెట్టిందేమీ లేదు

నవతెలంగాణ-నంగునూరు



అభివృద్ధి అంటే రోడ్లు, బిల్డింగ్ లేనని, అన్ని నియోజకవర్గాలలో జరిగిన పనులే సిద్దిపేటలో జరిగాయని ఇందులో హరీష్ రావు ప్రత్యేకంగా ఒరగబెట్టిందేమీ లేదని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి స్పష్టం చేశారు. సోమవారం నంగునూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండు ఎకరాలు భూమి మాత్రమే ఉండి రబ్బర్ చెప్పులతో తిరిగిన హరీష్ రావుకు నేడు వేల ఎకరాల భూములు, వేల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయో సిద్దిపేట ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కోమటి చెరువు అభివృద్ధి అనే గొప్పలు చెప్పే హరీష్ రావు ఆ అభివృద్ధిలో జరిగిన అవినీతి ఎంతనో చెప్పాలని నిలదీశారు. అభివృద్ధికి కాదు అవినీతికి ఐకాన్ మంత్రి హరీష్ రావు అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని విమర్శన చేసే ముందు గతంలో ఇచ్చిన హామీలు మరిచిపోయిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ను విమర్శించడం విడ్డురంగా ఉందని వాపోయారు.ఈ కార్యక్రమంలో నాయకులు అనరాజు నాగరాజు,ఘనపూర్ రమేష్, మోత్యార్ ప్రవీణ్, దేవులపల్లి దేవేందర్, అనరాజు దశరథం తదితరులు పాల్గొన్నారు.


రాఖీ పౌర్ణమికి అదనంగా 14 బస్సులు

నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రయాణికుల కొరకు రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు ప్రయాణికుల రద్దీకనుగుణంగా వివిధ రూట్లలో సిద్దిపేట డిపో నుంచి అదనంగా 14 బస్సులు నడిపిస్తున్నట్లు డిపో మేనేజర్ వై.సుఖేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, ఆర్టీసీ బస్సులలోనే సుఖవంతంగా, సౌకర్యవంతంగా ప్రయాణించాలని, ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సూచించారు.

దుద్యాల రోడ్డు బీటీ పనులు ప్రారంభం


నవ తెలంగాణ వట్ పల్లి



మండలంలోని దుద్యాల రోడ్డు బీటీ పనులను వరం చైర్మన్ వీరారెడ్డి సోమవారం ప్రారంభించారు. రెండు సంవత్సరాలుగా కంకర వేసి బి టి పనులు చేపట్టకపోవడంతో ద్విచక్ర వాహనాలు త్రి చక్రవాహనాలు నడిపేందుకు వాహనదారులు నరకయాతన అనుభవించవలసి వచ్చింది. అదుపు తప్పితే అధోగతి తప్ప పురోగతి లేని పరిస్థితి ఉండేది. గత కొన్ని నెలలుగా ఆగుతూ సాగుతూ నిలిచిపోవడంతో ఇప్పుడైనా ఈసారైనా బి టీ పనులతోనైనా రోడ్డు పనులకు మోక్షము పూర్తిస్థాయిలో లభించి ముగుస్తుందా లేదా అనే అనుమానాలు సందేహాలు ఈ ప్రాంత ప్రజలు వ్యక్తపరుస్తున్నారు. వట్ పల్లి నుండి దుద్యాల గ్రామం వరకు2. 83. కిలో మీటర్ల కు 171.86. కోట్ల నిధుల ను కేటాయించరు.ఎట్టకేలకు రెండు సంవత్సరాల తర్వాత ప్రారంభం కావడంతో ఈ ప్రాంత ప్రజలు కంకర కష్టాలు తీరనున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫారం అధ్యక్షులు నర్సింలు. బిఆర్ఎస్ నాయకులు పత్రి నర్సింలు బసవరాజ్ గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రకాశం పాల్గొన్నారు.


విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ

నవతెలంగాణ - పటాన్ చెరు



పేద విద్యార్థులు చదువు తున్న పాఠశాలలకే ఉచిత బస్ పాస్‌లు అందజేస్తున్నట్లు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సౌజన్యంతో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు ఆర్టీసీ ఉచిత బస్‌పాస్‌లు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకప్పుడు బస్ పాస్ తీసుకోవాలంటే సనత్ నగర్ వరకు వెళ్లి లైన్ లో గంటల తరబడి నిలబడి... ఒకవేల ఆ రోజు కాకపోతే మరుసటి రోజు మళ్ళీ వరుసలో నిలబడి బస్ పాస్ తీసుకునే వారమన్నారు. ఇప్పుడు కేసీఆర్ ప్రభుత్వం వచ్చాకా ఆ ఇబ్బంది లేకుండా విద్యార్థులకు నామ మాత్రపు ఫీజుతో బస్ పాస్ స్థానికంగానే ఇవ్వడం జరుగుతుందన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థినులు ఆ నామమాత్రపు రుసుం కూడా లేకుండా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆ రుసుం చెల్లిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని దూరప్రాంత విద్యార్థినీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆండాళ్, మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్, టి ఎస్ ఆర్ టి సి అధికారి విజయ భాస్కర్ రెడ్డి, ఎంఈఓ పి పి రాథోడ్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సీతాలక్ష్మి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం 1న చలో హైదరాబాద్




నవ తెలంగాణ - పటాన్ చెరు

విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం వచ్చేనెల 1న చలో హైదరాబాద్ మహాధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బి.సాయిలు, పి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలంటూ పలు సమస్యల సాధన కోసం తలపెట్టిన జీపు జాత సోమవారం పటాన్ చెరు, రామచంద్రపురం, అమీన్పూర్ మండలాల్లోని పలు పాఠశాలలను సందర్శించింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు బి. సాయిలు, పి. శ్రీనివాసరావు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడి , గడువు ముగిసినందున పిఆర్సి కమిటీ వేయాలని, ఐ ఆర్ ప్రకటించి అమలు చేయాలని, పాఠశాలల్లోని సబ్జెక్టు టీచర్ ల కొరతను తీర్చడానికి వెంటనే ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ, రెసిడెన్షియల్, మోడల్ స్కూల్ టీచర్లకు హెల్త్ కార్డులు సమస్యల సాధన కోసం వచ్చేనెల ఒకటిన్న తలపెట్టిన చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ మహాధర్నాను ఉపాధ్యాయ లోకం పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూఎస్ పిసి నాయకులు ఆర్. సింహాచలం, ఎం. విజయానంద్, కే. శంకర్,అమీన్పూర్, పటాన్ చెరు మండల అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్ ,ఏసు పాదం అమీన్పూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు విజేత ,శివరాజులు, ఆర్సిపూర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్ ,డేనియల్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆయుష్ మాన్ భారత్.. ఆరోగ్యశ్రీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఆరోగ్య మిత్రా జి.వెంకట్ రెడ్డి
నవతెలంగాణ-తొగుట



పేదప్రజల కొరకు అమలౌతున్న ఆరోగ్యశ్రీని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యమిత్ర వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయ న ఆరోగ్యశ్రీ అధికారుల సూచన మేరకు తొగుట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థుల కు,సిబ్బందికి ఆరోగ్యశ్రీ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న ఈ పథకంలో ప్రతి కుటుంబానికి ఒక సంవత్సరా నికి రూ.5 లక్షల వరకు వైద్యానికి ఖర్చు చేసుకోవ చ్చని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం పొందే ప్రతీ కుటుంబం దీనికి అర్హులని అన్నారు.గుండె,కిడ్నీ వంటి పెద్ద పెద్ద ఆపరేషన్ లు, గర్భాశయ సమస్యలు పరీక్షలు,అపెండెక్స్ వంటి జనరల్ ఆపరేషన్లు ఇలా 1600 పైగా జబ్బు లకు దీని ద్వారా ఉచిత వైద్యం పొందవచ్చని అన్నారు.ప్రతి నెట్వర్క్ హాస్పిటల్ నందు ప్రధాన ద్వారం వద్ద ఆరోగ్య శ్రీ హెల్ప్ డెస్క్ ఉంటుందని అందులో మేము(ఆరోగ్య మిత్రా) మీయొక్క సమస్య తెలుసుకొని కార్డ్ నీ ఆన్లైన్ లో పరిశీలించి తగు డాక్టర్ వద్ద ఉచిత వైద్యం అందేలా చూస్తా మని చెప్పారు.పేషంట్ హాస్పిటల్ లో ఉన్నంతవ రకు వైద్యం తో పాటు ఉచిత బోజన వసతి, మందులు అందేలా తగు జాగ్రత్తలు తీసుకుంటామ ని అన్నారు.డిశ్చార్జ్ సమయంలో 11 రోజుల వరకు మందులు, బస్ ఛార్జీలు హాస్పిటల్ వారిచే ఇప్పించి పంపుతాం అన్నారు. వీటి అన్నింటి పై అవగాహన కల్పించి చేందుకు ఆరోగ్యమిత్రా తో పాటు డివిజనల్ టీమ్ లీడర్ ఫోన్ నెంబర్ లని వారి నోటీస్ బోర్డ్ పై అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా


నవతెలంగాణ జగదేవపూర్



జగదేవ్‌పూర్ మండలంలోని రైతులకు సరిపడా యూరియా, ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ ఆదికారి వసంత రావు సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రతిరోజు జగదేవ పూర్ మండలంలో సుమారు 700 నుండి 1000 బస్తాలు, 2 లారిల యూరియా బస్తాలు సరపర పంపిణి చేయడం జరుగుతుంది అని తెలిపారు. రైతులు ఎవరు యూరియా దొరకడం లేదని వదంతులు నమ్మవద్దు అన్నారు. కోందరు రైతులు యూరియా దోరకడం లేదని పెద్ద మొత్తం లో కొని బస్తాలు ఇంట్లో నిల్వపెట్టుకుంటున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈరకంగా ఎవరు కూడా ఇంట్లో నిల్వా చేయవద్దు, రైతులకు సరిపడ ఎరువులు ప్రభుత్వము, వ్యవసాయ శాఖ ద్వారా సరపర చేయుడం జర్గుతుంది అని తెలిపారు. రైతులు ఎకరాకు సగం బస్తా కాని ఒక బస్తా మాత్రమే యూరియా వాడాలి కానీ అధిక మోతాదులో యూరియా వాడినచో తెగుళ్ల ,పురుగుల ఉధృతి పెరిగి పంట నష్టం జరుగుతుందని అన్నారు. కావున రైతు సోదరులు మోతాదుకు మించి ఎరువులు వాడరాదు అని వ్యవసాయ శాఖ ద్వార తెలిపారు. మంగళవారం కూడ 500 బస్తాలు జగదేవ్ పూర్ మరియు 1000 బస్తాలు మునిగడపకు, 3 లారీల యూరియా రైతులకు అదుబాటులో ఉందన్నారు.

కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నియామకం

చిలువేరు శ్రీనివాస్ రెడ్డికి నియామకపత్రం అందజేత
నవతెలంగాణ-బెజ్జంకి



కాంగ్రెస పార్టీ కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన చిలువేరు శ్రీనివాస్ రెడ్డి నియామకమైయ్యారు. సోమవారం కిసాల్ సెల్ రాష్ట్రాధ్యక్షుడు అన్వేశ్ రెడ్డి హైదరాబాద్ గాంధీ భవనం యందు శ్రీనివాస్ రెడ్డికి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకపత్రమందజేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లాధ్యక్షుడు తాముకుంట నర్సారెడ్డి, కరీంనగర్ జిల్లాధ్యక్షుడు సత్యనారాయణ,మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్,కిసాన్ సెల్ జిల్లాధ్యక్షుడు బాలకృష్ణ రెడ్డి,మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డికి శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు రొడ్డ మల్లేశం పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ దంపతులు

గజ్వేల్ శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న చైర్మన్ దంపతులు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



గజ్వేల్ శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయాన్ని మున్సిపల్ చైర్మన్ దంపతులు ఎన్సీ.రాజమౌళి అనసూయ దర్శించుకున్నారు. సోమవారం గజ్వేల్ లోని పురాతన శ్రీ సీతారామ ఉమామహేశ్వర దేవాలయంలో సోమవారం నిజ శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సీతారామ ఉమామహేశ్వర కమిటీ దేవాలయ నిర్మాణం గురించి వివరించారన్నారు.గుడి ప్రాంగణంలో పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కల తొలగించాలని పేర్కొన్నారన్నారు. వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మున్సిపల్ సిబ్బందికి ఫోన్ ద్వారా దేవాలయంలో ఉన్నటువంటి గడ్డిని చెత్తను వెంటనే శుభ్రం చేయవలసిందిగా ఆదేశించారు. ప్రస్తుతం శ్రావణమాసం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పూజలు నిర్వహిస్తారని సూచించారు. వెంటనే ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రంగా ఉండే విదంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎన్సీ. రాజమౌళి కి శ్రీ సీతారామ ఉమామహేశ్వర దేవాలయం కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తూము శ్రీధర్,కళ్యాణ్ కర్ నర్సింగరావు, బాల్ కుమార్,నంద కిషోర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు తిరుపతన్న అండ

నవతెలంగాణ-అక్కన్నపేట



పేదలకు అండగా నేనున్నానంటూ పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు అక్కన్నపేట మండలానికి చెందిన గిరిజన యువకుడు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు ధరావత్ తిరుపతి నాయక్. మండల కేంద్రంలో మిట్టపల్లి సమ్మక్క అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దహన సంస్కారాలకు రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అర్జున్ నాయక్, పెద్దరామయ్య, జిల్ల సంజీవ్, మొగిలి సురేష్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

డిగ్రీలో ప్రవేశాలకు సెప్టెంబర్ 4 వరకు అవకాశం


నవతెలంగాణ- దుబ్బాక



ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థిని,విద్యార్థులు డిగ్రీలో ప్రవేశాలు పొందేందుకు సెప్టెంబర్ 4 వరకు అవకాశం ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భానోత్ రమేష్ తెలిపారు.సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన మాట్లాడారు.తమ కళాశాలలో బీకాం లో 25 ,బీఎస్సీ బి.జెడ్.సి లో 40 , బిఏ లో 98 ఖాళీలున్నట్లు వెల్లడించారు.మిగిలి ఉన్న సీట్ల కోసం సెప్టెంబర్ 4 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ రమేష్ కోరారు.


అట్టహసంగా ప్రారంభమైన ఎస్.జీ.ఎఫ్ క్రీడలు

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వోన్నత పాఠశాల క్రీడా మైదానంలో అండర్ 14,17 ఎస్.జీ.ఎఫ్ క్రీడలు సోమవారం అట్టహసంగా ప్రారంభమయ్యాయి.సర్పంచ్ ద్యావనపల్లి మంజుల ముఖ్య అతిథిగా హాజరై ఎంఈఓ పావనితో కలిసి ఎస్.డీ.ఎఫ్ క్రీడలను ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లేటిక్స్ క్రీడలు నిర్వహించామని ఎంఈఓ పావని తెలిపారు. మండలంలోని అయా గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు హజరయ్యారు.

సబ్సిడీ కింద స్ప్రింక్లర్లు



నవతెలంగాణ-మర్కుక్ : సబ్సిడీ కింద స్ప్రింక్లర్లు అవసరమున్న రైతులు మర్కుక్ రైతు వేదికలో సతీష్ 9951610407 సెల్‌లో సంప్రదిం చాలని మర్కుక్ మండల వ్యవసాయాదికారి డా.టి.నాగేందర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ప్రింకర్లు అవసరమున్న రైతులు పట్టా పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డ్ జిరాక్స్,1 బి జిరాక్స్ ,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, కరెంట్ బిల్ జిరాక్స్,మీ సేవ లో రిజిస్ట్రేషన్ చేసిన పామ్,పాస్ ఫొటోస్,క్యాస్ట్ సర్టిఫికెట్ (బిసీ,ఎస్సీ, ఎస్టీ,)లకు ,బాండ్ పేపర్ నోటరీ సంబంధిత పత్రాలు జత చేసి రైతు వేదికలో ఇవ్వలని సూచించారు.ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - నిజాంపేట : మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన నిర్మలమ్మ (67) గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి మడ్యాం బాలకృష్ణ, టీపీసీసీ సభ్యులు సుప్రభాతరావులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరంవారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి,అసిన్ మొల్ సాబ్, డాకిస్వామి, అల్లాడి వెంకటేష్,ప్రవీణ్ కుమార్,మాసుల సిద్ధ రాములు,అజీజ్, జాకీర్,నవీన్ చౌదరి,తలహా,మల్లేశంలు పాల్గొన్నారు.

గొట్టం కోటేశ్వర్ కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ మిరుదొడ్డి



తోటి స్నేహితుడు గొట్టం కోటేశ్వర్ మృతి చెందడం బాధాకరమని, తనతో చదువుకున్న మిత్రులు కలిసి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని ఇటీవలే దురదృష్టవశాత్తు గొట్టం కోటేశ్వర్ మరణించారు. వారి కుటుంబ సభ్యులను 2009 - 2010 ఎస్ ఎస్ సి బ్యాచ్ స్నేహితులు పరామర్శించారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.12,500 అందజేశారు. కార్యక్రమంలో మిత్రులు మద్దెల మహేష్, వంగ నవీన్, చింతమడక బాలకిషన్, బేక్కంటి ప్రశాంత్, మొగుళ్ళ కుమార్,పక్కిరుగల్ల యాదగిరి, సిద్దాల శేఖర్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల చేరిక

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని బేగంపేట, తలారివానిపల్లి గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన అయా పార్టీల శ్రేణులను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరినట్టు అయా శ్రేణులు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గొర్రెల సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలి

నవతెలంగాణ-చేర్యాల



గొర్రెల కాపర్ల సొసైటీకి ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఈరి భూమయ్య సోమవారం వీరభద్ర గార్డెన్‌లో స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. చేర్యాల ప్రాంతంలో గత 8 సంవత్సరాల నుండి గొర్రెల మేకల పెంపకం దారుల సొసైటీ ఎన్నికల నిర్వహించకపోవడం మూలంగా ఎలాంటి అభివృద్ధి జరగలేదని,500 మందికి చొప్పున నూతన సభ్యత్వ సౌకర్యం కల్పించి, పశువుల వైద్యాధికారితో సభ్యత్వం చేర్పించి వెంటనే ఎన్నికల నిర్వహించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో బండారి సిద్దులు, ఏగుర్ల ఎల్లయ్య, ఈరి మల్లయ్య, శంకర్ తదితరులు ఉన్నారు.

పేద కుటుంబాలకు కో ఆప్షన్ సభ్యుల భరోసా

నవ తెలంగాణ రాయపోల్




బాధిత నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో ఆదుకుని దుబ్బాక నియోజకవర్గ కో ఆప్షన్ సభ్యులు భరోసా కల్పించడం జరిగిందని సిద్దిపేట జిల్లా సభ్యులు మహమ్మద్ రహీమొద్దీన్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన మహమ్మద్ షారుక్ ఖాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రంలో నిరుపేద ముస్లిం కుటుంబానికి చెందిన మహమ్మద్ జహంగీర్ కుమారుడు మహమ్మద్ షారుఖ్ ఖాన్ ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబాన్ని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక నియోజకవర్గ కో ఆప్షన్ సభ్యులు అందరం కలిసి పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో చేతికి వచ్చిన కుమారుడు, మృతి చెందడం ఆ కుటుంబం కోలుకోవాలని పరిస్థితులో ఉందన్నారు. ఇటీవలనే జహంగీర్ కుమార్తె వివాహం నిశ్చయం కావడం, చెల్లి వివాహనికి చేయడానికి ఆర్థికంగ బారం అవుతందని భావించి మానసికంగా కృంగిపోయి మృతి చెందడం బాధాకరం అన్నారు.భవిష్యత్ లో జహింగీర్ కుమార్తె వివాహనికి కూడా మా వంతు సహకారం అందజేస్తామని, పేద కుటుంబాలకు మన వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోలు కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ పర్వేజ్, దౌల్తాబాద్ కోఆప్షన్ సభ్యులు హైమద్, తొగుట కో ఆప్షన్లి సభ్యులు ఖలీమొద్దీన్, మిరుదొడ్డి కోఆప్షన్ సభ్యులు హైమద్, దుబ్బాక కో ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, దుబ్బాక మున్సిపల్ కోఆప్షన్ ఆసిఫ్ ఖాన్, రాయపోల్ సదర్ యూసుఫ్, బీ ఆర్ ఎస్ నాయకులు మంజూర్, ఇషాక్, అక్బర్, రఫీ పాల్గొన్నారు.

దోస్త్ రిజిస్ట్రేషన్ గడువు సెప్టెంబర్ 4 పొడిగింపు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్ : 2023-24 సంవత్సరం లో దోస్త్ రిజిస్ట్రేషన్ గడువు సెప్టెంబర్ 4 వరకు పొడగించడం జరిగిందని ప్రభుత్వ ఉమెన్స్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఉమా శశి అన్నారు.సోమవారం విద్యార్థుల దోస్త్ గడువు పెంపును ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిగ్రీ అడ్మిషన్లు చివరి దశకు చేరుకున్నాయని రిజిస్ట్రేషన్ చేసుకోని వారు సెప్టెంబర్ నాలుగు లోపు చేసుకోవాలని సూచించారు. దోస్త్ రిజిస్ట్రేషన్ చేసుకుని విద్యార్థులు వెంటనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. డిగ్రీ కాలేజీలో బీఏ కోర్స్ 90, బీకాం 90, బిఎస్సి లైఫ్ సైన్స్ 28, బిఎస్సీ ఫిజికల్ సైన్స్ 88, అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. కాలేజీలో గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం ప్రత్యేక చొరవతో ఇన్ని సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ను కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని సందేహాలు ఉంటే అక్కడికి వచ్చి క్లియర్ చేసుకోవాలన్నారు.

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సంగారెడ్డి డీఎస్పీ రమేష్ అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ సూచనల మేరకు డీఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి ఆటో డ్రైవర్లతో వై ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి డీఎస్పీ రమేష్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఫిట్నెస్ సర్టిఫికెట్, పొల్యూషన్ సర్టిఫికెట్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. ఆటో డ్రైవర్ యూనిఫామ్ కలిగి ఉండాలన్నారు. ఎవరైనా కేసులో బాధితులు అయినచో మీ కుటుంబాలు ఆర్థిక పరిస్థితులు రోడ్లపై పడతాయన్నారు. ఆటోలలో ప్యాసింజర్ ఎక్కినప్పుడు విలువైన వస్తువులు, డబ్బులు మర్చిపోయినప్పుడు పీఎస్‌లో అప్పగించాలని తెలిపారు. ఆటో నడిపినప్పుడు మద్యం సేవించి ఎవరైనా స్త్రీలు ఎక్కినప్పుడు వారిపై బల ప్రయోగం చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. అందరూ పోలీసులకు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో టౌన్ సీఐ శ్రీధర్ రెడ్డి, రూరల్ సీఐ సుధీర్ కుమార్ ట్రాఫిక్ సిఐ నాగరాజు, ఆటో యూనియన్ నాయకులు తాహెర్ భాష, ఆటో డ్రైవర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఖాజీపల్లి బోనాల పండుగ


నవతెలంగాణ ఐడిఏ బొల్లారం



ఖాజీపల్లి గ్రామ ఎంపిటిసి శ్రీ ఆకుల భార్గవ్ ఆధ్వర్యంలో సోమవారం బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారిని ఖాజీపల్లి గ్రామస్తులు ఘనంగా సన్మానించడం జరిగింది. అనిల్ రెడ్డి మాట్లాడుతూ"ఆ అమ్మవారి ఆశీస్సులు,చల్లని దీవెనలు గ్రామ మరియు పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలపైన ఉండాలని, గ్రామానికి ఎటువంటి సహాయమైన వెనకాడకుండా నిలబడతానని గ్రామ ప్రజలకు తనపైన మరియు తమ కుటుంబం పైన ఆదరాభిమానాలకు జీవితాంతం రుణపడి ఉంటానని" అన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గాభవాని యూత్ సభ్యులు రహుఫ్, నరేష్,కుమార్,జితేందర్, మహేష్,గణేష్,అనిల్ పాల్గొన్నారు.

పదవిలేకున్నా మాజీ సర్పంచ్ దాతృత్వం

నవతెలంగాణ-బెజ్జంకి



అతనో మండల కేంద్రానికి మాజీ సర్పంచ్.ప్రస్తుతం తన జీవానోపాధి కోసం కారు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పదవులుంటేనే ప్రజల విజ్ఞప్తులు పట్టించుకొని ప్రజా ప్రతినిధులున్న ఈ రోజుల్లో ఏ పదవి లేకున్నా ఒక సామాన్యుడిగా జీవనం సాగిస్తూ తన ప్రజల విజ్ఞప్తుల పరిష్కారం కోసం తనదైన శైలిలో స్పందించి సమస్యను పరిష్కరించిన తన దాతృత్వాన్ని చాటాడు మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య.ఇటీవల కురిసిన వర్షాల వల్ల మండల కేంద్రంలోని కల్లేపల్లి గ్రామం వైపు వెళ్లే ప్రధాన రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రయాణికులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.సమస్యను పలుమార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని చివరి యత్నంగా సమస్యను సోమవారం గ్రామస్తులు బోనగం రాజేశం,బోనాల లింగయ్య మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య దృష్టికి తీసుకువెళ్లామని వెంటనే స్పందించి తన స్వంత ఖర్చులతో మట్టితో గుంతలను పూడ్చి చదును చేయించారని గ్రామస్తులు తెలిపారు. పదవిలేకున్నా ప్రజా క్షేమం కోసం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించిన మాజీ సర్పంచ్ నర్సయ్యకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

రచనకు భాష ప్రాణాధారం

నేడు తెలుగు భాషా దినోత్సవం
నవ తెలంగాణ - సిద్దిపేట


ఏ భాషా సాహిత్యాలైనా ఆ ప్రాంత జీవన స్థితిగతులను, చారిత్రక ప్రాధాన్యతలను వ్యక్తపరిచే అమూల్య సాధనాలు. ఆ క్రమంలో తెలుగునేల ప్రాశస్త్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనత సాహిత్యానికే దక్కుతుంది. రచనకు భాష ప్రాణాధారం. ఆ భాషా శైలి జన వ్యవహారానికి దగ్గరగా ఉంటే ఆ రచన దేదీప్యమానమవుతుంది. తదనుగుణంగా ఏ భాష పుస్తక భాష కావాలి, ఏ భాష రచనా భాష కావాలనే గొప్ప ఆలోచనల పరంపరలో తెలుగు నేలపై భాషోద్యమాలు పెల్లుబికాయి. వ్యావహారికానికే పట్టం గట్టాలనే ఆలోచనలతో ఉద్యమానికి సైరన్ ఊదిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి పంతులు. ఆయన జన్మదినం నేడు. సమాజ, సాంస్కృతిక అభివృద్ధికి ముఖ్యమైన వాటిలో భాష ఒకటి. నాగరికతను,సంస్కృతిని,ప్రజాజీవనాన్ని భాష ప్రతిబింబిస్తుంది.భాష కేవలం భావవ్యక్తీకరణ, భావప్రకటన సాధనంగానే కాక భావాలను సమైక్యపరిచి భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించటానికి ఎంతో దోహదం చేస్తుంది. తెలుగు భాష చక్కని మాధుర్యానికి, పలుకుబడులకు, నుడికారములకు పుట్టినిల్లు. 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని శ్రీకృష్ణ దేవరాయలు మాతృభాషాభిమానానికి మేలుకొలుపు లాంటిది."తేనేతేటల నవకుంపు సోనలకును సాటియగును మా తెలుగు భాషమ తల్లి" అని సురవరం ప్రతాపరెడ్డి కీర్తించినారు. పాశ్చాత్య మేధావులు సైతం "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని మన తెలుగు భాష గొప్పతనాన్ని ప్రశంసించారు. అదేవిధంగా భాష ఉద్యమంలో భాగంగా మొదట గ్రాంథిక భాష ప్రాధాన్యత సంతరించుకున్నప్పటికీ తరువాత వ్యవహారిక భాషోద్యమ పితామహుడుగా పేరుగాంచిన గిడుగు రామ్మూర్తి పంతులు శ్రీకాకుళం జిల్లా పర్వతాలపేటలో వీర్రాజు వెంకాయమ్మ దంపతులకు 1863 ఆగస్టు 29 న జన్మించాడు.ఆయన 1910 సంవత్సరంలో గ్రాంథిక భాషకు వ్యతిరేకంగా వ్యావహారిక భాష ఉద్యమాన్ని లేవనెత్తారు.దానిలో భాగంగానే అనేక భాష సంస్థలు స్థాపించడం జరిగింది. గిడుగు వారి మాటలో భాష అంటే "విజ్ఞాన సముపార్జనకు వ్యావహారిక భాషయే ఉత్తమం"అని. "దేశభక్తి అంటే మా దృష్టిలో భాష మీద అభిమానమే"అని, వ్యావహారిక భాష అంటే ఈరోజు మనం రాసే భాషకు మాట్లాడే భాషకు ఎక్కువ ఆంతర్యం లేకపోవడమే, ప్రస్తుతం మన అందరం ఇంత సులువుగా,సరళంగా మాట్లాడుకోవడం,దిన పత్రికలలో,పాఠ్య పుస్తకాలలో చదువుకుంటున్నామంటే గిడుగు వారు పెట్టిన బిక్షే అని చెప్పాలి.అందుకే ఆ మహనీయుడి జయంతి జ్ఞాపకార్థమే ప్రతి సంవత్సరం ఆగస్టు 29న తెలుగు భాష దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది.

- బామాండ్ల రాజు, జూనియర్ లెక్చరర్, గుర్రాలగొంది, 9966669313.

కమిషనర్ పేరుతో రాంగ్ కాల్స్

నవ తెలంగాణ - సిద్దిపేట

9391822851 అనే ఫోన్ నంబర్‌తో ఎలాంటి కాల్స్ వచ్చినా స్పందించవద్దని, ఈ నంబర్ దివాకర్ నాయుడు మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ సిద్దిపేట అనే పేరుతో ఎవరు కాల్ చేసిన స్పందించవద్దని పట్టణ ప్రజలను మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పైన తెలిపిన ఫోన్ నంబర్‌కు మున్సిపల్ కార్యాలయానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు.



అమ్మ భాష
అమ్మ ఒడిన నేర్చి
బుడి బుడి అడుగున
అక్షరాలు దిద్దుతూ
అన్య భాషలు పలుక
ఆధారమైనట్టి భాష
అదే అదే గొప్పనైన తెలుగు భాష
తెలుగు మాటలన్ని మూటలుగా
తెలుగు తోటలోన విహరించగా
మాట పాట నాటిక తోడైనా
మనసంతా సంస్కృతి సాగేటి భాష
అదే అదే గొప్పనైన తెలుగు భాష
ఎంత ఎత్తుకెదిగి వేనోళ్ళు పొగిడినా
కోట్ల రాసులతో కనకమై నిలిచినా
బుక్కెడు బువ్వనే కడుపుకు ఆసరా
తెలుగు మాట్లాడినంత మనసుకు ప్రశాంతత
అదే అదే గొప్పనైన తెలుగు భాష
మాట మంచిదైనా సహకారం బంధమౌ
వేష బాసజూసి మనుజుల జాడుండు
భాష ఒక్కటైన బలంతో కలుదురు
కష్టసాగరాల తొలగించు సాధనం భాషయే
అదే అదే గొప్పనైన తెలుగు భాష

-ఉండ్రాళ్ళ రాజేశం, సిద్దిపేట, 996694684
(సందర్భం..తెలుగు భాషా దినోత్సవం)